# కఠోపనిషత్తు

రచన : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు



# కఠోపనిషత్తు



రచన & ప్రచురణ : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు


మొదటి ముద్రణ : అక్టోబరు, 2025

ప్రతులు : 2,000

వెల : రూ.90/-



పుస్తకముల కొరకు :-

**తటవర్తి వీరరాఘవరావు,**


తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.

సెల్ : 94901 71853, 9440309812

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) అవిద్య అంటే? | - | రూ.70/- |
| 8) మనసుకు వున్న మూడు దోషాలు | - | రూ.70/- |
| 9) గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 10) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 11) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 12)పంచకోశాలు | - | రూ.60/- |
| 13) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 14) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 15) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



# ధ్యానం చేసే పద్ధతి శ్వాస మీద ధ్యాస



ఎవరికి తగిన సుఖాసనంలో వారు హాయిగా కూర్చుని... చేతులు రెండూ కలిపి... కళ్ళు రెండూ మూసుకుని... ప్రకృతి సహజంగా జరుగుతోన్న ఉచ్ఛ్వాస, నిశ్వాసలను గమనిస్తూ వుండాలి!

మధ్యమధ్యలో అనేకానేక ఆలోచనలు వస్తున్నా వాటిని ఎప్పటికప్పుడు 'కట్' చేస్తూ... మళ్ళీ, మళ్ళీ శ్వాస మీదకే... ధ్యాస మరల్చుతూ వుంటే.. క్రమక్రమంగా... ఆలోచనా రహిత స్థితి కలుగుతుంది.... చిత్తవృత్తులు నిరోధించబడతాయి... మనస్సు నిర్విషయం, శూన్యం అయిపోతుంది. మనస్సు శాంతిస్తుంది. ఇదే ధ్యాన స్థితి.

ఈ ఆలోచనా రహిత స్థితిలో కలిగే అనేకానేక శారీరక, నాడీ మండల, ఆత్మానుభవాలను గమనిస్తూ వుండాలి. ఆ స్థితిలో విశ్వమయ ప్రాణశక్తి. అపారంగా శరీరంలోకి ప్రవేశించి నాడీమండలాన్ని శుద్ధి చేస్తుంది. ఆ శక్తి వల్ల రోగాలన్నీ తగ్గుతాయి. నాడీమండలశుద్ధి వల్ల కర్మలు పోతాయి.

ప్రతిరోజూ ఎవరి వయస్సు ఎంతుంటుందో... కనీసం అన్ని నిమిషాలు... తప్పనిసరిగా... రోజుకి రెండు సార్లుగా... ధ్యానం చెయ్యాలి.

# కఠోపనిషత్తు

**::1::**

ఏ మానవుడైనా, ఎన్ని జన్మలు ఎత్తినా చివరికి సాధించవలసింది ఆత్మ సాక్షాత్కారం. షిరిడీ బాబాని ఎన్ని కోరికలు కోరినా, ఎన్ని వరాలు పొందినా, బాబా చెప్పినటువంటి ఆత్మ సాక్షాత్కారాన్ని సాధిస్తే కానీ ఈ దుఃఖంనుంచి కానీ, ఈ జనన మరణ చక్రం నుంచి కానీ బయట పడలేరు. తెలివైనవాడు బాబా చెప్పింది ఆచరిస్తాడు సాధించే ప్రయత్నం చేస్తాడు.

బాబా ఆత్మ సాక్షాత్కారం పొందాలంటే తొమ్మిది నియమాలు చెప్పాడు. ఈ తొమ్మిదిలో ఆరో నియమం ఏమిటంటే? ప్రియమైన వాటిని కాదు శ్రేయస్కరమైన వాటిని కోరాలి అన్నాడు.

బాబా ఊరికే చెప్పడం కాదు, ఇది ఉపనిషత్తుల్లో ఉన్న విషయమే చెప్పాడు. ఈ విషయం కఠోపనిషత్తు లో కూడా చెప్పబడింది .

**"ప్రియమైన వాటికంటే శ్రేయస్కరమైన వాటిని కోరుట"** అని బాబా చెప్పిన విషయం కఠోపనిషత్తు నుంచి ఒక్కసారి తెలుసుకుందాం.

పూర్వకాలం వాజశ్రవుడు అనే మహారాజు ఉన్నాడు. ఆయనకి నచికేతుడు అనే కొడుకు ఉన్నాడు, వాజశ్రవుడు ఒక యాగం చేస్తున్నాడు, ఆ యాగంలో ఆయన గోవుల్ని దానం చేస్తున్నాడు. తండ్రి దానం ఇచ్చే గోవుల్లో అనేక గోవులు ముసలివి అయిపోయి గడ్డి తినడానికి కూడా పళ్ళు లేకుండా ఉన్నాయట, వాటికి పాలిచ్చే శక్తి కూడా లేదట. అలాంటి గోవులను తన తండ్రి దానం ఇస్తూ ఉంటే చూసి నచికేతుడు చాలా బాధపడ్డాడు.

నచికేతుడు అయ్యో నా తండ్రి ఇంత యాగం చేసినా కూడా దుర్గతి కలుగుతుందే అని బాధపడ్డాడు. అందుచేత తండ్రికి మంచి చేయాలని నచికేతుడు, తండ్రితో ఏమన్నాడంటే! తండ్రి ఈ యాగంలో నీ సర్వస్వాన్ని

దానం చేయాలి కదా? మరి నన్ను ఎవరికి ఇస్తావు? అన్నాడు.

తండ్రి మాట్లాడలేదు, మౌనంగానే ఉన్నాడు. అప్పుడు నచికేతుడు మరలా అడిగాడు నన్ను ఎవరికి ఇస్తావు? అని. ఈసారి కూడా మౌనంగానే ఉన్నాడు వాజశ్రవుడు. అయినా సరే నచికేతుడు వదలలేదు మరల మూడోసారి తండ్రి నన్ను ఎవరికి ఇస్తావు? అన్నాడు. తండ్రికి కోపం వచ్చింది, ఆ కోపంలో నిన్ను యముడికి ఇస్తాను అన్నాడు. అప్పుడు నచికేతుడు తండ్రితో ఏమన్నాడంటే నన్ను యముడికి ఇస్తానన్నావు కాబట్టి నువ్వు ఆడిన మాట తప్పకుండా నన్ను యమలోకానికి పంపు అన్నాడు.

తండ్రి కోపంలో అన్నాను, దాన్ని పట్టించుకోకు అన్నాడు. కానీ నచికేతుడు వదలలేదు చివరకు నచికేతుడు తండ్రిని ఒప్పించి యమపురికి చేరుకున్నాడు.

నచికేతుడు యమలోకానికి వెళ్లేసరికి అక్కడ యముడు లేడు, అందుచేత ఏం చేశాడంటే యముడు వచ్చే వరకు అన్నపానాలు లేకుండా నిరాహారిగా మూడు రోజులు ఎదురు చూశాడు. మూడు రోజులకు అక్కడికి యముడు వచ్చాడు, తన ఇంటి ముంగిట ఈ బాలుడిని చూశాడు. ఆ బాలుడు మూడు రోజుల నుంచి నిరాహారిగా ఉన్నాడన్న సంగతి తెలుసుకున్నాడు. వెంటనే యమునిలో కొంత భయం కలిగింది. ఆయన ఏమనుకున్నాడంటే **"నిప్పును తెలిసి తాకినా, తెలియక తాకినా కాలుస్తుంది కదా?"** మరి తనకోసం వచ్చిన అతిథిని పస్తు ఉంచడం అపరాధమే, అధర్మమే, కాబట్టి దీని ఫలితం నాకు తగలకపోదు.. అందుచేత దీన్ని నివారించుకోవాలి అని యముడు అనుకున్నాడు.

అంటే దీన్ని బట్టి ఒకటి మనం అర్థం చేసుకోవాలి, ఎవరింటికైనా సరే వాళ్ళ కోసం అతిథి వచ్చినప్పుడు భోజన టైం అయినప్పుడు తప్పకుండా వారికి భోజనం పెట్టాలి, పెట్టకుండా పంపకూడదు. అదే పత్రిగారు కూడా

చెప్తూ ఉంటారు, గొప్ప వాళ్ళు కూడా అదే చేప్తారు.

ఈ జ్ఞానం అంతా ఎందుకు పొందుతున్నాం? మనల్ని మనం సరిచేసుకోవడానికే! మన లోపాలు సరిచేసుకోవడానికే! ఇవన్నీ వేదాల్లో, ఉపనిషత్తుల్లో ఎన్నో రకాలుగా బోధించబడ్డాయి.

అందుచేత యముడు నచికేతుడిని సమీపించి ఇలా అన్నాడు, బాబు నీకు నమస్కారం. ఈ మూడు రోజులు నిన్ను ఉపవాసం వుంచినందుకు వచ్చిన దోష నివారణకు మూడు వరాలు ఇస్తాను కోరుకో అన్నాడు.

అప్పుడు నచికేతుడు ఇలా అన్నాడు. ఓ మృత్యుదేవా! నీ హితం కోసం మూడు వరాలు కోరుకుంటాను అని మొట్టమొదటి వరం అడిగాడు.

1. నేను నీ వద్ద నుండి మా ఇంటికి వెళ్ళగానే మా తండ్రి నన్ను గుర్తించి నాపై గల కోపాన్ని వదిలి ఆదరంతో నన్ను స్వీకరించాలి, ఇది నా మొదటి వరం అన్నాడు.

అప్పుడు యమధర్మరాజు ఏమన్నాడంటే? నచికేతా నువ్వు తిరిగి ఇల్లు చేరిన వెంటనే నీ తండ్రి నిన్ను గుర్తించి నీ పైన గల కోపాన్ని వదిలిపెట్టి ప్రేమతో ఆదరిస్తాడు అని వరమిస్తున్నాను అన్నాడు .

అప్పుడు నచికేతుడు యమధర్మరాజును రెండో వరం కోరుకున్నాడు.

2.స్వర్గంలో ఆకలి గాని, దప్పిక కానీ, చావు కానీ, ముసలితనం కానీ ఉండవు, దుఃఖం ఉండదు. జీవుడు అక్కడ ఏ భయం లేకుండా సుఖంగా ఉంటాడని విన్నాను, అలాంటి స్వర్గ ప్రాప్తికి సాధనమైన అగ్ని విద్య నీకు తెలుసు. ఆ అగ్ని విద్యతో జనులు అంటే మానవులు అమృతత్వాన్ని పొందుతున్నారు, ఆ అగ్ని విద్యను నాకు చెప్పు అని నచికేతుడు అడిగాడు.

అప్పుడు యముడు ఏమన్నాడంటే, ఓ నచికేత స్వర్గలోక ప్రాప్తి సాధనమైన అగ్ని విద్యను నీకు చెప్తున్నాను, తెలుసుకో అన్నాడు. అది తెలుసుకున్న తర్వాత ఆ విద్యను అభ్యసించి పునర్జన్మ లేని స్థితిని పొందు

అంటూ యముడు అగ్నివిద్యను నచికేతునికి ఉపదేశించాడు.

యముడు నుంచి దానిని విన్న నచికేతుడు యధాతదంగా, నిర్దిష్టంగా దానిని తిరిగి యముడికి అప్పచెప్పాడు. అది విన్న యముడు నచికేతుని ఏకసంధా గ్రాహ్యతకు, ధారణా శక్తికి మెచ్చి సంతోషం పట్టలేక నచికేతా ఇక మూడో వరం కోరుకో అన్నాడు.

3. అప్పుడు నచికేతుడు ఏమన్నాడంటే యమధర్మరాజా మానవుడు చనిపోయిన తర్వాత ఈ ఆత్మ ఉంటుందని కొందరు, ఉండదు అని మరికొందరు అంటున్నారు. కాబట్టి మరణానంతరం ఆత్మ అంటే జీవుడు ఉంటున్నాడా? లేడా? అనే సందేహం కలుగుతుంది. నీ ద్వారా ఈ సందేహాన్ని నేను నివృత్తి చేసుకోవాలనుకుంటున్నాను. దాన్ని నాకు మూడో వరంగా ఇవ్వు అన్నాడు.

అప్పుడు యమధర్మరాజు అనుకున్నాడు, ఈ ఆత్మవిద్య అర్హులకు, యోగ్యత గలవారికి చెప్పాలి. అర్హత లేని వారికి చెప్తే అది వంటబట్టకపోగా "శుష్క వేదాంతమై" తనకు, సమాజానికి కూడా చెడు చేస్తుంది. అందుచేత జ్ఞానోపదేశానికి నచికేతుడు అర్హుడా? కాదా? అని యముడు పరీక్షించ దలుచుకున్నాడు. ఇక్కడ కూడా చాలా ముఖ్యమైన పాయింట్ ఏమిటంటే ఇప్పుడు ఏ విద్య అయితే మనం తెలుసుకుంటున్నామో ఆ ఆత్మ విద్య, ఆ బ్రహ్మ విద్య, ఆ పరావిద్య, ఆ అక్షర విద్యకు అందరూ అర్హులు కాదు.

అందుకే పూర్వం గురువులు ఈ విద్య కోసం, ఆత్మ సాక్షాత్కారం కోసం, ఆత్మజ్ఞానం కోసం వాళ్ళ దగ్గరికి వచ్చిన వాళ్ళకి ముందు వాడు అర్హుడా? కాదా ?అని పరీక్షించేవారు. ఎన్నో పరీక్షలు పెట్టాక అర్హుడని తేలిన తర్వాతే బోధించేవారు. ఇది నేను పత్రిగారి దగ్గర కూడా గమనించాను, నేను అనుకునేవాడిని ఏంటి ఈ రోగాల కోసం వచ్చిన వాళ్ళు, ఈ కోరికలతో ఉన్నవాళ్ళు, అనుభవాలకు ప్రాముఖ్యం ఇచ్చేవాళ్ళు, సంకల్పాలు

పెట్టేవాళ్ళందరికీ పత్రిగారు బోధిస్తున్నారు ఏమిటి అని, కాని తర్వాత నాకు అర్థమయింది.

అంటే వాళ్ళలో అర్హత ఉన్నవాళ్ళు కొద్దిమందే అంటే ఒకళ్ళో, ఇద్దరో ఉంటారు, వాళ్ళ కోసమే ఆయన వెళ్ళి భోధిస్తున్నాడు అన్నది నేను అర్థం చేసుకోగలిగాను. పత్రిగారు వాళ్ళని వెలికి తీయడానికే ఇంత శ్రమపడి తిరుగుతున్నాడు, ఆయన అలా తనని ఆకర్షించిన వారిని, తన దగ్గరికి వచ్చిన వారిని కొన్ని పరీక్షలు కూడా పెట్టేవాడు. సందర్భం చూసి వాళ్ళని తిడితే కొంతమంది కోపగించుకుని దూరమయ్యేవారు. దాని అర్థం ఆయన దగ్గర ఈ విద్య పొందడానికి వాళ్ళకి అర్హత లేదు అని లెక్క. ఎవరైతే అటువంటి సద్గురువు దొరికినప్పుడు, అంత జ్ఞానం పొందుతున్నప్పుడు వారి పరీక్షలు తట్టుకొని నిలబడాలి, లేకపోతే ఆ విద్య వాళ్ళు పొందలేరు. మళ్ళా ఎన్ని జన్మలు ఎత్తాలో అలాంటి గురువు దొరకాలంటే ! మళ్ళీ ఎన్ని జన్మలు పడుతుందో!

అలాగే ఇప్పుడు యమధర్మరాజు కూడా వీడికి ఈ విద్య పొందే అర్హత ఉందా? లేదా? అని ఆలోచించాడు.

చిన్న కోపానికే దూరమైతే వాళ్ళకు ఎంత అహం ఉన్నట్టు. గురువు ఏమన్నా కూడా నాకు అవన్నీ అనవసరం గురువు బోధించే జ్ఞానం నాకు కావాలి అన్నవాడే అర్హుడు. అంత గొప్ప విద్య బోధిస్తున్న ఆ గురువు ఒక్క మాట అంటే నువ్వు సహించలేని వాడివి ఆ విద్య పొందే అర్హత నీకు లేనట్టే? అందుకే పత్రిగారు మార్తా – మిలారెపా కథ చదవమంటారు.

అందులో గురువు శిష్యుడిని ఓ చిన్న గుడి కట్టమన్నాడు. రాళ్ళు మోసి కట్టాడు. ఏయ్ అక్కడ వంకర వచ్చింది తీసి పడేయ్ అన్నాడు, తీసేసాడు. మళ్ళా ఇక్కడ కాదు ఇంకో చోట కట్టమన్నాడు. అక్కడా కట్టాడు, రాళ్ళన్నీ మోయడం వల్ల అతనికి చెమటలు కారేవి, రక్తాలు కూడా కారేవి అయినా

సరే గురువు కఠినంగానే వ్యవహరించాడు. ఎంతో  పట్టుదలగా ఆయన దగ్గర విద్య నేర్చుకోవాలని అంత కష్టమైనా చేశాడు మిలారెప.  ఆ గురువు భార్య  జాలిపడేది, ఏంటి ఈయన ఇంత కఠినంగా వాడి పట్ల వ్యవహరి స్తున్నారు? అని. చివరకు ఆ పరీక్షలలో నెగ్గిన తర్వాత అప్పుడు శిష్యుడికి బోధించాడు. శిష్యుడు కూడా గురువులాగే ఎదిగాడు.

ఆ గురువు తర్వాత భార్యకి చెప్పాడు, వాడు చేసిన ఎన్నో పాపాలు ఉన్నాయి. అవి కొంత ప్రక్షాళన అవ్వాలి కదా? దయ తలిస్తే  అందులోనుంచి ఎలా బయట పడతాడు?

అందుచేతనే గురువులు వాళ్ళకి రకరకాల పనులు చెప్తారు, పాప పరిహారమయ్యేటటువంటి సేవలు చేయమనే వారు, అంతేకాదు వాళ్ళకి తగ్గ బోధ కూడా చేసేవారు. ఇది అర్థం కాక కొంతమంది ఏమిటి నా గురువు ఎంతసేపు ఇది అంటాడు, అది అంటాడు అని అనుకుంటారు.

2002 నవంబర్ లో పత్రిగారు మా ఇంటికి భీమవరం వచ్చారు. అప్పుడు మా ఇంటి దగ్గర ఒకాయన ఈ ఆధ్యాత్మికంలో కొంత పరిచయం ఉంది, ఏవో ఉపన్యాసాలు వింటూ వుంటాడు. పత్రి గారు వచ్చారని వచ్చాడు, వాడికి అంతా తెలిసినట్టు పత్రి గారికి ఏదో చెప్తున్నాడు, అప్పుడు పత్రి గారు నీకు బుద్ధి ఉందా?  నువ్వు ఏం మాట్లాడుతున్నావు. అసలు నీకేం తెలుసు? అని గట్టిగా తిట్టారు.

వాడికి చాలా కోపం వచ్చింది, మొహం మాడిపోయింది, మెల్లిగా లేచి వెళ్ళిపోయాడు, మళ్ళీ రాలేదు.

అతను వెళ్ళిపోయాక  పత్రిగారు అన్నారు, ఏమయ్యా మనం రోడ్డు మీద నుంచొని వచ్చే పోయేవాళ్ళందరినీ తిడుతూ కూర్చుంటామా? ఇదేనా మన పని. మన దగ్గరికి వచ్చిన వాడికి గట్టిగా చెప్తాం, అందరికీ ఎందుకు చెప్తాం? అన్నారు.

నా దగ్గరికి వచ్చాడు అంటే జ్ఞానం కోసం వచ్చాడని భావిస్తాను. వాడిని సరైన మార్గంలో పెట్టాలంటే గట్టిగానే చెప్పాలి, వాడి తప్పులు సరి చేయాలి అని అన్నారు. అప్పుడు అర్థమైంది గురువు ప్రవర్తన మనకు అర్థం కాదు, ఏ సందర్భంలో వాళ్ళు ఎలా ప్రవర్తిస్తారో మనకు తెలీదు, ఎవరిని ఎందుకు అంటారో కూడా మనకు తెలీదు, అందుచేత మనకు అవి అన్నీ అనవసరం, ఆయన దగ్గర మనకు కావలసిన జ్ఞానం పొందడమే మనకు కావాల్సింది. ఆయన చేసే పనులు మనకు అనవసరం అని అర్థం చేసుకున్నాను.

ఇంత గొప్ప జ్ఞానం, ఇంత విలువైన జ్ఞానం ఊరికే ఇస్తారా? ఇస్తే వాడికి ఏం అర్థం అవుతుంది? యోగ్యత లేని వాళ్ళకి ఇస్తే బూడిదలో పోసిన పన్నీరులా అవుతుంది. అందుచేత సద్గురువులు అర్హత చూస్తారు.

"గురువు కోపాన్ని మైనస్ పాయింట్‌గా లెక్కేస్తే ఎంత మూర్ఖత." ఆయన అవసరమైన చోట అవసరమైన వారి దగ్గర ప్రదర్శిస్తాడు.

చూడడానికి పత్రి గారికి వందలు, వేలు, లక్షలమంది అనుసరించే వారు ఉంటారు. అందరూ అర్హత ఉన్నవాళ్ళు కాదని ఆయనకు తెలుసు. అందుచేత అర్హత ఉన్న వాళ్ళకే ఆయన బోధిస్తారు, లేని వాళ్ళని ఉపయోగించు కుంటారు. వాళ్ళనేమీ బయటికి పొమ్మనడు. వాళ్ళతోటి మాట్లాడతాడు, వాళ్ళ భుజం మీద చేయివేస్తాడు, కౌగలించుకుంటాడు, ఫోటోలు తీయించుకుంటాడు అన్ని చేస్తాడు.

ఆయన శక్తిని ఆయన జ్ఞానాన్ని అర్హత ఉన్న వాళ్ళకి అనేక రూపాల్లో ఇస్తారు, మిగిలిన వాళ్ళని ఉపయోగించుకుంటారు. వాళ్ళ ద్వారా ఆశ్రమాలు పెంచుకుంటారు, ఎన్నో బ్రాంచిలు పెట్టిస్తారు, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే పనులు వాళ్ళ చేత చేయిస్తారు. అందుచేత తెలుసుకోండి గురువు మనల్ని పట్టుకోడు, మనమే గురువుని పట్టుకోవాలి.

దానికి ఈ ఉపనిషత్తులో నచికేతుడు ఒక ఉదాహరణ. యముడు ఎన్ని రకాలుగా చెప్పినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా అవన్నీ నాకు వద్దు అన్నాడు, నాకు బ్రహ్మవిద్యే కావాలన్నాడు.

అందుచేత మనమంతా చాలా గొప్ప మార్గంలోకి వచ్చాం, కొంచెం శ్రద్ధ పెట్టండి, మిగతా గొడవలు మీకు అనవసరం, ఈ జ్ఞానం పొందు తున్నామా? లేదా? అన్నది చూసుకోండి.

ఈ మార్గంలో ఎదుగుతున్నామా? లేదా? అన్నదాని మీద దృష్టి ఉండాలి. మిగతా వాళ్ళ గొడవ మీకు అనవసరం .

మీరు ఆత్మలు, మీ దారిన మీరు వచ్చారు. ఇంకొకరి కోసం రాలేదు, అందుచేత పొందవలసిన జ్ఞానాన్ని పొంది, మీ దారిన మీరు వెళ్ళిపోతారు అని తెలుసుకోండి.

::2::

యముడు ఏమనుకున్నాడు అంటే జ్ఞానోపదేశానికి నచికేతుడు అర్హుడా? కాదా? అని పరీక్షించదలిచాడు. .

ఈ 'ఆత్మ విద్య' అంటే 'బ్రహ్మ విద్య' ఎవరికి పడితే వాడికి బోధించేది కాదు, ఆ కాంక్ష, తపన ఉన్నవాడికే బోధించాలన్నారు. అందుకే గురువులు ఎవరికి పడితే వారికి బోధించరు, ఆ శిష్యుని పరీక్షించుకుంటారు, అప్పుడే బోధిస్తారు. అంతేకాదు శిష్యుడు అర్హుడు అని తెలిసినా కూడా వాడు నిలబడతాడా? లేదా? అని కొంచెం కఠినంగానే వ్యవహరిస్తారు.

అహంకారం ఉందా? లేదా? అన్న పరీక్ష కూడా చేస్తారు. ఇంక పర్వాలేదు వీడు అర్హుడు అన్నప్పుడే బోధిస్తారు. ఇప్పుడు అదే యముడు కూడా ఆలోచించాడు. నచికేతుడికి అర్హత ఉందా? లేదా? అని .

అందుకే సద్గురువుల యొక్క ప్రవర్తన సామాన్యులకు అర్థం కాదు. బాధ గురువు తన దగ్గర వచ్చిన వాళ్ళందరి దగ్గర ఏదో రకంగా దోచుకుంటాడు. ఆ గురువు ప్రవర్తన శిష్యులకు తృప్తి కలిగించే విధంగా వుంటుంది. సహజంగా శిష్యులు ఏ గురువైనా ఆశీర్వదిస్తే, గురువులు పాదపూజ చేయించుకుంటే ఎంతో మురిసిపోతారు. ఆ శిష్యుల ద్వారా అలాంటి పనులు చేయించి వాళ్ళ ద్వారా వారి ఆశ్రమాలు, వారి కేంద్రాలు వృద్ధి చేసుకుంటారు, వాళ్ళకి కావాల్సినవన్నీ సమకూర్చుకుంటారు.

కాని సద్గురువులు అలా కాదు వాళ్ళు ఏమీ కోరుకోరు, అలాంటి శిష్యుడు దొరకడమే అదృష్టంగా భావిస్తారు. వారి కోరిక ఎంతసేపూ శిష్యుడు తనలా తయారు కావడమే! తాను వచ్చింది లోక కళ్యాణం కోసం, తాను ఉన్నంత కాలం అది బోధిస్తూ ఉంటాడు. తాను చేసే జ్ఞానబోధ అక్కడితో

ఆగిపోకూడదు, లోకంలో అజ్ఞానంలో ఉన్నవారు  తరించాలంటే ఈ జ్ఞానబోధ అన్నది అలా కొనసాగుతూ ఉండాలి. అందుచేత  సద్గురువులు జనాన్ని చూడరు, తనలాంటి శిష్యులు తయారైతే చాలు, అన్నదే చూస్తారు.

కాబట్టి ముందు నచికేతుడు అర్హుడా? కాదా? అని యముడు పరీక్షించదలుచుకున్నాడు. అప్పుడు  యమధర్మరాజు ఏమన్నాడంటే? నచికేతా పూర్వం దేవతలు ఈ విషయంలో సందేహించారు. దేవతల లాంటి వాళ్ళకి కూడా ఈ ఆత్మ విషయాలు అర్థం కాలేదు. ఇది చాలా సూక్ష్మమైనది కాబట్టి వాళ్ళకే తెలియలేదు. అందుచేత ఆత్మ గురించి తెలుసుకోవడం చాలా కష్టం, అందుచేత నీ కోరికను వదిలిపెట్టు అన్నాడు. .

ఇప్పుడు  నేను కూడా  ఈ ఆత్మజ్ఞానం చెప్తూ ఉంటే గైడింగ్‌లోకి వచ్చే వాళ్ళందరికీ ఏం అర్థం అవుతుంది చెప్పండి? పైగా ఆయన ఏంటి మాట్లాడితే ఆత్మ అంటాడు, ఆత్మజ్ఞానం అంటాడు అంటారు. అందుచేత ఇందులోకి రారు, వాళ్ళకి ఎన్నో కోరికలు, ఎన్నో ఆశలు, ఎన్నో సమస్యలు ఉంటాయి. అవి పోవాలి గానీ  ఆత్మజ్ఞానం మేమేం చేసుకుంటాం అంటారు, అలా అడిగిన వారు బోల్డు మంది ఉన్నారు.

అదే విషయం నచికేతుడికి బోధించడానికి యమధర్మరాజు కూడా ఆలోచించాడు.  కానీ నచికేతుడు మాత్రం దానికి తల అడ్డంగా ఊపాడు. ఇలా అన్నాడు, ఓ మృత్యు దేవతా! ఈ ఆత్మ సులభంగా అందరికీ తెలియశక్యం కాదని, దేవతలు కూడా దీని విషయంలో సందేహించారని మీరే చెప్తున్నారు. దాన్ని బట్టి నేను కోరిన ఈ వరానికి సమానమైనది ఏదీ లేదు అన్నది నేను గ్రహించాను. కాబట్టి ఇలాంటి విషయాన్ని చెప్పగలిగే సమర్థుడవు నువ్వు తప్ప మరొకరు నాకు దొరకరు. అందుచేత నువ్వు ఈ విషయాన్నే నాకు చెప్పు అని పట్టుపట్టాడు. అయినా సరే యముడు ఇంకా పరీక్షించాలనుకున్నాడు. అప్పుడు  యముడు నచికేతా, దుర్లభమైన ఆత్మ తత్వాన్ని తప్ప

ఇంకేదైనా కోరుకో! దీర్ఘాయుష్షు గల కొడుకులను, మనుమలను, ఏనుగులు, గుర్రాలు ,ఆవులు మొదలైన వాటిని, అంతేకాదు ఈ భూమండలాన్ని అంతటిని కోరుకో, అంతేకాదు ఎన్నేళ్ళు బ్రతకదలిస్తే అన్నేళ్లు జీవించు. అపార ధనాన్ని, చిరంజీవత్వాన్ని కోరుకో. భూలోకంలో మానవులు పొందాలని ఉబలాటపడే దివ్య కోరికలన్నీ కోరుకో అన్నాడు. వాటన్నిటిని అనుభవించే వాడిగా చేస్తాను. మానవ లోకంలో ఏ ఏ కోరికలు దుర్లభమో వాటన్నిటిని ఇస్తాను అనుభవించు అన్నాడు.

యముడు ఇంకా ఏమన్నాడంటే? అంతేకాదు మానవులకు పొంద శక్యం కానీ సుందరీ మణులను ఇస్తాను తీసుకో, అనుభవించు కానీ మృత్యు సంబంధమైన ఆత్మ విద్యను మాత్రం కోరవద్దు అన్నాడు. ఇప్పుడు ఒక్కసారి ఆలోచించండి? ఇలా ఎన్ని ప్రలోభాలు పెట్టినా నచికేతుడు చలించలేదు. దీన్ని బట్టి ఒక్కసారి ఆత్మవిద్య దుర్లభం అని చెప్తున్నాడు అంటే అది ఎంత గొప్పదో అర్థం చేసుకోండి. ఇప్పుడు మీరంతా ఆ విద్యనే అభ్యసిస్తున్నారని గుర్తు పెట్టుకోండి. ఏది దుర్లభం అన్నాడో! ఇప్పుడు ఆ విద్యనే మీరు పత్రిగారి ద్వారా పొంది అభ్యసిస్తున్నారు, ఎంత అదృష్టవంతులలో! ఆలోచించండి!

అప్పుడు నచికేతుడు యమధర్మరాజుతో ఏమన్నాడంటే? ఓ యమధర్మరాజా! నువ్వు చెప్పిన ఈ ప్రాపంచిక పదార్థాలన్నీ రేపు ఉండేవి కావు, అవన్నీ నశించిపోయేవే. అంతేకాదు అవన్నీ ఇంద్రియ సామర్థ్యాలను నశింపచేస్తాయి. ఇలా నశించే స్వభావం కలవాటన్నిటిని కూడా నువ్వే తీసుకో నాకు మాత్రం వద్దు. నువ్వు చెప్పే భోగాలతో మానవుడు తృప్తి పడలేడు. ఇవన్నీ నువ్వు నాకు ఎంతకాలం అనుకూలంగా వుంటావో అంత కాలం ఉంటాయి. ఆ పైన నువ్వు నన్ను కబళించినా అంటే మింగేసినా అంటే ఏ భూకంపాలో వచ్చినప్పుడు ఇలాంటివి ఉండవు కదా? అందుచేత చాలా దృఢంగా నాకు మరణానంతర విషయమైనటువంటి ఆత్మవిద్యే కావాలన్నాడు.

నచికేతుడు ఇంకా ఏమన్నాడంటే  ఈ శరీర సాంగత్యం వల్ల కలిగినటువంటి సుఖాలు శాశ్వతాలు కావని, ఇవి దుఃఖాలకు మూలమని తెలుసుకొని అటువంటి జీవితాన్ని ఎవరు కోరతారు, కోరరు.

ఓ మృత్యు దేవతా! నీ ప్రలోభాలు మాని మరణానంతరం ఆత్మ ఉందా? లేదా? అనే సంశయానికి సమాధానాన్ని, గూఢమైన ఆత్మజ్ఞానాన్ని బోధించు, వేరే వరం నాకు వద్దు, వద్దంటే వద్దు అన్నాడు.

ఈ విధంగా నచికేతుడు లొంగక ఆత్మజ్ఞానాన్నే కోరినందున యముడు బోధించక తప్పలేదు. యముడు నచికేతుడి  పట్టుదలకు  ఇంకేం చేయలేకపోయాడు.

## ::3::

అలా ఎన్ని రకాలుగా చెప్పినా నచికేతుడు వినకపోయేసరికి యముడు నువ్వు దేనికి లొంగలేదు, ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టినా నువ్వు ఆకర్షితుడు కాలేదు, ఎంతసేపు ఆ జ్ఞానాన్నే నువ్వు కోరావు, నీ జన్మ ధన్యమైందని చెప్పి ఈ విధంగా చెప్పడం మొదలుపెట్టాడు.

**"లోకంలో శ్రేయస్సు, ప్రేయస్సు అనే రెండు మార్గాలు ఉన్నాయి, ప్రేయస్సు అనేది ప్రపంచానికి సంబంధించింది, శ్రేయస్సు అనేది ఆ సృష్టికర్త పర బ్రహ్మకు సంబంధించింది. అని చెప్తూ ప్రేయస్సు అంటే సృష్టింపబడిన దానికి సంబంధించినది, శ్రేయస్సు అంటే సృష్టి చేసిన వాడికి సంబంధించినది అని చెప్పాడు".**

యముడు ఇంకా ఏమన్నాడంటే? ప్రేయస్సు అంటే "అవిద్య". శ్రేయస్సు అంటే "విద్య" అని పిలుస్తారు. ఈ రెండూ అంటే అవిద్య, విద్య పరస్పర విరుద్ధమైనవి, విరుద్ధమైన ఫలితాలు ఇస్తాయి. అవిద్య ఒక రకమైన ఫలితాన్ని ఇస్తే, విద్య ఇంకో రకమైన ఫలితాన్ని ఇస్తుంది అన్నారు.

అవిద్య ప్రేయస్సుకు సంబంధించింది, విద్య శ్రేయస్సుకు సంబంధించింది అని చెప్తూ నువ్వు శ్రేయో మార్గాన్ని కోరుకున్నావు అంటే విద్యను కోరుకున్నావు. నువ్వు నిజంగా ధీరుడవి. ఎందుచేతనంటే లోకంలో ఎక్కువగా ప్రేయో మార్గాన్ని అంటే అవిద్యను కోరుకుంటూ ఉంటారు, ఈ ప్రేయో మార్గంలో లభించే సుఖాలనే కోరుకుంటారు. వారికి ఏది దుఃఖానికి దారి తీస్తుందో తెలియదు, పైగా తామే పండితులం అని చెప్పి భ్రమిస్తూ ఉంటారు, వీళ్ళు రకరకాల ప్రవృత్తులు కలిగి ఉంటారు.

అంటే సంపాదించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తారు. కొంతమంది వ్యాపారం చేసి సంపాదించి, భోగాలు అనుభవించాలను

కుంటారు, కొంతమంది రాజకీయాల్లో ప్రవేశించి బాగా సంపాదించి అనుభవించాలనుకుంటారు. ఇంకా కొంతమంది ఎందులోనైనా నైపుణ్యం సంపాదించి దాంట్లో సంపాదించాలనుకుంటారు. ఇంకా కొంతమంది పెద్ద ఉద్యోగం సంపాదించాలనుకుంటారు. అలా వారి జీవితమంతా విశ్రాంతి లేకుండా గడుపుతూ ఉంటారు.

కానీ శ్రేయో మార్గం పరబ్రహ్మకు సంబంధించింది, పరబ్రహ్మను పొందేది అంటే ఆత్మకు సంబంధించింది, ఆత్మను సాక్షాత్కరించుకునేది అన్నాడు. ఇప్పుడు ఏదైతే  యమధర్మరాజు చెప్తున్నాడో  ఆ సాధనే పత్రీజీ మనకు అందించింది.

యముడు ఇంకా **"ఆ "బ్రహ్మం" హేతువాదానికి అందదు, ఎలాంటి కవులు చెప్పినా ఏం చెప్పినా అంత తేలికేం కాదు. ఆత్మ నిగూఢం అంటే చాలా రహస్యమైంది. చాలామంది ఆత్మ తత్వాన్ని గూర్చి వినడానికి నోచుకోరు, అంటే వారికి ఆ భగవంతుని గురించి, ఆ పరబ్రహ్మ గురించి తెలుసుకోనే అర్హత లేదు అని చెప్పాడు".** అంతేకాదు ఈ మానవుల్లో ఎంతోమంది ఈ "ఆత్మ తత్వాన్ని" వినాలనుకున్నా చెప్పేవాడు దొరకడం కూడా కష్టమే, ఆశ్చర్యమే అన్నాడు యముడు.

కానీ అది నా జీవితంలోనే జరిగింది. పత్రిగారు పరిచయం కానప్పుడు ఈ ధ్యానం గురించి తెలుసుకోవాలని రెండు మూడు సంవత్సరాల ముందు నుంచి ఎంతో తపన పడేవాడిని. ఎక్కడికి వెళ్ళినా, ఏ ఆశ్రమానికి వెళ్ళినా, ఏ ప్రదేశానికి వెళ్ళినా అడిగేవాడిని. ధ్యానం ఎలా చేయాలో చెప్పండి? చేస్తే ఏమవుతుందో చెప్పండి? ధ్యానం గొప్పది అన్న సంగతి నాకు తెలుసు కానీ, దాని గురించి అవగాహన లేదు అని అడిగేవాడిని. . కానీ నాకు సంతృప్తికరంగా ఎవరు చెప్పలేదు, చెప్పేవాడు దొరకలేదు. ఆఖరికి పత్రిగారు లభించారు, అప్పుడు నేను అనుకున్నది లభించిందని తృప్తి పడ్డాను.

యముడు చెప్పే ఉపదేశాన్ని గ్రహించి ఆచరణలో పెట్టేవారు చాలా అరుదు. దాన్ని మళ్ళీ మళ్ళీ మననం చేసుకుంటూ, ఆచరిస్తూ ఉండే వాళ్ళు కూడా చాలా తక్కువ వుంటారు.

ఇప్పుడు నేనే ఎన్నో చోట్లకు వెళ్తున్నాను, వెళ్ళి ఇదే చెప్తున్నాను. ప్రతిరోజు ధ్యానం చేయండి ఆ పరబ్రహ్మను పొందండి, ఆత్మ సాక్షాత్కారం పొందండి, దుఃఖంలో నుంచి శాశ్వతంగా బయట పడండి మీ జీవితాన్ని ధన్యం చేసుకోండి అని చెప్తున్నాను. చెప్తూ ఉంటే వింటున్నారు కానీ! ఆచరించే వారు చాలా తక్కువ.

యమధర్మరాజు చెప్పిన విధంగా శ్రవణ, మనన, నిధి ధ్యాసన చేసేవాళ్ళు ఎంతమంది ఉన్నారో ఒక్కసారి ఆలోచించండి, ఏదో కారణం చెప్తారు కానీ చెయ్యరు. అంత గొప్ప "ఆత్మ విద్య, బ్రహ్మ విద్య" బోధిస్తూ ఉంటే వినడానికి ఆసక్తి చూపించే వారు కూడా చాలా తక్కువ.

ప్రపంచంలో కోటాను కోట్లు మానవులు వున్నా ఈ విషయం తెలుసుకోడానికి కూడా అర్హత లేదు. ఒకవేళ తెలుసుకోవాలని తపన పడినా, చెప్పేవాడు దొరకడు, చెప్పేవాడు దొరికినా, ఆచరించేవాడు లేడు.

చూడండి మీ ఇంట్లో మీ భర్త చేయకపోవచ్చు, మీ భార్య చేయకపోవచ్చు, కారణం వాళ్ళకి అర్హత రాలేదు. అందుచేత ఈ ఆత్మ తత్వాన్ని ప్రాపంచిక బుద్ధి కలవారు ఉపదేశించలేరు, ఎవరు పడితే వారు ఉపదేశించలేరు.

అలాగే మన సొసైటీలో ఎంతో మంది మాస్టర్స్ ఉన్నారు. కానీ ఆత్మ గురించి, ఆత్మ జ్ఞానం గురించి చెప్పరు, రోగాలు, సమస్యలు, కోరికలు, అనుభవాలు గురించే చెపుతారు.

అందుచేత యముడు ఇంకా ఏమన్నాడంటే? **" 'ఓ నచికేతా' నా వంటి వానిచే ఉపదేశింపబడిన ఈ ఆత్మ తత్వంలో సంశయం లేదు అని చెప్పాడు. ఇంకా ఏం చెప్పాడంటే? ఈ ఆత్మ దర్శనం అంటే ఆత్మ సాక్షాత్కారం**

**చాలా కష్ట సాధ్యం. ధ్యాన శీలుడైనటు వంటివాడు  అంటే ఎల్లప్పుడూ ధ్యానం చేసేటటువంటి ధీరుడు, శబ్ద, స్పర్శాది విషయాల నుండి ఇంద్రియాలను మరల్చి ఆ పరమాత్మను తెలుసుకోవాలనే తపన వున్నవాడు, ఆ విషయాల పట్ల విరక్తి కలిగి వుండే వారికి మాత్రమే సాధ్యమవుతుంది. అలాంటి వారికి వాటి మీద మమకారం ఉండదు. వాటీకి చాలా తక్కువ ప్రాముఖ్యం ఇస్తారు. ఎంతసేపూ తన మనసుని ఆత్మ వైపే ఉంచుతారు అని యముడు బోధించాడు."**

అలా చెయ్యాలంటే **"శ్వాస మీద ధ్యాస ఉంచి మనస్సును అంతర్ముఖం చేస్తే ఆత్మ వైపే ఉంటుంది".** అందుచేత ఖాళీ దొరికితే కళ్ళు మూసి కూర్చోవాలి. అలాంటి వాడికి హర్ష, శోకాలు ఉండవు, ఏం జరిగినా లెక్క చేయడు, తన పని తాను చేసుకుపోతూ ఉంటాడు. వాడికి దెబ్బ తగిలినా లెక్క చేయడు, కష్టం వచ్చినా లెక్క చేయడు, సంసారంలో ఏం జరిగినా లెక్క చేయడు, కానీ  తనకు కావలసినవన్నీ చూసుకుంటాడు. యముడు ఇంకా ఏమన్నాడంటే? **"నేను చెప్పబోయే ఆత్మ తత్వాన్ని విన్నటువంటి వాడు ఆచరిస్తే సూక్ష్మాతి సూక్ష్మమైన ఆత్మను పొంది ఆనందిస్తాడు".**

## ::4::

యమధర్మరాజు ఇంకా ఏమన్నాడంటే?

**"ఋగ్వేదాదులన్నీ ఏ పరమ పదాన్ని పొందదగిన దానిగా బోధిస్తున్నాయో! దేన్ని పొందడానికి తపస్సులు చేయబడుతున్నాయో! ఆ పరమ పదం ఆ పరమార్థం ఓం శబ్ద వాక్యం, ఓం అనే ఈ తత్వం నాశనం లేని పరబ్రహ్మం"** అన్నాడు.

**'ఓం' అన్నా, పరబ్రహ్మం అన్నా ఒకటే. ఈ నాశరహిత ప్రణవాన్ని తెలుసుకొని ఉపాసించేవాడు దేన్ని కోరతాడో అది అతనికి లభిస్తుంది. ఋగ్వేదాలు ఇవన్నీ కూడా ఏ పరమ పదాన్ని పొందదగినదానిగా పేర్కొంటు న్నాయో! బోధిస్తున్నాయో! దానిని పొందాలి.**

పరమ పద సోపాన పటం అని చెప్పి మనం చిన్నప్పుడు ఆడుకునేవాళ్ళం. ఆ పరమపద సోపాన పటంలో నిచ్చెనలు ఉంటాయి, పాములు ఉంటాయి. ఆడేటప్పుడు ఇద్దరో ముగ్గురో, నలుగురో, కూర్చుని ఆడుతూ ఉంటారు. వాళ్ళు నిచ్చెన వచ్చినప్పుడు పైకి వెళ్తారు, మళ్ళీ పాము దగ్గరికి వచ్చినప్పుడు క్రిందకి దిగిపోతూ ఉంటారు.

అలా ఆ పరమపద సోపాన పటం చివరికి వచ్చేసరికి ఒక పెద్ద పాము ఉంటుంది, ఎంత పైకి వెళ్ళినా ఆ పాము దగ్గరకు వెళ్ళాడా మళ్ళీ మెదటికి వస్తాడు. ఆ పెద్దపామును దాటాడా.. ఆ పరమ పదాన్ని చేరుకున్నవాడు అవుతాడు. వాడు ఇక ఆ ఆటలో పాల్గొనవలసిన పనిలేదు, అంటే మళ్ళీ జన్మ తీసుకోవాల్సిన పని లేదు అని అర్థం, అది ఆ ఆట యొక్క ఉద్దేశ్యం.

ఈ జన్మలో మీరు పుణ్యాలు చేస్తే భోగాలు అనుభవిస్తారు, కొంచెం ఉన్నతమైన స్థితి పొందుతారు, అంటే నిచ్చెన ఎక్కినట్టు. కానీ పాపాలు చేస్తే కష్టాలు పాలవుతారు, దుఃఖానికి లోనవుతారు అంటే పాము నోట్లో పడినట్టు. అందుచేత ఇలా రావడము, పోవడం కాదు, అంటే పుట్టడము చావడం కాదు,

చావు పుట్టుక లేని ఆ పరమ పదానికి చేరుకోవాలి అంటే సత్యలోకం చేరుకోవాలి.

అదే మనకి భగవద్గీతలో కూడా శ్రీకృష్ణుల వారు చెప్పారు.

**శ్లో॥ ఆ బ్రహ్మ భువనాల్లోక పునరావృత్తి నోర్జునా ।**
**మాము పేత్యంతు కౌంతేయ పునర్జన్మ నవిద్యతే ॥**

తా:– ఆ బ్రహ్మ లోకాల లాంటి లోకాలకి అంటే ఆ తపో లోకాలకి చేరుకున్నా! మళ్ళీ భూమి మీదకి వస్తావు, కాని నేను ఉండేటటువంటి సత్య లోకానికి చేరుకుంటే మళ్ళీ భూమి మీదకి తిరిగి రావు.

అందుచేత అందరూ సత్యలోకానికి చేరుకునే ప్రయత్నం చేయాలి. అదే నచికేతుడు కోరుకున్నాడు. నాకు ఆ మార్గమే చెప్పు, ఆ విద్యనే బోధించు, నాకు అది కావాలి... ఇవన్నీ నేనేం చేసుకుంటాను అని అన్నాడు. మరి మనం కూడా ఇప్పుడు ఆ విద్యనే అభ్యసిస్తున్నాం, ఆ లక్ష్యం చేరుకోవడానికే ప్రయత్నిస్తున్నాం.

అందుకే శిరిడీ బాబా ప్రేయో మార్గం కాదు, శ్రేయో మార్గం అన్నాడు. ఆయన ప్రియమైన వాటిని అంటే ఈ సుఖాలు, భోగాలు లాంటివి పొందడం కాదు, శ్రేయస్కరమైనవి అంటే ఆ పరమ పదం చేరుకోవాలి, అంటే ఆ పరమాత్మను పొందాలి అన్నారు.

అంతేకాదు దేన్ని పొందడానికి తపస్సులు చేయబడుతున్నాయో! ఎంతో మంది ఋషులు, మహర్షులు, యోగులు, శిద్ధులు, బాలయోగులు, లాంటి వాళ్ళంతా తపస్సు చేస్తున్నారో! అదే చెయ్యాలి. వారంతా సంసారాన్ని, సంపదల్ని వదిలేసి, హిమాలయాలకో, అడవులకో, ఆశ్రమాలకో వెళ్ళినవారే! వారందరికీ నేను పరమాత్మను పొందాలి, నాకు ఇంకేమీ వద్దు అనేటువంటి అభిప్రాయం వుండేది. కాని "సంసారంలో నిర్వాణం" అన్న పత్రీజీ సందేశాన్ని అనుసరించి సంసారంలో ఉంటూ అన్ని చూసుకుంటూ, అవసరాలకు

పరిమితమై ఆ ప్రయత్నం చేయాలి.

యమధర్మరాజు ఏం చెప్పాడంటే "ఓం శబ్ద వాక్యం అంటే ఆ పరమాత్మ, ఆ ఓంకారం రెండు ఒకటే అని" చెప్పారు. అందుకే మీరు చూడండి రాధాస్వామి సత్సంగంలో నామం అంటారు.

నామం అంటే "ఓంకార నామం" మనం కనుక ఈ "శ్వాస మీద ధ్యాస" ఉంచితే ఏమవుతుంది అంటే మనసు నిశ్చలమై, నిర్మలమై, అంతర్ నిశబ్దాన్ని సాధిస్తాము. ఆ అంతర్నిశబ్దంలో కూర్చోగా, కూర్చోగా ఇంకా పరి నిశబ్ధ స్థితి, మెల్లిగా మహా పరి నిశబ్ధ స్థితి పొందుతాము. అటువంటి స్థితికి చేరుకున్నప్పుడు అంతరంలో నిరంతరం మారు మ్రోగేటటువంటి ఆ 'ఓంకార' నాదం మీరు వినగలుగుతారు. అది విన్నారు అంటే మీరు ఆత్మ సాక్షాత్కారానికి చాలా దగ్గరగా వచ్చారని లెక్క. అంటే తరువాత కలిగేది ఆత్మ సాక్షాత్కారమే.

అందుచేత గుర్తుపెట్టుకోండి ధ్యానం చేసేవాళ్ళు తీవ్రాతి తీవ్రమైనటు వంటి సాధన చేస్తుంటే వాళ్ళు ఆ 'ఓంకార' నాదాన్ని వినగలుగుతారు. అందుచేత ఈ దేహం లోపలే ఆ 'ఓంకార నాదం' ఉందని తెలుసుకోవాలి అంటే ఆ భగవత్ స్వరూపుడు ఉన్నాడు అని తెలుసుకోవాలి.

అందుకే "దేహాన్ని దేవాలయంతో" పోల్చారు. ఈ విషయం చెప్పడానికే బయట కట్టినటువంటి గుళ్ళ యొక్క అంతరార్థం. అందుచేత గుళ్ళు ఎందుకు కట్టారు అంటే మీ దేహానికి ప్రతిరూపంగా కట్టినవి.

ఈ మార్గంలో కొన్ని ఇబ్బందులు ఉంటాయి, వాటిని అధిగమిస్తూ మెల్లిగా ఆ స్థితికి చేరాలి. కానీ ఒక్కసారిగా వచ్చేది కాదు, కానీ చేస్తూ ఉంటే ఖచ్చితంగా ఆస్థితి పొందుతారు.

::5::

యమధర్మరాజు ఆ పరబ్రహ్మ గురించి ఏమన్నాడంటే? **"సృష్టి మొదలైన నాటి నుండి అంతరంలోని ఆత్మ, మనసు ద్వారా, ఇంద్రియాల ద్వారా బాహ్య వస్తువుల పరిచయాన్ని పొందుతూ ఉంది. అంటే బాహ్య ప్రపంచంలో ఉన్నటువంటి వస్తువుల యొక్క పరిచయాన్ని పొందుతూ ఉంది".**

అందుచేత అంతర్ముఖమైనటువంటి వాడు దేనికి ప్రభావితం కాడు, అంటే పట్టించుకోడు, చివరకు తనను తాను తెలుసుకోగలడు, వాడికి ఆత్మ తత్వం బోధపడుతుంది. అలా ఆత్మ తత్వం బోధపడిన వాడు, సర్వ దుఃఖాల నుండి విముక్తిని పొంది, ఆనందానుభూతిని పొందుతాడు.

అంటే అంతర్ముఖమైనటువంటి వాడు, మానవుని యొక్క జాగ్రధావస్థ, స్వప్నావస్థలో సాక్షిగా అన్నిటిని చూస్తాడు అంటే "ఆత్మ" సాక్షిగా అన్నింటిని గమనిస్తూ ఉంటుంది. ఇక్కడే జాగ్రత్తగా ఉండాలి, దేనికి ప్రభావితం కాకూడదు, ఏం జరుగుతున్నా పట్టించుకోకూడదు.

కానీ ఇక్కడ యమధర్మరాజు ఏమంటున్నాడు అంటే **"పరబ్రహ్మ ప్రతి ఒక్కరిలో అంతరం లోనే ఉన్నాడు, సాక్షిభూతంగా ఉన్నాడు. సాక్షిభూతం అంటే అన్ని తెలుస్తూ ఉన్నా తెలియనట్టుగా, చూస్తున్నా చూడనట్టుగా, వింటున్నా విననట్టుగా ఉండడం".**

మీరు దైవ స్థితి పొందారా? లేదా? ఆత్మ సాక్షాత్కారం పొందారా? లేదా? అన్నదానికి నిదర్శనం మీరు సాక్షీతత్వం లో ఉండగలగడమే. అలా మీరు సాక్షి తత్వంలో ఉండగలిగితే, ఆ దైవ స్థితి మీరు పొందినట్టే. మీరు దేనికోసం ఈ తిప్పలన్నీ పడుతున్నారో మీరు ఆ దైవంగా మారినట్టే!

ఏదైనా సాక్షి తత్వంలో జీవించగలిగితే మీరు ఎంతో గొప్పగా జీవించినట్టే. కుటుంబంలో ఏం జరుగుతున్నా సరే జరగనివ్వండి, దానికి ఏం చేయాలో అది చేయండి, అంతే కానీ దాని గురించి ఊరికే విపరీతంగా ఆలోచించవలసిన పని లేదు, బయట ఎన్నో మార్పులు జరుగుతాయి, మీ ఊరిలో, రాష్ట్రంలో, దేశంలో,ప్రపంచంలో జరుగుతున్నా చూస్తూ ఊరుకోండి, ప్రతిస్పందించకండి, జరుగుతూ ఉంటాయి అంతే. అలా ఆ భగవంతుని యొక్క ఆ సాక్షీ తత్వ స్థితి పొందాలి, అదే దైవ స్థితి.

చిన్న ఉదాహరణ మీరు బస్సులో కానీ, రైల్లో కానీ, కార్లో కానీ వెళ్తూ ఉంటారు. ఎన్నో ఊళ్ళ మీద నుంచి, ఎన్నో ప్రదేశాల మీద నుంచి వెళ్తూ ఉంటారు. దారిలో ఎన్నో చూస్తూ ఉంటారు, ఎన్నో జరుగుతూ ఉంటాయి. ఎన్నో వినోదాలు, వేడుకలు కూడా చూస్తూ అలా వెళ్ళిపోతూ వుంటారు, కాని వాటిని పట్టించుకోరు, వాటిగురించి ఆలోచించరు. అలా నిజ జీవితంలో జరిగే వాటి గురించి కూడా అలా ఉండగలగాలి, దాన్నే దైవ స్థితి అంటారు.

యమధర్మరాజు ఏమన్నాడంటే? **"అంతర్ముఖమైన వాడు, జాగ్రదావస్థలో, స్వప్నావస్థలో సాక్షిగా ఉంటూ అన్నిటిని చూస్తుంటాడు, చూసినా దేనికీ ప్రభావితం కాడు"** అన్నారు, అంటే జాగ్రధావస్థ అంటే ప్రస్తుతం ఉన్నస్థితి. ఈ జాగ్రధావస్థలో ఎన్నో జరుగుతూ ఉంటాయి. మీ ఇంట్లో జరుగుతాయి, మీ బయట జరుగుతాయి, మీ ప్రక్కింట్లో జరుగుతాయి, దేశంలో జరుగుతాయి, ప్రపంచంలో జరుగుతాయి. అలా జరిగే వాటిని సాక్షిగా చూస్తూ ఉండడమే వాటిపట్ల ఏ స్పందనలు ఉండకూడదు. మాట ద్వారా కాని, ఆలోచనల ద్వారా కాని, మనసులో కాని ఉండకూడదు. మీరు ఏ మాత్రం స్పందించినా మీలో సాక్షి తత్వం లేనట్టే లెక్క.

ఆ స్థితి సంపాదించడం అంత తేలిక కాదు. ఆఖరికి స్వప్నావస్థలో జరిగేవి కూడా జరగనివ్వండి, కనపడనివ్వండి, ఏదో అవ్వనివ్వండి, ఎందుకు మరల దానికి స్పందించి అందరికీ చెప్పుకుంటారు. నాకు ఇవాళ కలలో ఇది జరిగిందండి, భయమేస్తుందండి, నాకు ఇవాళ చాలా సంతోషంగా ఉందండి, కలలో అలా అనిపించింది, అది చూసాను నిజంగా జీవితంలో అలా అవుతుందేమో! అన్న ప్రతిస్పందన ఉండకూడదు. ఎన్నో రకాల కలలు వస్తాయి, అవన్నీ చూస్తూ వదిలేయడమే! వాటి మీద నీ స్పందన ఎందుకు? ఆ స్థితికి ఎదగాలి.

అందుచేత గుర్తు పెట్టుకోండి పరబ్రహ్మ అన్నీ తెలుసుకుంటున్నాడు, ఆయనకు అన్నీ తెలుసు. మీరేమి కోరక్కర్లేదు, అడగక్కర్లేదు, చెప్పక్కర్లేదు తెలియని వాడికి చెప్పాలి, సమస్తము తెలిసున్న వాడికి ఏం చెప్తారు చెప్పండి.

## ::6::

యమ ధర్మరాజు  అంతర్ముఖం అయినటువంటి వాడి గురించి చెప్తున్నారు. **"బహిర్ముఖులు, అంతర్ముఖులు అని రెండు రకాల మానవులు ఉన్నారు. మానవుని ఇంద్రియాలు బాహ్య వస్తువులను గ్రహిస్తూ ఉంటే బహిర్ముఖుడు, అలాగే బాహ్య వస్తువుల నుంచి, బాహ్య దృష్టి నుంచి, ఇంద్రియాలను మరల్చి అంతర్ముఖం చేసి లోపలికి మరలిస్తే, వాడిని అంతర్మకుడు అంటారు అన్నాడు".**

దీనినే  పతంజలి మహర్షి అష్టాంగ యోగ మార్గంలో ప్రత్యాహారం అని చెప్పారు. ప్రత్యాహారం అంటే బాహ్య వస్తువులను గ్రహిస్తూ బహిర్ముఖమై ఉన్న ఇంద్రియాలను అంతర్ముఖం చేయడం.

యమధర్మరాజు **"ఎవరైతే అంతర్ముఖుడు అవుతాడో చివరకు వాడు తనను తాను తెలుసుకోగలడు"** అని చెప్పారు. పత్రి గారు కూడా అదే చెప్పారు, హాయిగా కళ్ళు మూసుకో,  నీ ఇంద్రియాలన్నీ అంతర్ముఖం అవుతాయి. కానీ ఒక్క మనసే అంత తొందరగా అంతర్ముఖం అవ్వదు, అది ఆలోచనలతో బయటికి వెళ్ళిపోతుంది.

అంతర్ముఖం కానిదే ఆత్మ సాక్షాత్కారం ఎలా కలుగుతుంది? ఆత్మను ఎలా తెలుసుకోగలవు? ఆత్మ తత్వం ఎలా  బోధపడతుంది? ఆత్మ గురించి ఏమి  తెలుస్తుంది?

అందుచేత కళ్ళు మూసుకుంటే సరిపోదు, మనసును కూడా అంతర్ముఖం చేయాలి. మరి మనసు అంతర్ముఖం కాకుండా అడ్డు పడుతున్నది ఎవరు? అడ్డు పడుతున్నది ఆలోచనలు, కారణం మనస్సు బాహ్యామైన వస్తువులనే చింతిస్తూ ఉంటుంది. అంటే జ్ఞానేంద్రియాలన్నీ అంతర్ముఖమైనా, అంతరేంద్రియమై మనసు మటుకు బహిర్ముఖంగానే ఉంటుంది. అందుకే

గైడింగ్ మెడిటేషన్ లో మనస్సు అన్నది అంతర్ముఖం కాదు. అందుచేత యమధర్మరాజు చెప్పినట్టు అంతర్ముఖుడు కాలేరు.

ఏ ఇంద్రియం పని చేసినా అంతర్ముఖం కాలేరు, అంతర్ ప్రయాణం సాధ్యం కాదు. మొత్తం బాహ్యేంద్రియాలు, అంతరేంద్రియమైన మనసు పూర్తిగా బాహ్యం నుంచి అంతరంలోకి మళ్ళిస్తేనే అంతర్ముఖమైనట్టు దానినే "ప్రత్యాహారం" అంటారు.

మరి ఎవరైనా తేలికగా అంతర్ముఖులు అవ్వాలంటే పత్రి గారు మనకు ఇచ్చినటువంటి "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చెయ్యాలి. అందుకే ఋషులు, మహర్షులు, యోగులు, బాల యోగులు, ఇలాంటివారు హిమాలయాలకో, అరణ్యాలకో, ఆశ్రమాలకో వెళ్ళిపోయేవారు.

అందుచేత వారు ఊరికే కళ్ళు మూసుకుంటే ఇంద్రియాలన్నీ అంతర్ముఖం అయిపోతాయి, అంటే పని చేయవు. కానీ సంసార జీవితంలో ఉన్న వారికి అది సాధ్యం కాదు. తేలికగా అంతర్ముఖులు అవ్వాలంటే ఖచ్చితంగా "శ్వాస మీద ధ్యాస" ఉంచవలసిందే.

యమధర్మరాజు అంతర్ముఖుడైన వాడు "చివరకు" అన్నారు. అంటే చివరి స్టేజ్ వచ్చేటప్పటికి ఆలోచన లేని స్థితి వస్తుంది. అలాగే కూర్చుంటూ ఉంటే ఆ శక్తి పెరిగి మనసు శుద్ధి అవుతూ ఉంటుంది. అయినా ఇంకా కూర్చుంటూ ఉంటే ఈ శుద్ధి అయిన మనసు శూన్యం అవుతుంది. అది శూన్యం అయినప్పుడే మానవుడు తనను తాను తెలుసుకోగలడు.

**"తనను తాను తెలుసుకోగలిగిన స్థితి అంటే తాను ఎవరో కాదు ఆ ఆత్మే, ఆ పరబ్రహ్మే, ఆ దైవమే అని అనుభవపూర్వకంగా తెలుసుకోవడం".**

అదే యమధర్మరాజు నచికేతునికి నాయనా! అంతర్ముఖుడవు అవ్వు చివరికి నిన్ను నువ్వు తెలుసుకుంటావు, అంటే ఆత్మ సాక్షాత్కారం పొందుతావు అన్నాడు.

దానికి ఎన్నో జన్మలు పట్టొచ్చు. ఒక రమణ మహర్షి, ఓ వివేకానంద, అవతార్ మెహర్ బాబా, షిరిడి బాబాలకు కూడా సంవత్సరాలు పట్టింది. అలా ఒక్కొక్కళ్ళు కొన్ని సంవత్సరాలు పూర్తిగా కేటాయించుకుని ఆ సాక్షాత్కారం పొందగలిగారు.

చివరకు ఇలా ఒక్కో దశ దాటుకుంటూ చివరికి ఆ ఆత్మ సాక్షాత్కారం అంటే తనను తాను తెలుసుకో గలుగుతాడు. వాడికి సమస్తము తెలుస్తాయి, బోధపడతాయి, వాడికి ఆత్మ తత్వం బోధపడుతుంది, బ్రహ్మజ్ఞానం అవగతం అవుతుంది.

యముడు ఏం చెప్పాడంటే, అటువంటి వాడు సమస్త దుఃఖాల నుంచి బయటపడి ఆనందానుభూతిని పొందుతాడు. ఇంక వాడికి ఎన్ని కర్మలు ఉన్నా జ్ఞానాగ్నిలో దగ్ధమైపోతాయి. అలాంటి వాడికి ఇంక దుఃఖం ఏముంటుంది? శాశ్వత ఆనంద స్థితిని పొందుతాడు. అలా యమధర్మరాజు నచికేతుడికి ఆయన కోరినటువంటి ఆత్మ జ్ఞానం భోధించాడు.

జీవితంలో నువ్వు 400 జన్మలు తీసుకుని ఎన్నో తెలుసుకున్నా ఇంకా తెలుసుకోవాల్సింది ఉంటుంది. కానీ నిన్ను నువ్వు తెలుసుకుంటే అంటే ఆత్మ సాక్షాత్కారం పొందితే, ఆ ఆత్మ తత్వం నీకు అర్థమవుతే ఆ బ్రహ్మ జ్ఞానం నీకు బోధపడితే అంతా బోధపడినట్టే నేర్చుకోవడానికి ఇంకేం ఉండదు. నేర్చుకోవడం అయిపోతే ఇంక నువ్వు భూమి మీదకి రావలసిన అవసరం లేదు.

## ::7::

# రాగద్వేషాలు వుండకూడదు

యమధర్మరాజు ఇంకా ఏం చెప్పారంటే, **"ఓ నచికేతా కుటిల చిత్తం లేని, జననాది వికారాలు లేని పర బ్రహ్మానికి 10 ద్వారాలతో కూడినటువంటి ఈ దేహమే పట్టణం. దేహంలోని పరబ్రహ్మను రాగద్వేషాదులు లేక ధ్యానించేవాడు, జనన మరణ రూప సంసార బంధాల నుంచి విముక్తుడు అవుతున్నాడు"** అన్నారు.

ఈ సందేశం యొక్క గొప్పతనం ఏంటో అర్థం చేసుకొందాం.

నచికేతుడు ఎన్ని ప్రలోభాలు పెట్టినా! ఎన్ని వరాలు ఇస్తానన్నా! ఎందుకు కాదన్నాడు? అంటే యమధర్మరాజు బోధించే బోధ ఎంత గొప్పదో మనం అర్థం చేసుకోవచ్చు .

ఈ ప్రపంచంలో ఏవైతే గొప్పవో అవన్నీ ఇస్తా అన్నాడు. ఇన్ని కోట్ల మంది ఏమేమి కోరుకుంటున్నారో అవన్నీ ఇస్తా అన్నాడు.

మరి అందరూ కోరుకోవట్లేదా? ఎన్ని కోరుకుంటున్నారు, ఎన్ని కావాలంటున్నారు, గుడికి వెళ్లి కొందరు కోరతారు, చర్చికి వెళ్లి కోరతారు, మసీదుకి వెళ్లి కొరతారు, గురుద్వారాలకి వెళ్లి కోరుతారు. అటువంటివి ఏమీ వద్దు అన్నాడు నచికేతుడు. యమధర్మరాజు ఊరికే సింపుల్ గా ఇస్తానన్నాడు.

యమధర్మరాజు ఏమన్నాడంటే కుటిల చిత్తం లేని జననాది వికారాలు లేని అన్నాడు. అంటే పరబ్రహ్మానికి "కుటిల చిత్తం ఉండదు". ఇక్కడ చిత్తము అంటే మనసు, కుటిల అంటే మాయ, కుటిల చిత్తం అంటే మాయ మాటలు చెప్పే, పనులు చేసే మనసు కలవాడు. అంటే పరబ్రహ్మకి అటువంటివి ఏమీ ఉండవు.

ఆయనకి అంతా ఒకటే, అంతేకాదు ఆయనకి జననాది వికారాలు

కూడా లేవు. జననాది వికారాలు అంటే  జన్మించడం, మరణించడం అన్నవి ఏమీ లేవు. అంటే ఆయనకి పుట్టుక లేదు, చావు లేదు.

ఇక్కడ యమధర్మరాజు పరబ్రహ్మం గురించి  వివరిస్తున్నాడు. **“ఆయన 10 ద్వారాలతో కూడినటు వంటి ఈ దేహమే ఆయన ఉండే పట్టణం అన్నాడు. అంటే ఈ దేహంలోనే ఆయన ఉంటాడు అని చెప్పడం జరిగింది. అంత గొప్పవాడై నటువంటి పరబ్రహ్మ ఎక్కడున్నాడు? అంటే ఈ దేహంలోనే ఉన్నాడు అన్నారు”**

సాధారణంగా నవద్వారే పురే దేహి అని  అంటూ ఉంటారు.  కానీ ఇక్కడ 10 ద్వారాలు అని చెప్పాడు. మీరు కనుక ఈ పుర్రె ను (SKULL) చూస్తే  రెండు కళ్ళు, రెండు ముక్కు రంధ్రాలు, రెండు చెవి రంధ్రాలు, నోటి రంధ్రం ఒకటి మొత్తం ఏడు కనిపిస్తాయి. అవే కాకుండా, మూత్ర ద్వారం ఒకటి, మలద్వారం ఒకటి  తొమ్మిది అవుతాయి, మరి 10 వ ద్వారం అంటే కనిపించని సహస్రారం.

చంటి పిల్లలకి తల మీద మెత్తగా ఉంటుంది. ఆ ద్వారం గుండానే యోగులు నిష్క్రమిస్తారు. దానినే సహస్రారం అని అంటారు. ఇటువంటి 10 ద్వారాలు కలిగినటువంటి ఈ దేహమే ఆయనకి పట్టణం అని చెప్పడం జరిగింది.

మరి ఇటువంటి దేహంలో వున్న ఆ పరబ్రహ్మను రాగద్వేషాలు లేకుండా ఎవరైతే ధ్యానిస్తారో! అటువంటివారు జనన మరణ రూప సంసార బంధాల నుండి విముక్తుడు అవుతున్నాడు అని చెప్పాడు. 10 ద్వారాలు కలిగినటువంటి ఇటువంటి దేహంలోనే పరబ్రహ్మ ఎక్కడ ఉంటాడు అంటే హృదయ స్థానంలో అని  చెప్పుకున్నాం. అలాంటి పరబ్రహ్మను రాగద్వేషాలు లేకుండా ధ్యానించాలని చెప్పాడు.

అంటే ఎవరి మీద అనురాగం ఉండకూడదు, ఎవరి మీద ద్వేషం

ఉండకూడదు, సాధారణంగా మనకి ఇష్టమైన వాళ్ళ మీద అనురాగం ఉంటుంది. ఇష్టం లేని వాళ్ళ మీద ద్వేషం ఉంటుంది. కానీ ధ్యానించే వాడికి ఈ రెండు ఉండకూడదు.

ఈ ధ్యానం చేసే వారు బాగా గుర్తుపెట్టుకోవాలి. మనం అంతా ఎందుకు చేస్తున్నాం ? ఆత్మ సాక్షాత్కారానికి. ఆత్మ సాక్షాత్కారం అంటే ఏమిటి? ఆత్మను అనుభూతి చెందడం కోసం, నేనే ఆత్మ అన్న స్థితికి రావడం. ఆ స్థితికి రావాలి అంటే ముందు పోవాల్సింది ఈ రాగద్వేషాలు.

నీ శత్రువు మీద కూడా నీకు ద్వేషం ఉండకూడదు, నీకు నష్టం కలిగించిన వాడి మీద కూడా నీకు ద్వేషం ఉండకూడదు, నిన్ను హింసించిన వాడి మీద కూడా నీకు ద్వేషం ఉండకూడదు, నిన్ను మోసగించిన వాడి మీద కూడా నీకు ద్వేషం ఉండకూడదు. ఎందుచేత వాడు మటుకు ఎవడు? వాడు నువ్వే, ఎందుకు మరి అలా ప్రవర్తించాడు? వాడిలో ఉన్న అజ్ఞానం వల్ల, మూర్ఖత్వం వల్ల. అందుచేత అంతా నేనే అన్న స్థాయికి మీరు చేరాలి అంటే ఈ రాగద్వేషాలు వుండకూడదు.

రాగద్వేషాలు లేకపోవడం అన్నది పరబ్రహ్మ యొక్క లక్షణం. అంతా ఒకటే, అంతా నేనే అనే స్థితిలో ఉంటే ఆనందానుభూతి పొందుతామని చెప్తున్నారు. మీరు ఎప్పుడైతే ఈ ధ్యానం చేస్తూ ఉంటారో ముందు ఈ వికారాలు కలిగినటువంటి మనసు శుద్ధి అవ్వాలి. మనసు శుద్ధి అయితే ఈ వికారాలన్నీ పోతాయి. మెల్లిగా మనసు లేని స్థితికి చేరుకోవాలి.మనసు మలినంగా ఉంటే ఇవన్నీ ఉంటాయి, మలినము అంటే ఇలాంటి వికారాలే.

మనసు మలినము అంటే ఆషామాషీ కాదు అందులో ఎన్నో రకాల వికారాలు, ఎన్నో రకాల చెడు లక్షణాలు, గుణాలు, అలవాట్లు, వ్యసనాలు, ఎన్ని ఉన్నాయో అటువంటి మనసును శుద్ధి చేస్తే వాటన్నిటి నుంచి బయట పడతారు. రాగద్వేషాలు లేకుండా ధ్యానించే వాడు, చేయగా చేయగా చివరకు

జన్మించదు, మరణించదు అటువంటి స్థితిని పొందుతాడు

పూర్ణాత్మ మనకు ఒక లక్ష్యాన్ని నిర్దేశించింది. నువ్వు మళ్లీ నా స్థాయికి ఎదగాలి, నేను ఉండే లోకానికి చేరుకోవాలి, అప్పటిదాకా నువ్వు ఇందులో నుంచి బయట పడలేవు అని.

కానీ యమధర్మరాజు ఇక్కడ సంసార బంధం నుండి విముక్తుడు అవ్వాలి అంటే దీంట్లో నుంచి బయటపడాలి. “చచ్చి పుట్టే జీవితం కాదు” “చావు పుట్టుకలు లేని జీవితం పొందాలి” అని చెప్పారు. కాని ఆ సత్య లోకానికి చేరితే ఇక చావు లేదు, పుట్టుక లేదు. కానీ ఇంక ఏ లోకానికి చేరుకున్నా ఇవి ఉంటాయి.

యమ ధర్మరాజు రాగద్వేషాలు లేకుండా ఈ పది ద్వారాలు కలిగినటువంటి దేహంలో ఉన్నటువంటి ఆ పరబ్రహ్మను ధ్యానిస్తే జనన మరణాలు కలిగినటువంటి ఈ సంసార బంధాల నుంచి విముక్తుడు అవుతాడని చెప్పారు. ఎవరైనా చివరికి కావలసింది, సాధించవలసింది అదే. దాన్ని పొందడానికే మనమే ఆ ప్రయత్నం చేస్తున్నాము.

::8::

# ఆత్మ వేరు - ప్రాణం వేరు

యమధర్మరాజు ఇంకా ఏం బోధించారంటే? **“ఎవరు ఈ దేహాన్ని విడవటం చేత ఈ దేహంలో ఏమీ లేకుండా నశించిపోతుందో అదే నీవు అడిగిన “ఆత్మ స్వరూపం”, అదే ఆ “పరబ్రహ్మ స్వరూపం” అని చెప్పారు”.**

యమ ధర్మరాజు ఇంకా ఏమన్నారంటే? **“ఈ సూర్యాదులు ఆ పరబ్రహ్మను ప్రకాశింప చేయలేవు. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, అన్నీ కూడా ప్రకాశ స్వరూపమైన ఆ పరబ్రహ్మ ప్రకాశం చేతనే ప్రకాశిస్తున్నాయి”** అన్నాడు.

నచికేతుడు అడిగిన ప్రశ్నకి అందరూ సమాధానం చెప్పలేరు. యమధర్మరాజు చెప్పగలడు కాబట్టి ఆయన్నే పట్టుకున్నాడు. అందుచేత యమధర్మరాజు చెప్పేవన్నీ సత్యాలు.

ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. చనిపోయినప్పుడు చాలామంది ప్రాణం పోయింది అంటారు, అంటే దాని అర్థం ప్రాణం పోవడం వల్ల చనిపోయాడు అని భావిస్తూ ఉంటారు. కానీ ఇక్కడ యమధర్మరాజు ఏమని చెప్పారంటే? ఆత్మ శరీరాన్ని విడవడం చేతే ఆ ప్రాణం పోయింది అంటే చనిపోయాడు అన్నారు. కాని లోకంలో ఆత్మ వెళ్లిపోయింది అని ఎవ్వరూ చెప్పరు, ప్రాణం పోయింది అంటారు. అందుకే మనం గుర్తుపెట్టుకోవాల్సింది “ప్రాణం వేరు, ఆత్మ వేరు” అని. ఈ విషయం చాలామందికి తెలియదు, ఇంకా చాలామంది ఈ ప్రాణమే ఆత్మ అనుకుంటారు.

ఎందుచేతనంటే ఈ ప్రాణం కూడా ఆత్మ వల్లే ఉంది, ఆత్మ లేకపోతే ప్రాణం కూడా ఉండదు. మరి ప్రాణం అంటే ఏమిటి అన్నది తెలుసుకుందాము.

“శరీరంలో జరిగే ఐదు రకాల వాయు సంచారాలనే ప్రాణము

అంటారు.”  వాటినే పంచప్రాణాలు అంటారు, ఈ పంచప్రాణాలు కూడా ఆత్మ వల్లే పనిచేస్తున్నాయి.  అవి 1) ప్రాణము, 2) అపానము, 3) ఉదానము, 4) వ్యానము, 5) సమానము.

1. ప్రాణము అంటే ఉచ్వాస నిశ్వాసం జరిపిస్తూ ఉంటుంది, శ్వాసక్రియ జరుగుతూ ఉంటుంది.

2. అపానము అంటే శరీరంలో తయారైనటు వంటి వ్యర్థ పదార్థాల్ని విసర్జిస్తూ ఉంటుంది.

3. ఉదానము అంటే ఉదరంలో ఉండి తీసుకున్న ఆహారాన్ని అరిగించి శక్తిగా మారుస్తుంది.

4. వ్యానము అంటే శరీరం అంతా ఆ శక్తిని వ్యాపింప చేస్తుంది.

5. సమానము అంటే ఆ శక్తి ఎక్కడ ఎంత అవసరమో అంత సమానంగా వ్యాపింప చేస్తుంది.

మానవుడు జన్మ తీసుకున్నప్పటి నుంచి చనిపోయే వరకు ఈ ఐదు రకాల పనులు జరుగుతూనే ఉంటాయి. ఏ పని జరగకపోయినా ఇబ్బందే, అందుచేత  వెంటనే డాక్టర్ గారి దగ్గరికి వెళ్తారు, మందులు వాడుతారు.  ఈ ఐదు రకాల పనులు జరిపే వాయువుల్నే పంచప్రాణాలు అంటారు.

అంతే తప్ప ఇవి నిష్క్రమించడం వల్ల మానవుడు చనిపోవడం కాదు, ఆత్మ నిష్క్రమించడం వల్లే  పంచ ప్రాణాలు నిష్క్రమిస్తాయి, అప్పుడు చని పోయాడు అంటారు. అంటే నీరు నీటిలో కలిసిపోతుంది, భూమి భూమిలో కలిసిపోతుంది, వాయువు వాయువులో కలిసిపోతుంది, అగ్ని అగ్నిలో కలిసిపోతుంది. అలా పంచభూతాలు శరీరంలోనుంచి లేకుండా పోతాయి.

మరి ఇప్పటి దాకా  పంచభూతాలు ఎందుకు ఉన్నాయి అంటే ఆత్మ వల్లే ఉన్నాయి. యమధర్మరాజు కూడా అదే చెబుతున్నారు, ఏది ఈ దేహాన్ని విడవటం వల్ల ఈ దేహంలో ఏమీ లేకుండా పోతుందో అదే నీవు

అడిగినటువంటి ఆత్మ స్వరూపం అన్నాడు.

ఆత్మ గురించి ఇంకా ఏం బోధించారంటే **"ఈ సూర్యాదులు అంటే సూర్యుడు, చంద్రుడు, రకరకాల గ్రహాలు, నక్షత్రాలు, ఆ పరబ్రహ్మను అంటే ఆత్మను ప్రకాశింప చేయలేవు"** అని చెప్తున్నాడు. ఇప్పుడు భూమి సూర్యుని వెలుగు చేత ప్రకాశిస్తూ ఉంటుంది, అందుకే సూర్యుడు ఉదయించాడు అంటారు.

సూర్యుని ప్రకాశం వల్లే భూమి ప్రకాశిస్తుంది. అలాగే ఆయన ఏమంటున్నాడు అంటే ఈ సూర్య చంద్రాదులు ఏవి కూడా ఆత్మను ప్రకాశింప చేయలేవు అన్నాడు. ఇంకా ఏం చెప్పాడంటే సూర్యుడు ,చంద్రుడు నక్షత్రాలు ఇవన్నీ కూడా ఆ పరబ్రహ్మ వల్లే, ఆ ఆత్మ స్వరూపం వల్లే ప్రకాశిస్తున్నాయి, వాటికి ప్రకాశం ఇచ్చింది కూడా ఆయనే. అందుకే ఆయన్ని కోటి సూర్యుల కాంతి కలవాడు అంటారు, అంటే ఆయన అంత గొప్ప కాంతి కలవాడు అన్నమాట.

చూడండి ఇప్పుడు ధ్యానం చేస్తున్నారు అనుకోండి ఆత్మతో అనుసంధానం అయ్యాము అనుకుంటారు. అందుకే ఆత్మ యొక్క మరొక లక్షణం "కాంతి స్వరూపం" అంటారు. ఇలా పెద్దలు చెప్పిన మాటలను బట్టి ఆత్మ తత్వం మనం అర్థం చేసుకోవడానికి వీలవుతుంది.

అందుకే ఆత్మ శక్తి స్వరూపం, కాంతి స్వరూపం, ఆనంద స్వరూపం, సాక్షీభూత స్వరూపం, ఇలా ఇవన్నీ కూడా ఆత్మ యొక్క లక్షణాలు. మరి ఇన్ని లక్షణాలు కలిగిన ఆత్మ ఎక్కడ ఉంది? అంటే ఈ శరీరంలోనే ఉంది.

కాంతితో అనుసంధానం అన్నా, ఆత్మతో అనుసంధానం అన్నా, శక్తితో అనుసంధానం అన్నా ఒకటే. అనంతమైన కోటి సూర్యుల ప్రకాశం కలిగినటువంటి కాంతి ప్రతి ఒక్కరి శరీరంలో ఉంది.

మరి ఆత్మ ఎక్కడుంది? అంతరంలో ఉంది. అంతరంలో ఎక్కడుంది,

పైకి కనిపించేది దేహం, ఈ దేహం లోపల మనసు ఉంది. మనసు లోపల ఆత్మ ఉంది అంటే కాంతి ఉంది. ఈ కాంతిని అంటే ఆత్మను మనసు ఆవరించి ఉంది, మనసును దేహం ఆవరించి ఉంది.

ఈ "శ్వాస మీద ధ్యాస" ధ్యానం ద్వారా ఏం చేస్తున్నారు అంటే మొట్టమొదట  కళ్ళు మూస్తారు. ఎప్పుడైతే మీరు కళ్ళు మూసారో దేహం లోపలికి వెళ్తారు. వెంటనే ఆలోచనలు వస్తాయి అంటే మనసుతో ఉంటారు, అలా మీరు అక్కడే ఆగిపోతారు.

'శ్వాస మీద ధ్యాస' ఎప్పుడైతే పెట్టారో మెల్లి మెల్లిగా ఆలోచనలన్నీ ఆగిపోతాయి, అటువంటి ఆలోచన రహిత స్థితిలో ఇంకా సాధన చేసే కొద్దీ, మనసు కూడా ఉండదు. ఇంక, అక్కడ ఉండేది ఆత్మ ఒక్కటే  అంటే మీరు మనసు లోపలికి వెళ్ళారు. అప్పుడు మీరు ఆత్మతో అంటే కాంతితో అనుసంధాన మైనట్టు. ఆ పనే "శ్వాస మీద ధ్యాస" ధ్యానం ద్వారా  చేస్తున్నారు.

::9::

# పరబ్రహ్మ స్వరూపం తెలుసుకోవాలి

అందుకే పత్రి గారు జ్ఞాన నవరత్నాల్లో "ఆత్మే పరబ్రహ్మం" అని చెప్పారు. బ్రహ్మ అంటే గొప్పవాడు అని అర్థం. సృష్టిలోనే అన్నిటికంటే గొప్పవాడు, అందరికంటే గొప్పవాడు పరబ్రహ్మ.

ఈ సందర్భంగా యమధర్మరాజు ఏమన్నాడంటే, ఓ నచికేతా! మానవుడు మరణించిన తర్వాత దేహేంద్రియ మనోబుద్ధుల కంటే వేరైన ఆత్మ ఉందా? లేదా? అనే నీ ప్రశ్నకు సమాధానం చెప్తున్నాను.

**"ఏ పరబ్రహ్మ స్వరూపం తెలియకపోవడం చేత జీవాత్మ మరణ రూప సంసారాన్ని పొందుతూ ఉందో, అటువంటి ప్రాచీన రహస్యాన్ని, బ్రహ్మ స్వరూపాన్ని ఇప్పుడు చెప్తున్నాను విను అన్నాడు".**

నచికేతుడు అడిగిన ప్రశ్నకి యమధర్మరాజు ఈ విధంగా చెప్పాడు. **"ఈ పరబ్రహ్మ స్వరూపం తెలియక పోవడం చేత, లోకంలో మానవులు అన్నిటికీ ప్రాముఖ్యం ఇస్తున్నారు, కానీ అసలైన గొప్పదైన ఒక్కటే ఒక్కటైన ఆ పరబ్రహ్మ గురించి ఆలోచించట్లేదు, ప్రాముఖ్యం ఇవ్వట్లేదు. ఇది ఎవరికీ తెలీయక అది తప్ప అన్నీ పట్టించు కుంటున్నారు, ఎంత విచిత్రమో చూడండి".**

అందుకే అది తెలియకపోతే జీవాత్మ అంటే ఈ శరీరంలో ఉన్నటువంటి ఆత్మ, మరణ రూప సంసారాన్ని పొందుతూ ఉంది అన్నారు. ఇప్పుడు అందరూ సంసారంలోనే ఉన్నారు, ఏదో రకరకాల ప్రయత్నాలు చేస్తూ చివరకు మరణిస్తారు. మరణించి అలాగే ఉంటారా అంటే మరల భూమి మీదకి వచ్చి ఇంకో తల్లి గర్భంలో పుడతారు.

అందుచేత తల్లి మారిపోతుంది, ప్రదేశం మారిపోతుంది, మతం మారిపోతుంది, కులం మారిపోతుంది. ప్రాంతం మారిపోతుంది, కుటుంబం

మారిపోతుంది, భాష మారిపోతుంది, ఇలా చూస్తే అన్ని మారిపోతాయి. ఎందుకు ? అంటే పరబ్రహ్మ స్వరూపం తెలియకపోవడం వల్ల, అదే మీరు తెలుసుకో గలిగితే ఇక ఆ సంసారం ఉండదు, ఈ మరణం ఉండదు, పుట్టడము ఉండదు.

అందుచేత అటువంటి పరబ్రహ్మ యొక్క రహస్యాన్ని, ఆయన యొక్క స్వరూపాన్ని చెబుతున్నాను విను అని యముడు అన్నాడు.

**"జనులు మరణాన్ని పొందిన తర్వాత వారి వారి కర్మ, జ్ఞానాల ప్రకారం దేహాన్ని పొందడం కోసం యోని ద్వారాన్ని పొందుతున్నారు, మరి కొందరు స్థావరత్వాన్ని పొందుతున్నారు".**

యముడు **"నిద్రించి ఉన్న సర్వ జీవుల్లోనూ ఏ పురుషుడు మేలుకొని ఉన్నాడో అదే నాశరహితమైన, పరిశుద్ధమైన బ్రహ్మం. ఆ బ్రహ్మంలోనే, పరమాత్మలోనే సమస్త లోకాలు ఆశ్రయించి ఉన్నాయి, దాన్ని ఎవ్వడు అతిక్రమించలేడు, కాదనలేడు, ఇదే నీవు అడిగిన ఆత్మ స్వరూపం"** అని ఆయన చెప్పడం జరిగింది.

జనులు అంటే మానవులు మరణించిన తర్వాత వారి వారి కర్మ, జ్ఞానాల ప్రకారం జీవించి ఉన్నప్పుడు ఎన్నో కర్మలు చేస్తారు. అలా ఇప్పుడు చేసిన కర్మలను బట్టే మరల దేహాన్ని పొందుతారు. అందుచేత ఆ దేహాన్ని పొందడం కోసం యోని ద్వారాన్ని అంటే తల్లి గర్భాన్ని ఎంచుకుని, తల్లి యోని ద్వారా జన్మ తీసుకుంటారు.

ఆయన ఇంకేమన్నాడంటే, వారి వారి కర్మ, జ్ఞానాల ప్రకారం అంటే ఈ మానవుల్లో కొంతమంది పాప కర్మలు చేసేవాళ్ళు ఉంటారు, పుణ్య కర్మలు చేసేవాళ్ళు ఉంటారు, ఇంకా కొంతమంది జ్ఞానం సంపాదించుకునే వాళ్ళు ఉంటారు. ఎవరు చేసిన దానికి అనుగుణంగా వారు యోని ద్వారాన్ని అంటే తల్లి గర్భాన్ని పొందుతున్నారు.

పాపాలు చేస్తే దుఃఖం కలిగేటటువంటి తల్లిదండ్రులను ఎంచుకుంటారు, పుణ్యాలు చేస్తే భోగాలు కలిగేటటువంటి తల్లిదండ్రులను ఎంచుకుంటారు, జ్ఞానం పొందితే యోగుల తల్లిదండ్రులను ఎంచుకుంటారు, ఇక అంతకన్నా దారి లేదు.

ఈ విషయమే మరణానంతర జీవితంలో చెప్పుకున్నాము. పాప కర్మలు చేసినవాడు భువర్లోకము, పుణ్య కర్మలు చేసినవాడు సువర్లోకము, జ్ఞానం పొందినవాడు జనాలోకం దాటి మహాలోకమో, తపోలోకమో చేరుకుంటారని. మరణానంత జీవితంలో ఇంకా ఏం చెప్పుకున్నామంటే ఈ పాప కర్మలు, పుణ్య కర్మలు చేసిన వాళ్ళు చనిపోతే వారిని తీసుకు వెళ్ళడానికి పితృ దేవతలు వస్తారు, కానీ జ్ఞానం ఉన్నవాళ్ళు చనిపోతే వాళ్ళని తీసుకు వెళ్ళడానికి యోగులు వచ్చి తీసుకెళ్తారని, ఇది సృష్టిలో ఉన్న ఏర్పాటు అని చెప్పుకున్నాం..

పితృ దేవతలు అంటే ఎవరో కాదు మన కంటే ముందు మరణించిన వారు, వాళ్ళనే పితృ దేవతలు అంటారు. భూమ్మీద కనిపించేది 800 కోట్ల ఆత్మలు, కానీ ఇంకా కోటాను కోట్ల లోకాల్లో, కోటాను కోట్ల ఆత్మలు ఉన్నాయి. ఆ పైలోకాల్లో ఏం చేస్తూ ఉంటారు అంటే, వారికి ఒక్కొక్క రకమైనటువంటి పని పురమాయించబడతుంది. అలా ఎప్పటినుంచో ఉన్నవాళ్ళు కూడా ఉంటారు.

అలా కొంతమందికి ఈ చనిపోయిన వారిని తీసుకువెళ్ళే పని అప్పచెప్పబడుతుంది. ఎవడు ఏ కర్మలు చేశాడో వాడిని ఏ లోకానికి తీసుకెళ్ళాలి లాంటి పని అప్ప చెప్పబడుతుంది. వాళ్ళని తీసుకువెళ్లి ఆ లోకంలో అప్పచెపుతారు.

మీరు చూడండి పెద్ద పెద్ద ఇంజనీరింగ్ కాలేజీలు కానీ ,మెడికల్ కాలేజీలు కానీ, యూనివర్సిటీలు కానీ, కొత్తగా జాయిన్ అయినవాళ్ళు

వచ్చినప్పుడు అంతకుముందు ఉన్న సీనియర్స్  ఎంట్రన్స్ దగ్గర ఉండి ఆ వచ్చిన వాళ్ళకి వాళ్ళ క్లాస్ రూమ్, ఆఫీస్, హాస్టల్ అన్నీ చూపిస్తూ గైడ్ చేస్తుంటారు. లేకపోతే వారికి ఎక్కడికి వెళ్ళాలో ఎలా తెలుస్తుంది?  మరి ఒక భూమే ఇంతలా ఉంటే అలా అపారంగా ఉన్న ఈ లోకాల్లో ఎలా తెలుస్తుంది? ఎలా వెళ్ళగలడు? ఇవన్నీ గైడ్ చేయడానికి వాళ్ళు ఉంటారు.

వారు చేసినటువంటి కర్మలు, జ్ఞానాల ప్రకారం దేహాన్ని పొందాలి. అందుచేత ఒక యోని ద్వారాన్ని అంటే తల్లిని ఎంచుకుంటారు, ఆ తల్లి గర్భంలో ప్రవేశిస్తారు. అలా ప్రవేశించిన వాడు ఆ తల్లి గర్భాన్ని ఎంచుకున్న వారు, అంతకుముందు చనిపోయి, శరీరం, వదిలి మళ్ళీ కొత్త శరీరం తీసుకున్నటువంటి వారు.

అంతకు ముందు ఓ పేదవాడిగా ఉండొచ్చు, ఓ ధనికుడిగా ఉండొచ్చు, స్త్రీగా ఉండొచ్చు, పురుషుడిగా ఉండొచ్చు, అడుక్కునే వాడిగా ఉండొచ్చు, అలా ఉండగా చేసిన కర్మలను బట్టి ఆ యోని ద్వారాన్ని అంటే తల్లి గర్భాన్ని ఎంచుకుంటారు. గర్భం నుంచి బయటికి రాగానే అంతా మర్చిపోతారు.

ఆ మరుపు అన్నది సృష్టిలో వున్న ఏర్పాటు. అందుకే వీడు నా కొడుకు, ఈవిడ నా కూతురు, అని అనుకుంటారు. గుర్తుపెట్టుకోండి వాళ్ళు వీళ్ళ కొడుకు కాదు, కూతురు కాదు, అంతకుముందు మరణించిన ఒక ముసలివాడు, మళ్ళీ కొత్తగా జన్మించాల్సి వచ్చింది.

అందుకే  జ్ఞానం ఉన్నవాడు విపరీతమైన మమకారం కలిగి ఉండడు, వాళ్ళ కోసం వీళ్ళ జీవితాన్ని నాశనం చేసుకోడు.  జ్ఞానం పొందక పోతే జనాలోకం క్రిందే ఉంటారు. పాప, పుణ్యాలు చేస్తూ వుంటే ఎన్ని జన్మలైనా జనాలోకం దాటలేరు.

అందుకే నేను చెప్తూ ఉంటాను, అసలు ఉన్న లోకాలు ఏంటి?

మనం ఏం చేరాలి? ఏం సాధించాలి? అన్నవి తెలుసుకోవాలి అంటాను.

అందుచేత ఎంత మీరు జ్ఞానం పొందితే మీరు అంత గొప్పవారు అవుతారు, గొప్ప లోకాలకు చేరుకుంటారు, మరు జన్మలో గొప్ప స్థితి పొందుతారని తెలుసుకోండి.

శ్రీకృష్ణుల వారు చెప్పలేదా? ఎవరైతే ఈ యోగ మార్గాన్ని అనుసరిస్తారో! చనిపోయిన తర్వాత వారు శ్రీమంతుల గృహంలో కానీ, యోగుల గృహంలో కానీ, జన్మిస్తారని. వాళ్ళకి అలాంటి యోని ద్వారం దొరుకుతుంది.

ఇక్కడ యమధర్మరాజు ఏమన్నాడంటే **"కర్మ, జ్ఞానాల ప్రకారం, దేహం పొందడం కోసం యోని ద్వారాన్ని పొందుతున్నారు"** అని అన్నారు.

యోని ద్వారంలో ప్రవేశిస్తే అంటే ఆ గర్భంలో ప్రవేశిస్తేనే ఆ యోని ద్వారం గుండా బయటకి వస్తారు. లేకపొతే రాలేరు. కొంతమంది స్థావరత్వాన్ని పొందుతున్నారు. సంచరించే వాటిని జంగమాలు అంటారు, సంచరించని వాటిని స్థావరాలు అంటారు. వృక్షాలు, ఖనిజాలు స్థావరాలు.

బాగా పాపాలు చేసి, పూర్తి అజ్ఞానంతో జీవించి, వాడు మానవుడిగా జీవించే అర్హత లేనప్పుడు అలాంటి జన్మలు వస్తాయి. అది చాలా కొద్దిమందికి జరుగుతుంది అని పత్రిగారు చెప్పారు.

కానీ అది కూడా అవకాశం ఉంది, మనం ఇక్కడ చేసే కర్మలను బట్టి, పనులను బట్టి మీరు అలాంటి జన్మలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంటుంది. కానీ పత్రిగారు ఏమన్నారంటే ఒక్కసారి మానవ జన్మలో ప్రవేశించిన తర్వాత మరల మానవ జన్మే వస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో తప్ప అనే మాట కూడా వాడారు ఆయన.

::10::

# సర్వజీవుల్లో పరబ్రహ్మ మేలుకుని వుంటాడు

యమధర్మరాజు ఏమన్నాడంటే, **"నిద్రించి ఉన్న సర్వ జీవుల్లోనూ ఏ పురుషుడు మేలుకొని ఉన్నాడో అదే నాశరహితమైన పరిశుద్ధమైన బ్రహ్మం అని చెప్పాడు".**

ఆ పరమాత్మలోనే అంటే ఆయనలోనే సమస్త లోకాలు ఆశ్రయించి ఉన్నాయి, దాన్ని ఎవరూ అతిక్రమించలేరు, ఇదే నీవు అడిగిన ఆత్మ స్వరూపం.

ఒకడే అయిన అగ్ని ఏ విధంగా లోకంలో ప్రవేశించి ఆయా రూపానికి సమాన రూపం గలదిగా అయ్యిందో! ఆ విధంగానే ఒకటే ఆత్మ ఆయా భూతాల్లో ప్రవేశించి బయట ఉన్న వాటి వాటి రూపాలకు సమాన రూపం కలదిగా అవుతుంది.

ఆ పరబ్రహ్మ యొక్క లక్షణం ఈ విధంగా వివరించాడు. ఒక్కడే అయిన అగ్ని ఏ విధంగా లోకాన్ని ప్రవేశించి అంటే అగ్నులు రెండు రకాలు ఏమి లేవు, ఒకటే అగ్ని.

అగ్ని ఏం చేసిందంటే లోకంలో ప్రవేశించింది లోకంలో ఎన్నో రూపాలు ఉన్నాయి. చూస్తున్నాం కదా 84 లక్షల రకాల రూపాల సమాన రూపం గలదిగా అయింది అని అన్నారు.

అంటే ప్రతి ఒక్కరిలో అగ్ని ఉంది, అన్నది మనకు అర్థంవుతుంది. అంటే ప్రతి రూపము అగ్ని చేతే తయారు చేయబడింది. అందుచేత ఏ రూపం తీసుకున్నా ఆ రూపం అంతా వ్యాపించింది.

మానవ రూపాన్నే తీసుకుందాం, శరీరం వేడిగా ఉంటుంది, అదే

చనిపోయిన మానవుడి శరీరం చల్లబడిపోతుంది. జీవించి ఉన్నాడు అంటే వేడిగా ఉంటుంది కారణం అగ్ని ఉంది కాబట్టి. పంచభూతాల్లో ఒకటైనటు వంటి అగ్ని ఉంది కాబట్టి. అందుచేత అగ్ని శరీరం అంతా వ్యాపించి ఉంది కాబట్టి ఆ రూపాన్ని తీసుకుంది అది.

శరీరంలో ఉన్న అగ్నిని మీరు ఫోటో తీస్తే మానవాకారం ఎలా ఉందో! దాని ఆకారం కూడా అలాగే వుంటుంది. చూడండి ప్రేతాత్మలని సినిమాలలో చూపిస్తారు. అదే రకమైన రూపంగా తయారు చేస్తారు.

స్త్రీలు అయితే స్త్రీ రూపాన్ని, పురుషుడు అవుతే పురుష రూపాన్ని తయారు చేస్తారు. రూపం కనబడదు కానీ ఆ ప్రేతాత్మ యొక్క ఆకారం అలాగే కనపడతుంది.

శరీరం లోపల అగ్ని కనపడదు గానీ మొత్తం శరీరం అంతా వ్యాపించి వుంది. ఎక్కడ మనం టచ్ చేసినా ఆ వెచ్చదనం కనిపిస్తుంది. మీకు ఎక్కువ శీతాకాలంలో చూస్తే బాగా తెలుస్తుంది. శీతాకాలంలో భార్యా భర్తలు ఆ వెచ్చదనం కోసం ఒక్కటి అవుతూ ఉంటారు. ఎన్ని రగ్గులు కప్పుకున్నా చలిపోదు కానీ, భార్యా భర్తలు ఒకటి అయితే ఆ చలిపోతుంది, కారణం  ఇద్దరిలో కూడా. అంత వేడి ఉంటుంది కాబట్టి.

అగ్ని శరీరం అంతా వ్యాపించి ఉంది అని చెప్పడమే దీని ఉద్దేశ్యం. ఒక్కడే అయిన అగ్ని ఏ విధంగా లోకంలో ప్రవేశించి ఆయా రూపానికి సమాన రూపం గలదిగా అయిందో, ఆ విధంగానే ఒక్కటే అయినటువంటి ఆత్మ ఆయా భూతాల్లో ప్రవేశించి బయట ఉన్న వాటి వాటి రూపాలకు సమాన రూపం కలదిగా అవుతుంది.

అంతా వున్న దాని ఫోటో తీస్తే ఏమవుతుంది? అదే రూపంగా కనిపిస్తుంది. ఆత్మ అంటే ప్రేతాత్మ, అంటే చనిపోయిన వారు ఆ ప్రేతాత్మను

చూపించాలంటే అదే చూపిస్తారు. ప్రేతాత్మ బాహ్య రూపం చూపించరు కానీ, అదే రూపం కలదిగా చూపిస్తారు. సినిమాలో కనిపించడానికి మనకు అర్థం అవ్వడం కోసం తెల్ల దుస్తులు వేస్తారు.  నిజంగా తెల్ల డ్రెస్సులు ఎక్కడ వేసుకుంటారు.

అందుచేత శరీరం అంతటా వ్యాపించి ఉంది. సృష్టిలోనే అణువణువు ఉన్నప్పుడు శరీరంలో వుండదా? శరీరంలో ప్రతి అణువులో ఆత్మ శక్తి ఉంది కాబట్టే ఆ అణువు జీవించి ఉంది.

అందుచేత శరీరం అన్నది కోటాను కోట్ల అణువులతో చేయబడింది. ప్రతి అణువులో ఉంది. ఆ శక్తి ఏ అణువులో ఉంటే ఆ అణువు జీవించి ఉంటుంది, ఆ శక్తి ఏ అణువులో నిష్క్రమిస్తుందో ఆ అణువు అదృశ్యం అయిపోతుంది.

మీరు ఒక్క విషయం తెలుసుకోవాలి. మానవుడు కనుక మానసిక ఆందోళనతో ఉన్నా, అశాంతితో ఉన్నా, టెన్షన్ లో ఉన్నా, మనసు మలినమై పోయి వున్నా ఏమవుతుంది అంటే ఆత్మశక్తి తగ్గిపోతూ ఉంటుంది.  కారణం ఆత్మ శక్తి చుట్టూ మనస్సు ఆవరించి ఉంది.  ఆత్మ చుట్టూ ఆవరించి వున్నా మనసు మలినంగా ఉండడం వల్ల ఆ ఆత్మ శక్తి ఈ దేహంలో వ్యక్తం కాదు. ఒక్కొక్కసారి కొన్ని కొన్ని భాగాల్లో ఆత్మశక్తి వ్యక్తం కాదు. ఈ మనసు యొక్క ప్రభావం ఎక్కువగా ఉండడం వల్ల. అప్పుడు ఏమవుతుందంటే ఆ భాగంలో ఉన్నటువంటి అణుజాలం ఈ ఆత్మశక్తి లేని దానిలా అయిపోతుంది.

ఆత్మశక్తి లేకపోతే ఏమవుతుంది అంటే ఆ అణువుల్లో ఈ బ్యాక్టీరియాలు, వైరస్ ఇలాంటివి వ్యాపిస్తాయి, ఆ అణువుల్ని డామేజ్ చేస్తాయి, ఆ అణువుల్ని నాశనం చేసేస్తాయి, అవి కుళ్లిపోతాయి, శరీరంలో అది బాగా ఎక్కువ అయితే, ఏదో ఒక అనర్థానికి దారి తీస్తుంది.

అలా ఏదో తేడా జరిగినప్పుడు డాక్టర్ గారి దగ్గరికి వెళ్తే ఏమంటారంటే నీకు ఇన్ఫెక్షన్, ఎయిడ్స్, క్యాన్సర్ ఇలాంటివి వచ్చాయి అంటారు. ఎందుకు వచ్చింది? అంటే, ఆ భాగంలో ఆత్మ శక్తి క్షీణించింది, ఎప్పుడు అయితే శరీరంలో ఏ భాగంలో ఆత్మశక్తి లేకపోయినా ఈ బ్యాక్టీరియా వైరస్ ఇవన్నీ కూడా వెంటనే క్షణాల్లో అటాక్ అయిపోతాయి.

మరి అప్పటిదాకా ఎందుకు అటాక్ చేయలేదు అంటే ఈ శక్తి కాపాడుతుంది, అణువణువుని కాపాడుతుంది, అంటే ఆత్మ మిమ్మల్ని ఇంతలా కాపాడుతుంది, అను క్షణము రక్షిస్తుంది, ఈ ఆత్మ యొక్క శక్తిని గుర్తు పెట్టుకోవాలని ఎవరికి అర్థం కాదు. ఇంతసేపు నేను నేను అంటారు. ఆ శక్తి రక్షించబట్టే నువ్వు ఉన్నావు, లేకపోతే నువ్వు అదృశ్యం అయపోతావు.

అందుకే మీరు చూడండి ఎవరైనా చనిపోయినప్పుడు మీరు గమనిస్తే,వారిలో ఆత్మ పూర్తిగా నిష్క్రమిస్తుంది. చనిపోయిన ఆ శవం లోపల బ్యాక్టీరియాలు, వైరస్‌లు అన్ని లోపల నిమిషాల్లో పెరిగిపోతూ ఉంటాయి. అందుకే పెద్దలు గబగబా తీసుకెళ్ళిపోండి అంటారు.

తీసుకెళ్ళకపోతే ఏమవుతుంది అంటే ఆ వైరస్‌లు అన్నీ పెరిగి పురుగులుగా తయారైపోయి ఆ పొట్ట ఉబ్బిపోతుంది. ఇంకా అలాగే ఉంచేస్తే పొట్ట పగిలిపోతుంది. పగిలి ఈ బ్యాక్టీరియా అన్నీ బయటకి వచ్చి గాలిలో కలిసిపోయి అందరినీ అటాక్ చేస్తాయి.

వాళ్ళకి మళ్ళీ రకరకాల రోగాలు వస్తాయి. అందుకే తీసుకెళ్ళి పోవాలంటారు. ఇంకా అది బయట విడిగా ఉంచినా కూడా ఆ బ్యాక్టీరియా వల్ల, వైరస్ వల్ల రకరకాల రోగాలు వస్తాయి. అందుకే కాల్చడమో, కప్పెట్టడమో చేస్తారు. కొన్ని మతాచారాల ప్రకారం కాలుస్తారు. కొన్ని మతాచారాల ప్రకారం కప్పెడతారు.

ఇదంతా ఎందుకు జరిగింది అంటే? ఆ శరీరంలో ఆత్మశక్తి లేకపోవడం వల్ల. జీవించి వున్నా ఏ భాగంలో ఆత్మ శక్తి లోపిస్తుందో అక్కడ అవి అటాక్ అవుతాయి. అవే క్యాన్సర్, ఎయిడ్స్ లాంటి రోగాలు.

అందుకే పత్రిగారు అనునిత్య ధ్యానం అంటారు. కారణం శరీరంలో ఆత్మ శక్తి పెంచుకోవడానికే. యమధర్మరాజు పరబ్రహ్మ గురించి పరమాత్మ గురించి బోధించాడు. ఇది అర్థం అయితే ఆత్మకి ఎంతో ప్రాముఖ్యం ఇస్తారు.

ఆత్మ ముందు దేహం చాలా అల్పాతి అల్పమైనది. అటువంటి దేహానికి ప్రాముఖ్యం ఇస్తున్నారు, కానీ అనంత శక్తివంతమైనటువంటి "ఆత్మ" కు అసలు విలువ ఇవ్వట్లేదు, పట్టించుకోవట్లేదు. కాని ఆత్మే అన్నిటికీ మూలం మరి అంత విలువైన ఆత్మ గురించి తెలుసుకోకపోతే ఆ జీవితం వ్యర్థం. భూమి మీదకి వచ్చింది సరదాగ కాదు ఆత్మలమైన మనము ఆత్మను పట్టించుకోకపోతే ఆత్మ హంతకులు అవుతాం.

నచికేతుడు ఏ పరబ్రహ్మ గురించి అడిగాడో ఆ పరబ్రహ్మ శరీరంలోని ప్రతి అణువులో వ్యాపించి ఉంది అని తెలుసుకోవాలి.

::11::

# పరబ్రహ్మ సర్వాన్ని స్వాధీనపరచుకున్నాడు

యమధర్మరాజు ఆత్మ గొప్పతనం, ఆ పరబ్రహ్మ యొక్క గొప్పతనం గురించి ఇంకా ఏం చెప్పాడంటే, **"ఏ స్వరూపం సర్వాన్ని స్వాధీన పరుచుకున్నదో సర్వభూతాంతరాత్మ అయినటువంటి ఏ పరమాత్మ ఏ మూలాన్ని అంటే ? అవ్యక్తాన్ని అనేక రీతులుగా చేస్తున్నాడో, అలాంటి హృదయాకాశంలో ఉండే ఆత్మను, ఏ ధీరులు ప్రత్యక్షంగా చూస్తున్నారో, అంటే సాక్షాత్కరించుకుంటారో, వాళ్ళకు శాశ్వత సుఖం కలుగుతుంది".**

దీని గురించి కొంచెం తెలుసుకుందాం. నచికేతుడు యమధర్మరాజు యొక్క ప్రలోభాలకు లోంగలేదు నాకు ఆత్మ సాక్షాత్కార మార్గం కావాలన్నాడు. చేసేది లేక యమధర్మరాజు పరబ్రహ్మ గురించి చెప్పడం మొదలుపెట్టాడు.

**"ఏ స్వరూపం సర్వాన్ని స్వాధీన పరుచుకున్నదో! సమస్తము తనలోకి తీసుకున్నదో! అదే పరబ్రహ్మ".** సమస్తము అంటే ఈ సృష్టిలో ఎన్నో రకాల జీవరాశులు ఉన్నాయి అంటే 84 లక్షల రకాలు అని పెద్దలు అంటారు. స్థావర జంగమాలు అంటూ ఉంటారు, అంటే ఎన్నో రకాల జాతులు ఉన్నాయి. వృక్షజాతి , ఖనిజ జాతి, క్రిమి కీటక జాతి, పక్షి జాతి, జలచరాలు, జంతు జాతి, మానవ జాతి ఉంది. దేవతలు, యక్షులు, కిన్నెరులు, కింపురుషులు, గంధర్వులు లాంటి జాతులు ఉన్నాయి, దివ్యజాతి దేవుళ్ళు ఉన్నారు, ఇలా ఎన్నో రకాలు ఉన్నారు. వీరందరిని ఆ స్వరూపం అంటే 'పరబ్రహ్మ'లోనే వీళ్లందరూ ఉన్నారు. వీళ్ళు బయట ఎక్కడో లేరు.

ఇంకా కళ్ళకు కనిపించే లోకాలు ఉన్నాయి, ఈ కళ్ళకు కనిపించని లోకాలు ఉన్నాయి. కనిపించని లోకాలు ఎన్నో రకాలు ఉన్నాయి. సూక్ష్మ లోకాలు, కారణ లోకాలు, మహా కారణ లోకాలు అని ఎన్నో ఉన్నాయి.

కనిపించే లోకాల్ని భౌతిక లోకాలు అంటారు, ఇవి కోటాను కోట్లు ఉన్నాయి, ఇవన్నీ కూడా ఆయనలోనే ఉన్నాయి.

ఇప్పుడు చూడండి మనమంతా ఎక్కడ జీవిస్తున్నాం అంటే ఈ భూమి మీద జీవిస్తున్నాం. ఎవరైనా నడుస్తూ ఈ భూమండలాన్ని చుట్టి రావాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుందో చెప్పలేము. అంత పెద్దది ఈ భూమి, కానీ ఆ పరబ్రహ్మ సృష్టిలో ఇంత గొప్ప భూమండలం ఒక నలుసు లాంటిదని గుర్తుపెట్టుకోండి. పరబ్రహ్మ యొక్క గొప్పతనం మీకు తెలియాలి అంటే, ఇలాంటి భూమండలాలు కోటాను కోట్లు ఉన్నాయని తెలుసుకోవాలి.

అంత గొప్ప భూమిలో ఎన్నో ఖండాలు, దేశాలు, రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు గ్రామాలు ఎన్ని ఉన్నాయి. ఇవన్నీ కలిపితే ఆయన చేసిన సృష్టిలో భూమి ఒక నలుసు లాంటిది. ఇలాంటి భౌతికమైన లోకాలు కోటాను కోట్లు ఉన్నాయి. కంటికి కనిపించే భూమే కాదు సూర్యుడు, చంద్రుడు, నవగ్రహాలు, నక్షత్రాలు ఇలాంటివి కోటాను కోట్లు ఉన్నాయి. ఇలాంటివి ఎన్నో కలిపితేనే ఓ విశ్వం. ఇలాంటి విశ్వాలు ఎన్నో ఉన్నాయి.

ఇవే కాదు కనిపించని సూక్ష్మ లోకాలు ఉన్నాయి, కారణ లోకాలు ఉన్నాయి, మహా కారణ లోకాలు ఉన్నాయి. ఎక్కడున్నాయి అంటే? ఆయనలోనే ఉన్నాయి. మరి వీటిలో ఎన్ని రకాల వాళ్ళు ఉన్నారు 84 లక్షల రకాలు ఉన్నారు. జీవులు, జీవరాసులు అవన్నీ ఎక్కడ ఉన్నాయి? ఆయనలోనే ఉన్నాయి. ఆయన సమస్తాన్ని తన ఆధీనంలో ఉంచుకున్నాడు, స్వాధీన పరుచుకున్నాడు.

మూర్ఖ మానవులు అంతటి గొప్పవాడిని వదిలేసి, ఒక చిన్న విగ్రహాన్ని ఆరాధిస్తున్నారు, అదే గొప్పది అనుకుంటున్నారు.

అందుకే నచికేతుడు నాకు ఆ పరబ్రహ్మ, ఆ పరమాత్మ, ఆ ఆత్మ గురించి బోధించమన్నాడు. ఆయనే సత్యమైన వాడు, శాశ్వత మైనవాడు, మార్పు లేనివాడు, ఎప్పుడూ ఉండేవాడు. ఆయన గురించే భోధించమన్నాడు.

పత్రి గారు కూడా మనకు అదే చెప్పారు. **"ఎందుకు నువ్వు చేసిన చిన్న బొమ్మను పట్టుకుంటావు? నిన్ను చేసిన ఆయననే పట్టుకో అంటారు".** ఆయన సర్వాన్ని స్వాధీన పరుచుకున్నాడు, ఆయనలోనే  సమస్తము ఉంది, అంతటి గొప్పవాడిని పట్టుకో అన్నారు. ఆ మార్గమే "శ్వాస మీద ధ్యాస"  అని బోధించారు. కాని ఇది ఎవరికీ అర్థం కావట్లేదు. ఆ బ్రహ్మాన్ని వదిలేసి అన్నీ పట్టుకుంటున్నారు, ఎంత విచిత్రమో! అందుచేత ఆత్మ సాక్షాత్కారం కోసం ప్రయత్నించే వాడి కంటే మించిన వాడు ఎవడూ లేడు అని తెలుసుకోవాలి. ఆ పనే మనం అంతా చేస్తున్నాం, అదే నచికేతుడు అడిగాడు.

ఏ స్వరూపం సర్వాన్ని స్వాధీన పరుచుకున్నదో! అన్న మాటలో ఎంత అర్థం ఉందో చూడండి తర్వాత యముడు ఇంకా ఏం చెప్పాడంటే, **"సర్వభూతాంతరాత్మ అయిన ఆయనే పరమాత్మ"** అని కూడా అన్నాడు.

విచిత్రం ఏమిటంటే **"అన్నీ ఆయనలోనే ఉన్నాయి, ఆయనే అన్నిటిలోనూ ఉన్నాడు",**  ఇది ఎంత విచిత్రమో ! చూడండి. **"ఆయనలో అందరూ ఉన్నారు, అందరిలో ఆయన ఉన్నాడు".** ఇది ఎక్కడైనా అర్థం అవుతుందా?  అందుకే **"సృష్టిలో నువ్వు ఉన్నావు, నీలో సృష్టి ఉంది"** అని పెద్దలు అంటారు.

అదే ఇక్కడ యమ ధర్మరాజు చెప్తున్నాడు. "ఆ పరమాత్మ సర్వాన్ని స్వాధీన పరుచుకున్నాడు",  'సర్వభూతాంతరాత్మ' అంటే సమస్త భూతాల అంతరంలో ఉన్నటువంటి  ఆత్మ. మరి అటువంటి పరమాత్మ ఏం చేస్తున్నాడు?

ఏ మూలాన్ని అంటే వీటన్నిటికీ మూలం అంటే సృష్టికే మూలం అయిన ఆయన నుంచే! ఆయనబట్టే! ఆయన వల్లే! అన్నీ వున్నాయి. ఇంకొకటి లేదు. అందుకే ఆయనకు ఆది, అంతాలు లేవు అంటారు, ఇంకా ఆయనకు పుట్టుక లేదు, చావు లేదు అంటారు. అందుకే ఆదిలో అంటే మొదట్లో ఉన్నది ఆయనే! అంటే అంతంలో అంటే సమస్త సృష్టి అంతం అయిపోయినా వుండేది

ఆయనే!

ఆయన ఈ సృష్టి చేసి ఎన్ని కోటాను కోట్ల సంవత్సరాలు అయిందో! ఎవరూ చెప్పలేరు, ఆయన గురించి ఎవరూ వర్ణించలేరు, ఎవరికి తెలియదు కూడా! పోనీలే ఆయనకి ఏమన్నా రూపం ఉందా? అంటే రూపం లేదు, కనిపిస్తాడా? అంటే కనిపించడు.

అటువంటి అవ్యక్తం నుంచే అంటే ఏమీ లేని దాంట్లో నుంచి ఇన్ని లోకాలు, ఇన్ని జీవులు, జీవరాశులు సృష్టింపబడ్డాయి. ఏమీ లేని అంటే శూన్యంలోంచి అంటే శూన్యాతి శూన్యం లోంచి కోటాను కోట్ల లోకాలు, కోటాను కోట్ల జీవరాశులు సృష్టి చేశాడు, అనేక రకాలుగా సృష్టించాడు.

యమధర్మరాజు ఆయన గొప్పతనాన్ని ఎంతలా వివరించాడో ఒక్కసారి ఆలోచించండి!

ఎవరి గురించి అయితే ప్రతిరోజు మనం ధ్యానిస్తున్నామో ! ఆయన గురించే యమధర్మరాజు నచికేతునికి బోధించాడు. అప్పుడు నచికేతుడికి యమధర్మరాజు బోధిస్తే ఇప్పుడు పత్రిగారు మనకు బోధించారు. ఏ మూలాన్ని అంటే అవ్యక్తాన్ని అనేక రీతులుగా వర్ణిస్తున్నాడో! అలాంటి హృదయాకాశంలో ఉండే ఆత్మను "శ్వాస మీద ధ్యాస" ధ్యానం ద్వారా మనమంతా ప్రతిరోజు ఆశ్రయిస్తున్నాము.

ప్రతి ఒక్కరిలో, ప్రతి ఒక్క జీవి శరీరాల్లోని హృదయాకాశంలో ఉన్నాడు. ఈ విషయం మనం మంత్ర పుష్పంలో చెప్పుకున్నాం. మంత్ర పుష్పంలో అంటే చాలామంది ఏమనుకుంటారంటే, పువ్వులు చేతితో పట్టుకొని, మంత్రాలు చదివిన తర్వాత పువ్వులు పళ్ళెంలో వేసి దండం పెట్టుకొని కోరికలు కోరుకోవడం అనుకుంటారు.

కాని మంత్ర పుష్పం కూడా ఆ పరబ్రహ్మ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ, అటువంటి పరబ్రహ్మను ధ్యానించాలి అని చెప్తుంది. మంత్ర పుష్పంలో

కానీ ఉపనిషత్తుల్లో కానీ, ఎక్కడ బోధించినా అదే బోధించబడింది ఆ పనే మనం చేస్తున్నాం.

ఈ విషయాలన్నీ సంస్కృతంలో ఉన్నాయి. అవి పండితులు లాంటి వాళ్ళకే అర్థం కాక ఓ బొమ్మ పెట్టి, ఓ ఫోటో పెట్టి పూజ చేయమంటారు, అదే బోధిస్తున్నారు కానీ మీరు చేయవలసింది అది కాదు అని పత్రిగారు మనందరికీ స్పష్టంగా చెప్పారు.

ఆ పరబ్రహ్మ... అవ్యక్తాన్ని అంటే శూన్యాన్ని వ్యక్తంగా మారుస్తున్నాడు, కనిపించని దాన్ని కనిపించే వాటిగా మారుస్తున్నాడు, ఎంత గొప్ప వాడో చూడండి. మీరు ఏదైనా ఒకటి సృష్టించాలంటే దానికి రా మెటీరియల్ ఉండాలి. ఒక కుర్చీయో, బల్లో, చేయాలంటే చెక్క కావాలి, ఒక బీరువా చేయాలంటే ఇనుము కావాలి, ఒక ఇల్లు కట్టాలంటే సిమెంట్, ఇసుక, ఇటికి కూడా కావాలి. ఏమీ లేకుండా ఏమి చేయలేరు. ఏదైనా ఉంటేనే ఏదైనా చేస్తారు, అంటే ఉన్న దాన్నే మారుస్తారు, మానవుడి యొక్క మేధా సంపత్తి అంతే .

కానీ ఆయన ఏమీ లేకపోయినా ఎన్నో సృష్టిస్తూ ఉంటాడు, సృష్టించాడు కూడా. ఒక్కసారి ఆయన సృష్టి గురించి ఆలోచించండి?ఎంత ఆశ్చర్యం వేస్తుంది? నేను "ఆశ్చర్యం – ఆశ్చర్యం" అనే ఒక పుస్తకం వ్రాశాను. ఈ పుస్తకం ఒకసారి చదవండి, పరబ్రహ్మ యొక్క గొప్పతనం మీకు అర్థం అవుతుంది. అంత గొప్పవాడిని ప్రతిరోజూ మనం ధ్యానిస్తున్నాం. ఆ పుస్తకాన్ని అర్థం చేసుకుంటే మనం ఎంత అదృష్టవంతులమో మీకు అర్థం అవుతుంది, మీకు అర్థం కాలేదు అంటే, ఆ పుస్తకం బోరు కొట్టింది అంటే ఆ పరబ్రహ్మ గురించి తెలుసుకోవడానికి ఇంకా చాలా కాలం పడతుంది.

యమధర్మరాజు అదే చెప్తున్నాడు .. అటువంటి పరబ్రహ్మ అంటే హృదయాకాశంలో ఉండేటు వంటి ఆత్మను ఏ ధీరులు, అంటే ధీరత్వం ఉన్నవాళ్ళు,అంటే ధైర్యవంతులు అంటే విగ్రహాన్ని వదలాలన్న, ఫోటోను

వదలాలన్న,  పూజలు మానాలన్నా ధీరత్వం ఉండాలి.

ఆ ధీరత్వం ఉన్నవాడు "శ్వాస మీద ధ్యాస" ధ్యానం ద్వారా ఆయన్ను ప్రత్యక్షంగా చూడగలుగుతాడు. పత్రీగారు చెప్పిన "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేస్తే మనమంతా ఏదో ఒక రోజు ఆయన్ని సాక్షాత్కరించుకుంటాం, అంటే "ఆత్మ సాక్షాత్కారం" పొందుతాం.

ఇది అర్థం కావడానికి ఒక ఉదాహరణ... ఓ కట్టెలు కొట్టేవాడు ఓ పెద్ద మొదలు ఉన్నటువంటి చెట్టుని కొడుతున్నాడు. కొడుతూ ఉంటే అది తెగుతుంది. అలా కొడుతూనే ఉన్నాడు, కొడుతూనే ఉన్నాడు చెట్టు సగం తెగిపోయింది. అయినా అలాగే ఉంది ఇంకా తెగ్గొడుతున్నాడు కానీ క్రింద పడలేదు. వాడు నా వల్ల కాదని వదిలేస్తే చెట్టు అలాగే ఉంటుంది. కానీ నిరుత్సాహ పడకుండా ఇంకా కొట్టాడు అనుకోండి ఇన్ని దెబ్బలు వేసినా కదలని చెట్టు, పడని చెట్టు  ఏదో ఒక దెబ్బకి టావ్ మని పడిపోతుంది. ఆ ఆఖరి దెబ్బ కొట్టలేదు అనుకోండి, ఆ చెట్టు అలాగే ఉంటుంది.

అలాగే మీరు కూడా ధ్యానంలో కూర్చోగా, కూర్చోగా, అలా  రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు కూడా కూర్చోవచ్చు, కాని ఏదో ఒక్క క్షణంలో ఆ సాక్షాత్కారం మీరు పొందవచ్చు. కానీ ఆ క్షణం ఏదో మీకు తెలియదు. నిరుత్సాహపడి మానేస్తే అంతవరకు కష్టపడింది వృధా అవుతుంది. అందుకే ధీరులు నిరాశ చెందరు, చేసే పనినుండి విరమించుకోరు, అలా చేస్తూనే ఉంటారు చివరికి సాధిస్తారు.

అందుకే యమధర్మరాజు ధీరులు అన్నారు. ఆయన ధీరులు అనే పదం ఎందుకు ఉపయోగించారో అర్థం చేసుకోవాలి. ధీరత్వం అంటే మాటలా?

అందుకే శిరిడీ బాబా శ్రద్ధ, సబూరి అన్నారు. శ్రద్ధ అంటే? ధ్యాన సాధనలో శ్రద్ధ అంటే నియమం తప్పక ప్రతిరోజు చేస్తూ వుండాలి. సబూరి

అంటే? ఓర్చుకునే గుణం, కళ్ళు తెరవాలని అనిపిస్తుంది. కూర్చోలేరు అయినా సరే ఓపిక పట్టు. కళ్ళు తెరవకు, చేస్తూనే ఉండు. అంతేకాదు పట్టు వదలకూడదు, ప్రలోభాలకు లొంగకూడదు, ఆటంకాలకు వెరవకూడదు. నువ్వు ఆత్మ సాక్షాత్కార ప్రయత్నం చేస్తూ ఉంటే, నీవు అది పొందే లోపులో ఎన్నో పరీక్షలు వుంటాయి? అయినా మానకూడదు. అలా ఎన్నో ఆటంకాలు వస్తాయి, ఎన్నో పరీక్షలు ఉంటాయి, ఎన్నో అడ్డంకులు వస్తాయి. ఏ పరీక్షలు లేకుండా ఆయన సాక్షాత్కారం ఎలా లభిస్తుంది నీకు?

ధ్యానంలో కూడా సంసార పరంగా, ఆర్థిక పరంగా, కుటుంబ పరంగా ఇరుగు పొరుగు వారి పరంగా ఎన్నో వస్తాయి, రానివ్వండి, మీ పని వదలకూడదు, మీ ప్రయత్నం మానకూడదు ధీరులుగా ఉండాలి. అప్పుడు అనుకోకుండా ఏదో ఒక క్షణంలో మీరు సాక్షాత్కారం పొందగలుగుతారు, ఆ పరబ్రహ్మను సాక్షాత్కరించుకుంటారు. యమధర్మరాజు అలాంటి వారికి శాశ్వత సుఖం కలుగుతుంది అన్నారు. శాశ్వత సుఖం అంటే శాశ్వతంగా దుఃఖం లోనుంచి బయట పడడం, అదే యమధర్మరాజు నచికేతుడుకి చెప్పాడు.

::12::

# యమధర్మరాజు చెప్పిందే భగవద్గీతలో కూడా చెప్పబడింది

యమధర్మరాజు “ఏ స్వరూపం సర్వాన్ని స్వాధీన పరుచుకున్నదో అన్నాడు”. ఈ విషయమే భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు చెప్పడం జరిగింది.

**శ్లో॥ ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్ ।**
**మమ దేహే గుడాకేశ యచ్చాన్య ద్ద్రష్టుమిచ్ఛసి ॥ (భ.గీ.11-7)**

తా :- అంటే ఓ అర్జునా! ఈ సమస్త చరాచర ప్రపంచమును ఇంకను దేనిని చూడ తలంచుచున్నావో, దానిని ఈ నా శరీరమునందు ఒక్కచోట ఉన్నదానినిగా ఇప్పుడు చూడుము అన్నాడు.

అంటే దీని అర్థం సమస్త చర, అచర అంటే చరించేది, చరించనిది అంతా కూడా నా శరీరంలో ఉన్నాయి అని ఆయన విశ్వరూపం చూపించాడు. నువ్వు నన్ను ఏదో అనుకుంటున్నావు నా అసలు స్వరూపం చూడు, నీకు బాహ్యంగా కనిపించేది కాదు అని ఆయన విశ్వరూపం చూపించాడు. ఆ ఒక్క మాటలో ఎంత అర్థం ఉందండి యమధర్మరాజు చెప్పింది మనం తేలిగ్గా వదిలేస్తున్నాం.

అక్కడ ఏ స్వరూపం సర్వాన్ని స్వాధీన పరుచుకున్నదో, సమస్తము తనలో ఇముడుచ్చుకున్నదో అంటే అర్థం చేసుకోవడం అంత తేలికా?

84 లక్షల రకాల జీవరాసులు, ఖనిజాల నుంచి మానవుల దాకా ఎన్ని రూపాలు, ఒక్కొక్క రూపంలో ఎన్ని కోటాను కోట్ల జీవరాశులు, సముద్రాలు, కొండలు, పర్వతాలు, నదులు ఎన్ని ఉన్నాయో అన్నీ ఆయనలో ఉన్నాయి. ఇలాంటి లోకాలు కోటాను కోట్లు ఉన్నాయి, అవి ఆయనలోనే

ఉన్నాయి. అయితే ఆయన ఎంత గొప్పవాడు అన్నది తెలుస్తుంది. ఇది తెలుసుకుంటే! మీరు ధ్యానం వదలరు.

అందుచేత తెలుసుకోండి. అంత గొప్పవాడిని పట్టుకుంటేనే మీరు అంత గొప్పవాళ్ళ అవుతారు. అందుకే అంటారు సద్గురువును పట్టుకుంటే మోక్షమే పొందుతారు, బాధ గురువును పట్టుకుంటే దుఃఖం పొందుతారు అని. కారణం సద్గురువు సత్యాన్ని చెప్తాడు, సరైన మార్గాన్ని చూపిస్తాడు. కష్టమైనా నీ చేత చేయిస్తాడు, చివరికి మోక్షాన్ని పొందే అవకాశం కల్పిస్తాడు.

ఆ పరబ్రహ్మ యొక్క గొప్పతనాన్ని మంత్ర పుష్పంలో చెప్పబడింది. అది చదివితే మీరు చేస్తున్న "శ్వాస మీద ధ్యాస" అన్నది ఎంత గొప్పదో? తెలుస్తుంది.

శ్రీకృష్ణ భగవానుడు ఇంకా

**శ్లో॥ మయా తతమిదం సర్వం జగ దవ్యక్తమూర్తినా ।**
**మత్ స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః ॥ (భ.గీ.9-4)**

తా:- నేను నా అవ్యక్త రూపంలో ఈ జగత్తు అంతా వ్యాపించి ఉన్నాను, సమస్త ప్రాణి కోట్లు నా యందు ఉన్నవి, నాకు అవి ఆధారములు కావు. యమధర్మరాజు చెప్పిన మాటని శ్రీ కృష్ణ భగవానుడు ఎంత వివరంగా చెప్పాడు.

ఏ స్వరూపం సర్వాన్ని స్వాధీన పరుచుకున్నదో! అంటే సమస్తము తనలో ఇముడుచుకున్నదని తెలుసుకోవాలి. ఆయన ఇంకా ఏం చెప్పాడంటే సర్వభూతాంతరాత్మ అయిన పరమాత్మ, అంటే అన్ని భూతాల్లో ఆయనే ఉన్నాడు. ఏ మూలాన్ని అంటే అవ్యక్తాన్ని, కనిపించని దాన్ని అనేక రీతులుగా చేస్తున్నాడో! అంటే సృష్టిస్తున్నాడని తెలుసుకోవాలి.

**శ్లో॥ పశ్య మే పార్థ రూపాణి శతశోథ సహస్రశః ।**
**నానా విధాని దివ్యాని నానా వర్ణాకృతినిచ ॥ (భ. గీ. 11- 5)**

తా:- ఓ అర్జునా !అనేక విధాలుగా ఉన్నవి, అలౌకికమైన వివిధ వర్ణములు, ఆకారములు కలవి,అసంఖ్యాకములుగా వర్తించునవి నగు నా యొక్క రూపాలను కాంచుము అంటే చూడుము అన్నారు.

అంటే ఆ పరబ్రహ్మ అవ్యక్తంలోనుంచి ఇన్ని రకాలుగా సృష్టి చేశాడు. ఇదే భగవద్గీతలో చెప్తున్నాడు, అనేక విధాలుగా ఉన్నవి, అలౌకికమైన వివిధ వర్ణాలు గలవి, ఆకారములు కలవి,అసంఖ్యాకములుగా వర్తించినవి, అంటే ఒకదాని ప్రవర్తన ఇంకొక దానికి సంబంధం లేదు.

మాంసాహార, శాకాహార జంతువులు, పాకేవి, నీళ్లల్లో తిరిగేవి, కలుగులో ఉండేవి, ఒక రకమా చీమలు, దోమలు, ఏనుగులు, ఒంట్లు, జిరాఫీలు,కొమోడోలు, ఇవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయి? అంటే ఆయనలో నుంచే ఆయన అంటే ఎవరు? అవ్యక్తం. ఒక రకంగా చెప్పాలంటే? ఆకాశం కంటే శూన్యాతి శూన్యమని చెప్పుకోవచ్చు.

ఇంకా శ్రీకృష్ణ భగవానుడు ఏమని చెప్పారంటే

**శ్లో॥ అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవాచార్జున ।**
**విష్టభ్యాహ మిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్॥ (భ.గీ.10-42)**

తా:- ఓ అర్జునా! ఇప్పటిదాకా వివరించిన విస్తారమైన ఈ జ్ఞానముచే నీకు ఏం ప్రయోజనం? ఈ జగత్తంతా నేనే వ్యాపించి ఉన్నానని తెలుసుకో! అన్నాడు. ఈ సృష్టి అంతా నేనే ఉన్నాను, నేను లేనిది ఎక్కడ? అని చెప్పారు.

అర్జునుని చూడమన్నాడు, అంత గొప్పవాని యొక్క స్వరూపం అర్జునుడు ఈ కళ్ళతో చూడగలడా? ఆయనకి ఏమీ కనిపించలేదు అంత అఖండమైన తేజస్సులో ఇంకేం కనిపిస్తుంది. ఆయన కోటి సూర్యుల కాంతి కలవాడు, ఒక సూర్యుని ఐదు నిమిషాలు చూస్తేనే మీకు ఏమీ కనబడదు, కళ్ళు గుడ్డిగా అయిపోతాయి.

అలాంటిది కోటి సూర్యుల కాంతి గల ఆ పరబ్రహ్మ యొక్క

విశ్వరూపం ఎదురుగుండా చూపిస్తున్నా అర్జునుడు ఆయన్ని ఈ కళ్ళతో ఏం చూస్తాడు.

అప్పుడు శ్రీకృష్ణ భగవానుడు స్పష్టంగా చెప్పాడు.

**శ్లో॥ న తు మాం శక్యసే ద్రష్టు మనేనైవ స్వచక్షుషా ।**
**దివ్యం దాదామి తే చక్షుః పశ్య మే యోగ మైశ్వరమ్ (భ.గీ.11-8)**

తా :- ఈ నీ మాంసమయ నేత్రములతో అంటే నీ భౌతికమైన కళ్ళతో నీవు నా విశ్వరూపాన్ని చూడలేవు అంటే నా అసలు స్వరూపాన్ని నువ్వు చూడలేవు. అందుచేత దివ్యమైన జ్ఞాన నేత్రాన్ని నీకు ప్రసాదించు చున్నాను, దానితో ఈశ్వర సంబంధమైన నా యోగ మహిమను చూడు అని చెప్పాడు.

ఈ కళ్ళతో కృష్ణుడు బొమ్మలు, శివుడు బొమ్మలు చూస్తారు, ఫోటోలు చూస్తారు, కాని ఆయన అసలు స్వరూపాన్ని ఎవరూ చూడలేరు.

అందుకే పత్రి గారు జ్ఞాన నేత్రం సంపాదించుకుంటే ఆత్మ సాక్షాత్కారం, ఆ పరబ్రహ్మ సాక్షాత్కారం మీరు పొందగలుగుతారు అని చెప్పారు కానీ అది అంత తేలిక కాదు.

అది "శ్వాస మీద ధ్యాస" ఉంచి ధ్యానం చేసే యోగులకే సాధ్యం, మీరు కూడా పట్టుదలగా ఆ జ్ఞాన నేత్రం సంపాదించి ఆయన్ని చూడగలిగితే ఆశ్చర్యపోతారు. ఏమండీ ఒక్కసారి ఆలోచించండి ఈ కళ్ళతో చూసేవన్నీ చచ్చులు, పుచ్చులు. కానీ వీటినే మీరు గొప్పవి అనుకుంటారు.

కానీ జ్ఞాన నేత్రంతో ఎంత గొప్పవి చూడ గలుగుతారో! వీక్షించ గలుగుతారో! ఆలోచించండి. అందుకే ఆ స్థితికి చేరుకున్న వాళ్ళు, ఆత్మ సాక్షాత్కార స్థితి పొందిన వాళ్ళు బయటికి రారు. ఆ ఆనందం వర్ణనాతీతం, ఆనిర్వచనీయం, బయటకు రమ్మన్నా రారు.

అలాంటి స్థితినే సమాధి స్థితి అంటారు. సమస్తము తెలుస్తాయి

అక్కడ అన్ని క్లియర్ అయిపోతాయి, డైరెక్ట్ గా నువ్వే చూస్తూ ఉంటావు, తెలియంది అంటూ ఏది వుండదు.

అందుకే శ్రీకృష్ణ భగవానుడు

**శ్లో॥ ఆశ్చర్యవ త్పశ్యతి కశ్చి దేనం ఆశ్చర్యవ ద్వదతి తథైవ చాన్యః ।**
**ఆశ్చర్యవచ్చైనమన్యః శృణోతి శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ ॥**
**(భ.గీ. 2-29)**

తా :- యోగి ధ్యానంలో ఆత్మను అంటే పరబ్రహ్మను, ఇంకా సృష్టిలోని వింతలు ఆశ్చర్యంతో చూస్తూ ఉంటాడు. అలాగే ఇంకొకడు వాటిని ఆశ్చర్యంతో చెప్తూ ఉంటాడు. బయటికి వచ్చినవాడు దాన్ని చాలా ఆశ్చర్యంగా చెప్తూ ఉంటాడు అన్నారు.

పత్రిగారు చెప్తూ ఉంటే వినే మనకు ఆశ్చర్యం అని అనిపిస్తుంది. కొంతమంది విన్నా తెలుసుకోలేరు, నమ్మరు.

అటువంటి ఆత్మను అంటే పరబ్రహ్మను ఏ ధీరులు ప్రత్యక్షంగా చూస్తున్నారో, సాక్షాత్కరించుకుంటారో! వాళ్ళకి శాశ్వత సుఖం కలుగుతుంది. అంటే దుఃఖం శాశ్వతంగా తొలిగిపోతుంది అని యమధర్మరాజు నచికేతునికి చెప్పడం జరిగింది.

::13::

# ఆత్మ ఎవరో కాదు నేనే!

యమధర్మరాజు ఇంకా ఏం చెప్పాడంటే, **"ఓ నచికేతా! జనన మరణాలు లేని, అంటే జన్మాది వికారాలు లేని ఆత్మస్థితి పొందాలి అన్నారు".**

ఈ వికారాలు ఆరు: 1.పుడుతుంది, 2.వృద్ధి చెందుతుంది, 3.పరిణితి చెందుతుంది, 4. క్షీణిస్తుంది, 5.వ్యాధికి గురవుతుంది, 6. నాశనం అవుతుంది.

ఇలాంటి ఆరు వికారాలు లేని ఆత్మ దేహాలు నశించినంత మాత్రాన నశించదు అని చెప్పాడు.

యమధర్మరాజు ఇంకా ఆత్మ గురించి ఆత్మ యొక్క గొప్పతనం గురించి వివరించాడు. సృష్టిలో 84 లక్షల రకాల జీవులు ఉన్నాయి వాటన్నిటికీ ఈ వికారాలు ఉన్నాయి. జన్మిస్తాయి అంటే పుడతాయి, వృద్ధి చెందుతాయి అంటే ఎదుగుతూ ఉంటాయి, పరిణితి చెందుతాయి అంటే మార్పు చెందుతూ ఉంటాయి, క్షీణిస్తాయి అంటే మెల్లి మెల్లిగా కృశి స్తాయి, వ్యాధిగ్రస్తం అవుతాయి, చివరకి నాశనం అవుతాయి అంటే అదృశ్యం అవుతాయి.

అందుచేత ఏవి అదృశ్యమౌతాయో తెలుసుకుందాం?

మానవ రూపాలు లాగే ఎన్నో రూపాలు ఎన్నో జాతులకు ఉన్నాయి, వాటన్నిటికీ అదే పరిస్థితి అని చెప్పాడు ఆయన.

కాని ఆత్మకి "జననం లేదు, మరణం లేదు," "పుట్టక లేదు, చావు లేదు." ఆత్మ దేహాలు నశించినంత మాత్రాన నశించదు అని చెప్పాడు. అందుచేత ఆత్మ ఎంత గొప్పదో తెలుసుకోండి.

ఏ ఆత్మ సాక్షాత్కారం కోసం మానవులు తహతహలాడతారో ప్రయత్నిస్తారో, కృషి చేస్తారో, కష్టపడతారో, చివరకు ఆ ఆత్మ ఎవరో కాదు

నేనే అన్న సంగతి తెలుసుకో గలుగుతారు, ఆశ్చర్యపోతారు.

ఆత్మ సాక్షాత్కారం అంటే ? ఈ కళ్ళతో చూసేది కాదు, ఆ ఆత్మను అనుభవం పొందాలి. ఆ ఆత్మ ఎవరో కాదు నేనే అన్న అనుభవం అప్పుడు కలుగుతుంది. ఇంతకీ నేను ప్రయత్నం చేసేది నన్ను నేను తెలుసుకోవడానికా? మరి ఆశ్చర్యం కాక మరేమిటి? ఎవరిని అయితే గొప్పవాడు అనుకున్నారో అది నేనే అన్నది అవగతం అవుతుంది, అనుభవంలోకి వస్తుంది. అంతేకాదు ఈ జీవుడే దేవుడు అని తెలుసుకుంటాడు. దీనినే "జీవ, బ్రహ్మైక్యం" అంటారు. అంటే "నేను వేరు, దేవుడు వేరు అన్న స్థితి నుంచి ఆ బ్రహ్మే నేను" అని తెలుసుకోవడమే "జీవ బ్రహ్మైక్యం". దానినే ఆత్మ సాక్షాత్కారం, ఆత్మానుభవం అంటారు. ఆ ప్రయత్నమే ఇప్పుడు మనమంతా చేస్తున్నాం.

దానికి అనుగుణమైన "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేస్తున్నాం. చివరికి ఏదో ఒక రోజు మనకి తెలియకుండానే ఆ అనుభూతి పొందుతాం. అప్పుడు మనకే ఆశ్చర్యం వేస్తుంది. ఏంటి దేవుడు వేరే లేడా! వేరే ఉన్నాడని ఇన్నాళ్ళు పూజ చేశాను, భజనలు చేశాను, స్తోత్రాలు చదివాను. ఇన్నాళ్ళు కూడా నేను అడుగుతున్నవన్నీ, నేను కోరేవన్నీ నన్నే అడుగుతున్నానా అని ఆశ్చర్యపోతారు, నవ్వుకుంటారు. అందుకే యోగి వేమన

**పూజ చేయ చేయ పూజారి తానాయె**
**పూజ వస్తు వెన్న భువిని తానె!**
**యాడ పూజ సేయు। నెల్ల దిక్కుల తానె!**
**తానే నేను నేనే తాను, వేమ॥** అన్నారు.

తా:- నువ్వు అలా పూజలు చేస్తూ ఉంటే ఓ పూజారిగా తయారవుతావు. ఎక్కడని పూజ చేస్తావు? నువ్వు పూజించే ఆ వస్తువు ఏదో కాదు నువ్వే, "ఆయనే నువ్వు- నువ్వే ఆయన" అని చెప్పాడు వేమన యోగి.

ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం, దండాలు పెడతారు,

సంకల్పాలు పెడతారు, కోరికలు కోరతారు, రక్షించు తండ్రి, కాపాడు తండ్రి అంటారు. చివరికి అలా రక్షించమనే తానే దేవుడు అని తెలుస్తుంది.

అందుకే "దేవుడా! దేవుడా ! అని దేవుళ్ళాడే వాడే దేవుడు" అంటారు పత్రీజీ. పూజ చేసే పూజారే దేవుడు అని పత్రీజీ అంటారు. అందుచేత పూజ కాదు చేయవలసింది ధ్యానం అంటారు. ధ్యానం చేస్తే ఆ దేవుడు నువ్వే అని తెలుస్తుంది అంటారు.

నువ్వే వాడు అయితే! ఎక్కడి నుంచి వస్తాడు? అందుచేత "నిన్ను నువ్వే ఉద్ధరించుకోవాలి" అంటారు పత్రీజీ. పత్రి గారు చెప్పేదాన్నే బుద్ధుడు "అప్పో దీపో భవ"అని చెప్పాడు. కానీ ఎవరికీ అర్థం కావట్లేదు. శ్రీ కృష్ణుడు కూడా " ఉద్ధరేదాత్మనాత్మానాం" అన్నారు.

అందుచేత పత్రి గారు చెప్పినట్టు ఈ "శ్వాస మీద ధ్యాస" ఉంచి ధ్యానం చేస్తే ఈ సత్యం తెలుసుకుంటారు, అంతటి గొప్ప ఆత్మ నువ్వే అన్న సంగతి తెలుసుకుంటారు, నీకు చావు లేదు అన్న సంగతి తెలుస్తుంది.

అదే చెప్తున్నాడు యమధర్మరాజు ఈ దేహాలు నశించినంత మాత్రాన ఆత్మ నశించదు అన్నాడు.

భగవద్గీతలో కూడా

**శ్లో॥ నజాయితే మ్రియతే వా కదాచిత్ నాయం భూత్వా భవితా వా న భూయః।**
**అజో నిత్య శాశ్వతో యం పురాణో న హన్యతే హన్యమానే శరీరే ॥**
**(భ.గీ.2-20)**

తా:- ఈ ఆత్మ అంటే బ్రహ్మం అంటే సత్యం ఎప్పుడూ పుట్టడం లేదు, చావడం లేదు. పుట్టి మళ్లీ కొత్తగా ఉండేది కాదు. కారణం ఇది జన్మలేనిది, నిత్యమైనది, సనాతనమైనది, పురాతనమైనది. శరీరం చంపబడినా, ఆత్మ అన్నది చంపబడదు.

అంటే ఆత్మ పుట్టడం లేదు, చావడం లేదు. కొత్త జన్మ అంటే కొత్త ఆత్మ రావట్లేదు, ఆ ఆత్మే ఇంకో శరీరం ధరించి వస్తుంది. తెలుసుకో, ఈ

దేహం ఆత్మైన నువ్వు తొడుక్కున్న ఒక షర్టు.

అదే శ్రీకృష్ణ భగవానుడు చెప్పాడు:

శ్లో: **వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి ।**
**తథా శరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ॥**

**(భ.గీ 2-22 )**

తా: మానవుడు చిరిగిపోయిన పాత బట్టలు వదలి కొత్తబట్టలు ఎలా దరిస్తున్నాడో! అలాగే ఆత్మ ముసలిదైపోయిన పాత శరీరాన్ని వదలి కొత్త శరీరాన్ని ధరిస్తుంది.

ఈ శ్లోకం అర్థం ఆయితే ఆత్మహత్యలు ఎవ్వరు చేసుకోరు. పూర్తి అజ్ఞానంలో ఉన్నవాడే ఆత్మహత్యలు చేసుకుంటాడు.

కష్టాలు అన్నవి చేసిన కర్మలను బట్టి వస్తాయి. నువ్వు శరీరం మారుస్తానంటే ఎగ్గొట్టడానికి కుదరదు. అందుచేత చేసే కర్మలు జాగ్రత్తగా చెయ్యాలి.

కర్మలు మానేయమంటే నువ్వు ఏం మానలేవు, నీ తరం కాదు. నువ్వు చేసే కర్మలు నీ గుణాన్ని బట్టి ఆధారపడి వుంటుంది. అందుచేత గుణం మార్చుకో, బుద్ధి వికసింప చేసుకో, నీ బుద్ధి వికసిస్తే కష్టాలు వచ్చే కర్మలు చేయవు. అప్పుడు కష్టాలు రమ్మన్నా రావు.

అందుకే భీమవరం రావాలి, పట్టుదలగా సాధన చేయాలి, బుద్ధి వికసింప చేసుకోవాలి అంటాను. అప్పుడు మీ ప్రవర్తనలో విపరీతమైన మార్పు వస్తుంది, తప్పులు చేయమన్నా చేయరు. మనసు శుద్ధి అయినప్పుడు అంతరాత్మ నుంచి మీకు ధర్మాలు తెలుస్తాయి. అందుచేత ముందు బుద్ధి సంపాదించాలి, తర్వాత జ్ఞానం, తర్వాత ఆత్మ సాక్షాత్కారం.

అందుచేత ఈ శరీరాన్ని ఒక వస్త్రంతో పోల్చారు. ఆత్మ ధరించిన ఒక వస్త్రం లాంటిదే ఈ శరీరం అని చెప్పారు శ్రీకృష్ణుల వారు. అంతేకాదు

ఆత్మ ఇంకా ఎంత గొప్పదో చెప్పారు. శరీరాన్ని నాశనం చేయొచ్చు, కాని ఆత్మను ఎవరు ఏమి చేయలేరు అన్నారు ఆయన.

**శ్లో॥ నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః ।**
**న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః ॥ (భ.గీ.2-23)**

తా: ఆత్మను శస్త్రములు చేధించలేవు, అగ్ని దహించలేదు, నీరు తడుపలేదు, వాయువు అర్పివేయనూ లేదు అని చెప్పి చెప్పారు శ్రీకృష్ణుల వారు. అంత గొప్పది ఆత్మ అన్నారు. ఆత్మయిన మిమ్మల్ని ఎవడు ఏం చేయలేడు.

వాడు చంపేస్తాను అంటున్నాడుండి అని భయపడతారు. వాడు ఎక్కడ నిన్ను చంపగలడు? నీకు అసలు చావు ఉంటేగా? కొండ మీద నుంచి క్రింద పడ్డా పైన ఏరోప్లేన్ నుంచి క్రింద పడ్డా నీకేమి అవ్వదు.

కత్తితో పొడిచేస్తాను అంటాడు, కత్తులు నిన్ను ఏం చేయలేవు. మంటలో వేసేస్తాను అంటాడు. అవి ఏమి చేయలేవు.

మీరు భక్త ప్రహ్లాద సినిమా చూడండి మీకు అర్థమవుతుంది. ఆ హిరణ్య కశిపుడు ప్రహ్లాదుని నాశనం చేద్దాం అనుకున్నాడు. పాములతో కరిపించాడు, అగ్నిలో వేయించాడు, సముద్రంలో పడేశాడు, మంటలో పడేశాడు, కత్తులతో నరికించాడు, ఏం చేసినా ప్రహ్లాదుడు అలాగే ఉన్నాడు.

దీని అర్థం ఎవరికి చావు లేదు, అది ప్రహ్లాదుడు తెలుసుకున్నాడు అందుకే నిశ్చింతగా ఉన్నాడు. ఇదే చెప్తున్నాడు యమధర్మరాజు ఓ నచికేతా "జనన మరణాలు లేని" అంటే జన్మాది వికారాలు లేని 'ఆత్మ' దేహం నశించినా నశించదు, ఆత్మ అంత గొప్పది. అంటే అటువంటి దేహాలు ఆ పరబ్రహ్మ యొక్క సృష్టి, ఆ పరబ్రహ్మ నుంచి ఉద్భవించాయి, ఆయన నుంచి వచ్చాయి.

ఈ ఉపనిషత్తులో ఏం చెప్పబడ్డాయో అదే భగవద్గీతలో కూడా ఉంది, ఉపనిషత్తుల సారం అంతా భగవద్గీతలో ఉంది. భగవద్గీత మీకు బాగా అర్థమవుతే సమస్తము అర్థమైనట్టే అందుకే భగవద్గీత చదవండి అంటారు.

::14::

# పరమపదాన్ని పొందాలంటే?

యమ ధర్మరాజు బోధించిన విషయాన్ని తెలుసుకుందాం.

**"మనోనిగ్రహం లేని మానవుడు పరిశుద్ధత లేనివాడై అక్షర స్వరూప ఆత్మను పొందక, సంసారాన్ని పొందుతున్నాడు."**

**"జ్ఞానం కలవాడు, మనోనిగ్రహం కలవాడు సదా పరిశుద్ధుడైన మానవుడు తిరిగి పుట్టుకలేని పరమ పదాన్ని పొందుతున్నాడు."**

మనోనిగ్రహం లేని మానవుడు అంటే మనసు చంచలంగా ఉన్నవాడు, ఓ రకంగా చెప్పాలంటే ధ్యానం చేయని వాడు, మనసును అదుపులో పెట్టుకోని వాడు అంటే వాడికి రకరకాలుగా మనసు పరిగెడుతూ ఉంటుంది అని అర్థం.

అటువంటి వాడికి మనస్సు శుద్ధత ఉండదు. అటువంటివాడు అక్షర స్వరూప ఆత్మను అంటే నశింపులేని ఆత్మను అంటే బ్రహ్మను పొందలేక సంసారాన్ని పొందుతున్నాడు అంటే చావు పుట్టుకల జీవితాన్ని పొందుతున్నాడు అని యమధర్మరాజు చెపుతున్నాడు. అటువంటి జీవితం ఎప్పుడూ దుఃఖంతోటే ఉంటుంది.

మరి అటువంటి స్థితిని అధిగమించాలంటే? జ్ఞానం సంపాదించు కోవాలి, మనోనిగ్రహం కలిగి ఉండాలి. దానికి మీరు ధ్యానం ఎంత తీవ్రంగా చేస్తే మీ మనసు నిగ్రహంలో ఉంటుంది, ముందు అది సాధించాలి.

మనసు నిశ్చలమవుతే వాడు మనసును నిగ్రహించినట్టే లెక్క. అటువంటివారు కళ్ళు మూసుకోగానే ఐదు, 10 నిమిషాల్లో ఆలోచనలు ఆగిపోతాయి. వారికి మనోనిగ్రహం ఉన్నట్టే లెక్క. ఆ స్థితి భీమవరం రావడం వల్ల చాలా తొందరగా వస్తుంది, వారు బాగా కూర్చోగలుగుతారు, మనోనిగ్రహం

పొందినవారు అవుతారు, ఇది చాలా ముఖ్యం.

యమధర్మరాజు చెప్పినటువంటి మనో నిగ్రహం అంటే మనసు ఏదీ గ్రహించకపోవడం, ఆ స్థితి"శ్వాస మీద ధ్యాస" ఉంచిన వాళ్ళకే సాధ్యం. అలాంటి నిగ్రహ స్థితి పొందిన మానవుడు పరిశుద్ధత కలవాడు అవుతాడు.

ధ్యానంలో మొదట "చంచల స్థితి నుంచి నిశ్చల స్థితికి వస్తారు". నిశ్చల స్థితే అంటే ఏది గ్రహించని స్థితి. అలా ఉంచగా ఉంచగా మెల్లి మెల్లిగా మనసు నిర్మలం అవుతుంది అంటే శుద్ధ మవుతుంది, మంచిగా మారుతుంది, బుద్ధి బాగా వికసిస్తుంది అని చెప్పుకున్నాం.

యమధర్మరాజు కూడా మనోనిగ్రహం లేని మానవుడు, మనసు చంచలంగా ఉండి, శుద్ధత సాధించలేడు అన్నారు.

కానీ ఆ నిగ్రహం కలిగిన వాడు మనసును శుద్ధ పరుచుకుంటాడు, నెలలు తరబడి, సంవత్సరాలు తరబడి అలా కూర్చుంటే! మనస్సు శుద్ధము, పరి శుద్ధము, మహా పరిశుద్ధ స్థాయికి వెళ్ళిపోతారు.

మనసు శుద్ధి కాకపోతే, బుద్ధి వికసించదు, జ్ఞానం రాదు, చివరకు ఆత్మను అనుభూతి చెందలేడు, ఆత్మ సాక్షాత్కారం పొందలేడు. అక్షర స్వరూప ఆత్మను పొందలేడు అని చెప్తున్నాడు. "అక్షర అంటే నశింపు లేని క్షర అంటే నశించి పోయే". అక్షర స్వరూప మైనటువంటి ఆత్మను, అంటే నాశనము లేని ఆత్మను పొందలేక మళ్ళీ సంసారంలోకి వస్తాడు.

యమధర్మరాజు ఏదైతే బోధించాడో అది మనమంతా సాధించే ప్రయత్నం చేస్తున్నాము, మనసును నిగ్రహిస్తున్నాం, తర్వాత మనసును శుద్ధపరుచు కుంటున్నాం.

ఫస్ట్ స్టేజ్ లో మనసు నిశ్చలం అవుతుంది, సెకండ్‌స్టేజ్‌లో నిశ్చలమైన మనసు నిర్మలం అవుతుంది, థర్డ్ స్టేజ్‌లో నిర్మలమైన మనసు శూన్యం అవుతుంది. మనసు ఎప్పుడైతే శూన్యం అవుతూ ఉంటుందో అప్పుడు జ్ఞానం

ఉదయిస్తుంది అని చెప్పుకున్నాం.

యమధర్మరాజు ఈ జ్ఞానం కలవాడికి మనోనిగ్రహం ఉంటుంది, మనసు పరిశుద్ధమై ఉంటుంది, అటువంటి వాడు తిరిగి పుట్టుకలేని **'పరమపదాన్ని'** పొందుతున్నాడు అన్నారు. వాడికి అదే ఆఖరి జన్మ .

ఆ జ్ఞానం పొందడం అంటేనే ఆ సాక్షాత్కారం పొందడం. ఎంత స్పష్టంగా చెప్పాడో ఒక్కసారి గుర్తుపెట్టుకోండి, ఆయన ఊరికే ఒక వాక్యంలో చెప్పాడు, కానీ, ఎంత కష్టపడాలి.

మనసును అదుపు చేయడం అంటే సామాన్యమైన విషయం కాదు. ముందు అదుపు చెయ్యాలి, తర్వాత దాన్ని శుద్ధి చేయాలి అంటే దాని యొక్క ప్రభావం తగ్గించాలి. ఆ తర్వాత దాన్ని శూన్యం చేయాలి, అంటే దాని ఉనికే లేకుండా చేయాలి, అటువంటి వాడు జ్ఞాన వంతుడు.

మానవుడు అంటే మూడు. శరీరము, మనసు, ఆత్మ.

ఆత్మ సాక్షాత్కారం కావాలి అంటే మొదట కళ్ళు మూస్తారు, అప్పుడు శరీరం ఉండదు. అంటే మీరు శరీరం లోపల ఉంటారు. శరీరం లోపల ఉన్నప్పుడు ఆలోచనలు వస్తాయి, అంటే మనసు ఉంటుంది. వెంటనే "శ్వాస మీద ధ్యాస" ఉంచుతారు, అప్పుడు మెల్లి మెల్లిగా ఆలోచనలు ఆగిపోయి మనసు పని చేయని స్థితికి వెళ్తారు, తర్వాత మనసు కూడా ఉండదు. ఇంక ఉండేది ఆత్మ, ఈ స్థితిలో కూర్చుంటారు.

మనం రోజు కూడా ఆత్మతో ఉంటున్నాము, అంటే దైవంతో ఉంటున్నాం. మనసు పనిచేయని స్థితిలో మీరు కూర్చోగలిగితే మీరు ఆత్మ శక్తిని పెంచుకుంటూ ఉంటారు, అలా కూర్చుంటే శక్తి అపారంగా పెరుగుతూ ఉంటుంది.

మీకు నేను బల్బు వేసి చూపించే వాడిని. బల్బు మీద తెల్ల గుడ్డ వుంటే శుద్ధ సాత్వికం అని, పసుపు గుడ్డ అయితే సాత్వికమని, ఎర్ర గుడ్డ

అయితే రజో గుణమని, నల్ల గుడ్డ అయితే తమో గుణం అని.

మనసు నల్ల గుడ్డలా ఉంటే అది తమోగుణం, ఆ బల్బు మీద అది ఉన్నప్పుడు ఆ బల్బు లోపల కాంతి బయటికి కనిపించదు.

అందుకే తమో గుణంలో ఉన్న వాళ్ళ దగ్గర ఆ దైవశక్తి వ్యక్తం కాదు, అంటే ఆ దైవ లక్షణాలు వారిలో ఉండవు, చాలా విరుద్ధంగా ప్రవర్తిస్తారు, వారి లక్షణమే అది.

ఎప్పుడైతే మీరు ధ్యానం చేస్తారో! మనసు నిశ్చలమై మెల్లి మెల్లిగా శుద్ధమవుతుంది. అప్పుడు నల్లగుడ్డ తీసి ఎర్రగుడ్డ ఉంచుతాం, నల్లగుడ్డ తీయగానే వున్న ఎర్రగుడ్డలో కాంతి కొంచెం పెరుగుతుంది.

ఇంకా మీరు సాధన చేస్తూ ఉంటే ఆ ఎర్రగుడ్డ కూడా తీసేస్తాం అంటే మనసు ఇంకా శుద్ధమైందని లెక్క, అప్పుడు పసుపు గుడ్డ ఉంటుంది, అంటే కాంతి ఇంకా పెరుగుతుంది.

అది కూడా తీస్తే తెల్ల గుడ్డ ఉంటుంది కాంతి ఇంకా పెరుగుతుంది. ఇంకా సాధన చేస్తే ఆ గుడ్డ కూడా ఉండదు పూర్తి కాంతివంతమవుతుంది. వారు పూర్తి శక్తివంతులు. అంటే ఆత్మ సాక్షాత్కారం పొందిన వారి క్రింద లెక్క.

వాడి మనసు 100% శూన్యం అయింది. ఇంక ఆ దేహంలో వ్యక్తమయ్యేది ఆత్మే తప్ప ఇంకేం ఉండదు, అంటే వాడు పూర్తిగా దైవ లక్షణాలతో ప్రవర్తిస్తూ ఉంటాడు. అంటే మానవుడిగా ఉన్నవాడు మాధవుడిగా మారినట్లు లెక్క. పత్రి గారు చెప్తారు “మానవ లక్ష్యం మాధవుడిగా మారడమే”, ఇంతకన్నా ఇంకేం లేదని చెప్తారు. ఇది మీకు అర్థం అవుతే మీరు చాలా తీవ్రాతి తీవ్రంగా సాధన చేస్తారు, మీలో ఆ లక్షణాలు రావాలి.

రావణాసురుడు సీతను ఎత్తుకొచ్చి నేను చేసింది కరెక్ట్ అంటాడు. దుర్యోధనుడు ద్రౌపదిని సభకి ఈడ్చుకు రమ్మన్నాడు, నేను చేసింది సబబు,

ఆవిడ నన్ను అవమానించి  నవ్వింది, దానికి శాస్తి జరగాలి అన్నాడు.

బయటందరికీ తప్పుగా కనిపిస్తుంది వాడికి రైట్‌గా ఉంటుంది. ఏమిటి కారణం? అంటే ఆ రజోగుణమే వాళ్ళకి కారణం, మనసు మలినమై ఉండడమే కారణం.

కుంభకర్ణుడు ఇంకా మలిన మనస్సు ఉన్న వాడు. వాడికి ఏ గొడవ అక్కర్లేదు, శుభ్రంగా ఖానా, పీనా, సోనా తప్ప ఇంకే గొడవ లేదు. ఎంతసేపు తినడం, త్రాగడం, నిద్ర పోవడం తప్ప పక్కోడి గొడవ ఉండదు, అది తమోగుణం.

అలాగే పదవులు ఉండాలి, అందరి మీద పెత్తనం చేయాలి అని పదవుల కోసం వెంపర్లాడి ఆ పదవి కోసమే చేయకూడని పనులు చేసేవాళ్ళు చూస్తున్నాం, అది రజోగుణం. సాత్విక గుణం వారు సేవలు చేస్తుంటారు. నాతో పాటు అంతా బాగుండాలి అనేటువంటివారు, అందరికి సేవలు చేస్తారు.

ఇంకా చాలా కొద్దిమంది ఉంటారు. వారు ఇవన్నీ నాకెందుకు? ఏ హిమాలయాలకు పోయి హాయిగా ఆ ఆత్మ సాక్షాత్కారం పొందితే చాలు అని దాని కోసం ప్రయత్నించేవాళ్ళు మనకు కనిపిస్తూ ఉంటారు, వారు శుద్ధ సాత్వికం. ఈ వాక్యాలు చదివితే అందులో ఎంత లోతు అర్థం ఉందో మనకు అర్థమవుతుంది.

యమధర్మరాజు చెప్పినట్టు మనోనిగ్రహం లేని మానవుడు పరిశుద్ధత లేనివాడై, మనసు మలినంగా ఉండడం వల్ల అక్షర స్వరూప ఆత్మను, అంటే నశింపులేని గొప్పదైనటువంటి  ఆత్మను  పొందలేడు.

ఆత్మను పొందితేనే కదా మళ్ళీ జన్మ ఉండదు. ఆత్మను పొందలేక పోతే మళ్ళీ సంసార జీవితంలోకి రావలసిందే, మళ్ళీ జన్మ తీసుకోవాల్సిందే. వీళ్ళు ఎన్ని పుణ్య కార్యాలు చేయనివ్వండి, మోక్షం రాదు. కానీ చాలామంది పుణ్యం చేస్తే మోక్షం వస్తుంది అనుకుంటారు.

చాలామంది పుణ్యాలు చేయండి, పుణ్యాలు చేయండి అంటారు. కానీ పుణ్యం చేస్తే మోక్షం రాదు, ధ్యానం చేస్తేనే మోక్షం వస్తుంది. ధ్యానం చేస్తేనే ఆ పరబ్రహ్మను పొందుతారు, ఆత్మ సాక్షాత్కారం పొందుతారు, ఆత్మను దర్శించగలుగుతారు, వారికే మోక్షం వస్తుంది.

ఎంత అర్థం ఉందో యమధర్మరాజు చెప్పిన విషయం మనోనిగ్రహం లేని మానవుడు పరిశుద్ధత లేనివాడై అక్షర స్వరూప ఆత్మను పొందక సంసారాన్ని పొందుతున్నాడు. అంటే ఒక్కొక్కసారి ఒక్కొక్క పరిస్థితిలో జీవిస్తాడు. స్త్రీగా, ఒక్కోసారి పురుషుడిగా, ఒకసారి పేదవాడిగా ,ఒకసారి ధనవంతుడిగా, ఒకసారి రాజుగా, ఒకసారి బంటుగా ఒకసారి పనివాడిగా ఒకసారి యజమానిగా ఒకసారి కుష్టురోగిగా ఒక్కొక్కసారి భోగలాలసుడుగా ఇలా రకరకాల జీవితాలు ఉంటాయి.

కాని ఏది తృప్తి నివ్వదు ఎన్ని భోగాలు ఉన్నా కూడా తృప్తి నివ్వవు ఇంకా ఏదో అంటూ ఉంటాడు.

మీరు చూడండి భార్యతో తృప్తి లేనివాడు ఇంకో స్త్రీకి అలవాటు పడతాడు. కొన్నాళ్ళు ఆ స్త్రీ దగ్గరికి వెళ్తాడు ఆవిడ నచ్చదు, మరలా ఇంకోదాన్ని చూసుకుంటాడు. జీవితంలో సైకిల్ లేకపోతే సైకిల్ ఉంటే చాలు అంటాడు. సైకిల్ వచ్చింది. అబ్బే బైక్ ఉంటే ఎంత బాగుంది అనుకుంటాడు. పోనీలే బైక్ కొన్నాడు అనుకుందాం అది తృప్తి నివ్వదు, కారు అంటాడు. ఏదో కారు కొంటే అది తృప్తినివ్వదు, మళ్ళీ పెద్ద కారు కావాలి. అది అయిపోతే హెలికాప్టరు కావాలంటాడు. మనసును తృప్తి పరచడం ఎవడి వల్ల సాధ్యం చెప్పండి.

ఎన్ని రకాలుగా మనసును తృప్తి పరచాలని చూసినా అది ఇంకా ఇంకా అంటూనే ఉంటుంది. మనసు యొక్క నైజం అది. మనసుని అదుపు చేస్తే ఆ ఉన్నదాని తోటే తృప్తి పడతాడు. రమణ మహర్షి ఒక్క గోచితో జీవితాన్ని గడిపేసాడు. ఆయనకి తెలుసు దేహంతో ధ్యానం చేయాలి. అది చాలు

ఆత్మ సాక్షాత్కారానికి అది సరిపోతుంది అని, ఆయన సమాధి స్థితికి చేరుకున్నాడు.

ధ్యానంలో  ఏసీ రూమలో, ప్యాలస్ లోకూర్చుంటే  సాక్షాత్కారం అవుతుందా? అందుకే జీసస్ అన్నాడు “సూది బెజ్జంలో ఒంటెను దూర్చవచ్చు కానీ ధనవంతుడికి మోక్షం అసాధ్యం” అని  చెప్పాడు.

డబ్బు ఎంతవరకు అంటే భుక్తికి లోటు లేకుండా అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉండడానికి. అది చాలు తర్వాత నువ్వు ఈ శరీరంతో ఎంత సాధన చేస్తున్నావు? అన్నది ముఖ్యం.

ఈ శరీరాన్ని సుఖపెట్టడం కాదు శరీరాన్ని ఉపయోగించుకోవాలి. జ్ఞానం పొందాలి, జ్ఞానం పొందితే మనోనిగ్రహం ఉంటుంది, మనసు పరిశుద్ధంగా ఉంటుంది, వీరు చావు పుట్టుకలేని పరమ పదాన్ని పొందుతారు.

## ::15::

# ఏది శ్రేష్ఠమైనది?

యమధర్మరాజు ఇంకా ఏం చెప్పాడంటే, **"నచికేతా! కర్మేంద్రియాల కంటే శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాది విషయాలు అంటే జ్ఞానేంద్రియాలు శ్రేష్టమైనవి. వాటి కంటే మనసు శ్రేష్టం. మనసు కంటే బుద్ధి శ్రేష్టం. ఆ బుద్ధి కంటే ఆత్మ ఇంకా పరమ శ్రేష్టం"** అన్నాడు.

ఆయన ఏమన్నాడంటే **"మహత్తు కంటే అవ్యక్తం మించినది" "ఈ అవ్యక్తం కంటే పురుషుడు పరమ శ్రేష్టుడు"** అని చెప్పి చెప్పడం జరిగింది. వీటి గురించి కొంచెం వివరించుకుందాం.

మానవుడు అంటే దేహము, మనసు, ఆత్మ మూడింటి కలయిక. దేహంలో రెండు రకాల ఇంద్రియాలు మనకి కనిపిస్తాయి. 1. కర్మేంద్రియాలు, 2. జ్ఞానేంద్రియాలు.

పనులు చేసే వాటిని కర్మేంద్రియాలు అంటారు. గ్రహించే వాటిని జ్ఞానేంద్రియాలు అంటారు. యమధర్మరాజు ఏం చెప్పాడంటే ఈ కర్మేంద్రియాల కంటే జ్ఞానేంద్రియాలు శ్రేష్టం అన్నాడు. జ్ఞానేంద్రియాలు శబ్దాన్ని గ్రహిస్తాయి, స్పర్శ కలిగి ఉంటుంది, రూపాన్ని చూడ గలుగుతుంది, రసాన్ని ఆస్వాదిస్తుంది, గంధాన్ని వాసన చూడగలుగుతుంది. ఇలాంటి పనులు చేయగలిగే వాటిని జ్ఞానేంద్రియాలు అంటారు.

జ్ఞానేంద్రియాల కంటే మనసు శ్రేష్టం, అంటే ఒక రకంగా చెప్పాలంటే దేహం కంటే మనసు గొప్పది అన్నది ఇక్కడ అర్థంవుతుంది.

యమధర్మరాజు చెప్పిన ఈ విషయం ఉపనిషత్తులోనే ఉంది. మనసు కంటే బుద్ధి శ్రేష్టం అంటే ఇంకా గొప్పది, అలా ఒకదాని కంటే ఒకటి గొప్పవి.

ఏది గొప్పదో  తెలిసినప్పుడు దానికి ఎక్కువ విలువ ఇస్తాం. అలాగే మనసులో కూడా నాలుగు భాగాలు అంటే మనసు, బుద్ధి, చిత్తం అహంకారం ఉన్నాయి. వాటిలో ముఖ్యమైన పాత్ర  మనసుది, బుద్ధిది.

ఇంద్రియాలు అన్నీ మనసు ఆధీనంలో ఉంటాయి, మనసు చెప్పినట్టే పనిచేస్తూ ఉంటాయి. ఇక్కడ చేయించేవాడిని యజమాని అంటారు, చేసేవాడిని పనివాడు అంటారు. పనివాడి కంటే యజమాని  గొప్పవాడు కాబట్టి, ఇంద్రియాలు, శరీరం కంటే మనసు గొప్పదని తెలుసుకోవచ్చు.

ఈ మనసులో 4 భాగాలు ఉన్నాయి. వాటిలో మనసు అన్నది సంకల్ప వికల్పాలు చేస్తుంది, అంటే చేయాలా? వద్దా? అని ఊగిసలాడుతూ ఉంటుంది. అప్పుడు బుద్ధి నిర్ణయించిన దాన్ని బట్టి ఏదైనా జరుగుతూ వుంటాయి. అందుచేత చేయాలా వద్దా ఆలోచించే మనసు కంటే నిర్ణయం తీసుకునే బుద్ధి చాలా గొప్పది అంటారు.

యమధర్మరాజు ఆ బుద్ధి కంటే ఆత్మ ఇంకా పరమ శ్రేష్టం అన్నాడు, అంటే ఆత్మ ఇంకా గొప్పది. ఇది తెలుసుకుంటే దేనికి ప్రాముఖ్యం ఇవ్వాలో అర్థమవుతుంది. అందుచేత మానవుడు ఆత్మకు ఎక్కువ  ప్రాముఖ్యం ఇవ్వాలి అని తెలుస్తుంది. విచిత్రం ఏమిటంటే  మానవులు  ఆత్మను అసలు పట్టించుకోరు. అన్నిటికీ ప్రాముఖ్యం ఇస్తారు కాని ఆత్మకు ప్రాముఖ్యం ఇవ్వరు.

ఇక్కడ యమధర్మరాజు చెప్పిన దాన్ని బట్టి, అన్నిటి కంటే తక్కువ దేహం, కాని మానవులు దానికే ఎక్కువ  ప్రాముఖ్యం ఇస్తారు,  అదే విచిత్రం. అందుచేత **"దేహాన్ని ఉపయోగించుకోవాలి కాని, దేహానికి ఉపయోగపడడం కాదు".**

అందుకే మానవుడు కష్టాల పాలవుతున్నాడు, దుఃఖం నుంచి బయట పడలేకపోతున్నాడు. అందుచేత ఏది శ్రేష్టమైనది? ఏది గొప్పది ? తెలుసుకొని దానికి  ప్రాముఖ్యం ఇచ్చినట్లయితే మానవుడి జీవితం ఎంతో సాఫీగా, సుఖంగా

ఉంటుంది.

మానవుడు దేహం తర్వాత మనసుకు అంటే మనసు యొక్క కోరికలకి ప్రాముఖ్యం ఇస్తాడు. అంటే మానవుడికి బుద్ధి గురించి తెలీయదు, అందుచేత బుద్ధి గురించి ఆలోచించడు, బుద్ధిని వికసింప చేసుకోవాలని ప్రయత్నం చేయడు. అందుకే నేను పదే పదే చెప్తూ ఉంటాను, కర్మేంద్రియాల కంటే జ్ఞానేంద్రియాలు గొప్పవి, జ్ఞానేంద్రియాల కంటే మనసు గొప్పది, మనసు కంటే బుద్ధి గొప్పది అని. కారణంనిర్ణయించేది బుద్ధి, నడిపించేది బుద్ది, పనులు చేయించేది బుద్ధి కాబట్టి.

అందుచేత బుద్ధిని వికసింప చేసుకోవాలి, కండిషన్‌లో పెట్టుకోవాలి. బుద్ధిని కండిషన్ లో పెట్టకపోతే, అంటే శుద్ధి చేసుకోకపోతే అశుద్ధ బుద్ధి అంటారు. శుద్ధ బుద్ధి అంటే మంచి బుద్ధి, అశుద్ధ బుద్ధి అంటే చెడు బుద్ధి. చెడు బుద్ధి నష్టం కలిగించే నిర్ణయాలు చేస్తుంది, మంచి బుద్ధి లాభం కలిగించే నిర్ణయాలు చేస్తుంది.

అందుకే ప్రతిరోజు మనం ఆ ప్రయత్నమే చేస్తున్నాం, ఎంతో తీవ్రమైన ధ్యాన సాధన చేస్తున్నాం, సాత్వికమైన శాకాహారం తీసుకుంటున్నాం, ఆహార నియమాలు కఠినంగా పాటిస్తున్నాం, క్రమం తప్పగా ధ్యానం చేస్తున్నాం.

అందుచేత ఎవరు గొప్పవాడు అంటే? ధనం ఉన్నవాడు గొప్పవాడు కాదు, అందం ఉన్నవాడు గొప్పవాడు కాదు, బుద్ధి వికసింప చేసుకున్న వాడే గొప్పవాడు. గుర్తుపెట్టుకోండి బుద్ధుడిని మించినవారు ఎవ్వరూ లేరు. అందుకే ఆయన్ను బుద్ధుడు అన్నారు.

ఆ బుద్ధి కంటే ఆత్మ ఇంకా పరమ శ్రేష్టం, దాన్ని పట్టుకున్న వాడికి తిరుగు లేదు. మరి ఆత్మను ఆశ్రయించాలంటే ఒక్కటే మార్గం అదే “శ్వాస మీద ధ్యాస” అని పత్రీజీ చెప్పారు. ఈ “శ్వాస మీద ధ్యాస” వల్ల శరీర శరీర స్థితి దాటి, మెల్లి మెల్లిగా ఆలోచన లేని స్థితి పొంది మనోస్థితిని కూడా

దాటతారు, చివరికి ఆత్మ స్థితిలో ఉంటారు. అటువంటి వాడు గొప్ప వాడు.

ఈ స్థితి గైడింగ్ మెడిటేషన్ లో సాధ్యం కాదు. కారణం గైడింగ్ మెడిటేషన్ లో మనసు దగ్గరే ఆగిపోతారు, వారికి బుద్ధి కూడా వికసించదు, మొదట్లోనే ఉండిపోతారు. అందుకే పత్రి గారు ఏమంటారంటే మనసుతో చేసే సాధనలకంటే కూడా మనసు లేకుండా చేసే 'శ్వాస మీద ధ్యాస' సాధనే గొప్పది అని అంటారు.

అందుచేత ఆత్మను పట్టుకున్న వాళ్ళంతా గొప్పవాళ్ళు అయ్యారు. యోగులు, మహర్షులు, బ్రహ్మర్షులు అయ్యారు. కాని దేహాన్ని పట్టుకున్న వాళ్ళు ఆ దేహ స్థితిలో ఉండిపోయారు. ఆత్మను పట్టుకున్న వాడు ఆత్మజ్ఞానం పొందారు, ఆ జ్ఞానం ఎంత పెరిగితే వాళ్ళు జన్మ జన్మల్లో పెంచుకున్న కర్మలన్నీ తొలగించుకోగలుగుతారు, చివరకు అది మోక్షానికి దారి తీస్తుంది. అంతే కాదు, దుఃఖం నుంచి బయట పడతారు, శాశ్వతమైన ఆనంద స్థితిలో ఉండగలుగుతారు, ఇది ఇంకెవరికీ సాధ్యం కాదు.

రమణ మహర్షి దేహానికి తక్కువ ప్రయారిటీ ఇచ్చాడు, ఆత్మకి ఎక్కువ ప్రయారిటీ ఇచ్చాడు. అందుకే ఆయన అంత గొప్పవాడయ్యాడు. అలాగే యోగులు, ఋషులు ఆత్మకు ప్రాముఖ్యం ఇచ్చారు, దేహానికి చాలా తక్కువ ప్రయారిటీ ఇచ్చారు. దేహానికి ఏముంది ఆ పూటకి కాస్త కడుపులో ఏదైనా వేస్తే అక్కడితో అది సరిపెట్టుకుంటుంది.

ఇక ఆ దేహం నువ్వు చెప్పిన పనులన్నీ చేస్తుంది. చదవమంటే చదువుతుంది, ఏదైనా పని చేయమంటే చేస్తుంది, వినమంటే వింటుంది, 'శ్వాస మీద ధ్యాస' ఉంచమంటే ఆ పని చేస్తుంది. అలా నీకు లాభించే పనులన్నీ చేస్తుంది. అందుచేత ఉన్న దానితో తృప్తి పడి ఆ అవసరం తీరుతుందా లేదా చూసుకోండి. తర్వాత నువ్వు దేన్ని పట్టుకుంటే గొప్పవాడివి అవుతావో దాన్ని పట్టుకో, గొప్పవాళ్ళని పట్టుకుంటే గొప్ప కార్యాలు చేస్తావు.

యమధర్మరాజు ఇంకా ఏమన్నాడంటే? **“మహత్తు కంటే అవ్యక్తం మించినదని, అవ్యక్తం కంటే పురుషుడు పరమ శ్రేష్టుడు అని చెప్పాడు”.** దీని గురించి తెలుసుకుందాం.

సృష్టిలో రెండే కనిపిస్తాయి. ఏమిటంటే ప్రకృతి, పురుషుడు. ఈ ప్రకృతి పురుషుల కలయికే సమస్తం.

పురుషుడు శాశ్వతం, ప్రకృతి అశాశ్వతం. ప్రకృతి అంటే ఇప్పుడు ఉన్నట్టుగా కనిపిస్తుంది తర్వాత మాయమైపోతుంది. మాయమయ్యేదే ‘మహత్తు’. అటువంటి ‘మహత్తు’ కంటే అవ్యక్తం గొప్పది అన్నాడు. అవ్యక్తము అంటే కనిపించని ఆకాశం. దానికంటే పురుషుడు పరమ శ్రేష్టుడు అన్నాడు.

ఇక్కడ మీరు చూస్తే దేహం ఇప్పుడు ఉంటుంది తర్వాత ఉండదు, మాయమై పోతుంది. ఈ దేహం కంటే అవ్యక్తం అంటే కనిపించని మనసు గొప్పది, దానికంటే పురుషుడు అంటే ఆత్మ ఇంకా గొప్పది.

గమనించినట్లయితే శరీరం స్థూలము, మనసు సూక్ష్మము, ఆత్మ సూక్ష్మాతి సూక్ష్మం. అంటే దీన్ని బట్టి ఎంత సూక్ష్మం అయితే అవి అంత శ్రేష్టం అంత శక్తివంతమైనవి అని అర్థమవుతుంది. అంటే స్థూలమయ్యే కొద్ది శక్తి తగ్గుతూ ఉంటుంది, సూక్ష్మం అయ్యే కొద్ది శక్తి పెరుగుతుంది.

మానవునికి ఏడు శరీరాలు వుంటాయని చెప్పుకున్నాం. ఈ ఏడు శరీరాలు చూస్తే స్థూలం నుంచి సూక్ష్మాతి సూక్ష్మానికి మారిపోతూ ఉంటాయి. వాటినే శంకరాచార్యుల వారు కోశాలు అన్నారు. మనం శరీరాలు అని చెప్పుకుంటాం.

వాటిలో మొదటిది అన్నమయ కోశం దాన్నే స్థూల శరీరం అంటారు. రెండవది ప్రాణమయ కోశం అంటే ప్రాణమయ శరీరం, మూడవది మనోమయ కోశం దాన్నే సూక్ష్మ శరీరం అంటారు, మనోమయ శరీరం అని కూడా అంటారు. నాలుగవది విజ్ఞానమయ కోశం దాన్నే కారణ శరీరం అంటారు.

ఐదవది ఆనందమయ కోశం. దాన్నే మహాకారణ శరీరం అంటారు. ఆరవది విశ్వమయ కోశం దానినే విశ్వమయ శరీరం అంటారు. ఏడవది నిర్వాణమయ కోశం దాన్నే నిర్వాణమయ శరీరం అంటారు.

ఇక్కడ మీరు గమనిస్తే మొదటి శరీరాన్ని స్థూల శరీరం అంటారు, రెండు మూడు శరీరాలని సూక్ష్మ శరీరం అంటారు, నాలుగు ఐదు శరీరాల్ని కారణ శరీరం అంటారు. అంటే శంకరాచార్యుల వారు ఐదే చెప్పారు, పత్రి గారు ఇంకో రెండు చెప్పారు. ఆయన ఈ ఐదు శరీరాలకు ఐడెంటిటీ ఉంటుందని అంటారు. కానీ ఆరు ఏడు శరీరాలకు ఐడెంటిటీ ఉండదట అంటే గమనించడం సాధ్యం కాదు, కారణం అవి సూక్ష్మాతి సూక్ష్మం.

ఇక్కడ స్థూలంలోనుంచి సూక్ష్మంలోకి వెళ్లే కొద్ది అపారంగా శక్తి పెరుగుతుంది. ఆత్మ సూక్ష్మాతి సూక్ష్మం, అందుకే అపారమైన శక్తివంతమైనది. ఈ స్థూల శరీరాన్ని నడిపించేది కూడా ఈ శరీరంలో ఉన్న ఆత్మే, ఆత్మ యొక్క శక్తే. ఆ ఆత్మ శరీరంలో లేకపోతే, అది ఎందుకు పనికి రాదు, ఏమీ చేయలేదు.

ఆత్మ శక్తే కళ్ళు చూసేటట్టు చేస్తుంది, చెవులు వినేటట్టు చేస్తుంది, చేతులు కాళ్ళు పని చేసేటట్టు చేస్తుంది. ఆత్మ తప్పుకుంటే శరీరం ఏమీ చేయలేదు, కారణం అది సూక్ష్మాతి సూక్ష్మమైంది, అపారమైన శక్తి కలది కాబట్టి.

దాని మీద కొంచెం స్థూలం మనసు అంటే ఆకాశం.. దానికంటే కొంచెం స్థూలం వాయువు...దాని కంటే స్థూలం అగ్ని.... దాని కంటే స్థూలం నీరు...దాని తర్వాత భూమి. అందుచేత సూక్ష్మ లోకాలు చేరాలి అంటే ఊర్ధ్వ లోకాలు చేరుకోవాలి.

అంటే క్రిందకి వచ్చే కొద్దీ స్థూల లోకాలు. పైకి వెళ్లే కొద్ది సూక్ష్మ లోకాలు. వాటికి వెళ్ళాలి అంటే మానవులు సూక్ష్మ రూపులు కావాలి, సూక్ష్మాతి సూక్ష్మమైన రూపం సంతరించుకోవాలి.

దేహ స్థితిలో ఉంటే స్థూల స్థితిలో ఉన్నట్టు, మనోస్థితిలో ఉంటే

దాని మీద కొంచెం నయం, బుద్ధి స్థితిలో ఉంటే ఇంకా సూక్ష్మ స్థితిలో ఉన్నట్టు అంటే నీ శక్తులు ఎక్కువ ఉంటాయి. అలాగే ఆత్మ స్థితిలోకి వెళ్లే కొద్దీ నీ శక్తులు అపారంగా పెరుగుతాయి.

శరీర స్థితి దాటితే మనసు సూక్ష్మం, ఆ మనసు మలినంగా ఉంటే శక్తి తక్కువగా ఉంటుంది, మనసును శుద్ధి చేసే కొద్దీ, అంటే మనసు శుద్ధి అయ్యే కొద్దు సూక్ష్మం అవుతూ ఉంటుంది. ఎప్పుడైతే 'శ్వాస మీద ధ్యాస' ద్వారా మనసును శూన్యం చేశావో! నువ్వు అపారమైన శక్తివంతుడుఅవుతావు, ఎంతమందినైనా ఆకర్షిస్తావు, ఏమైనా చేయగలుగుతావు, నీ మాటలు శక్తి వంతంగా ఉంటాయి, నీ చేతలు శక్తివంతంగా ఉంటాయి, నీ ఆలోచనలు శక్తివంతంగా ఉంటాయి.

యమధర్మరాజు ఒకదానికంటే ఒకటి ఎందుకు గొప్పది అన్నాడో అర్థం చేసుకోండి. గొప్పదాన్ని ఆశ్రయించండి, ఆ స్థితికి చేరుకోండి, గొప్పవాళ్ళు కండి, గొప్ప లోకాలు చేరుకోండి, జీవిత లక్ష్యాన్ని సాధించండి.

చివరికి ఆత్మ సాక్షాత్కారం అంటే ఆ ఆత్మ అనుభూతి మీరు పొందగలుగుతారు, జీవితాన్ని ధన్యం చేసుకుంటారు

::**16**::

ఆ ఆత్మ యొక్క గొప్పతనం అంటే పరబ్రహ్మ యొక్క గొప్పతనం, ఆయనను పొందితే వచ్చే ఫలితం యమధర్మరాజు చెప్పాడు.

**"మానవుడు బుద్ధికి విలక్షణమైన ఆత్మను తెలుసుకొని మృత్యు ముఖం నుండి ముక్తుడు అవుతున్నాడు. అలా ఏ మానవుడు అయితే తెలుసుకుంటు న్నాడో వాడికి మృత్యువు లేదు. అంటే ఇంక పుట్టడు, చావడు. అదే యమ ధర్మరాజు చెప్పింది".** ఈ విషయం మరొక్కసారి వివరించుకుందాం.

ఆ పురుషుని కంటే అంటే ఆ పరమాత్మ కంటే పరం ఏదీ లేదు, ఆయనే సర్వ శ్రేష్టం. ఆయనకంటే గొప్పవాడు ఎవడూ లేడు, ఇంకోటి ఏదైనా ఉందా అంటే ఇంకేదీ లేదు. అందుచేత అదే పొందదగినది అని చెప్పాడు.

అసలు మానవుడు ఏది పొందాలి? ఈ సృష్టిలో బ్రహ్మం కంటే గొప్పది, ఆయన కంటే గొప్పవాడు లేడు. అందుచేత ఆయన్ని పొందినవాడు గొప్పవాడు. మీరు చూడండి పత్రి గారు 18 ఆదర్శ సూత్రాల్లో 14వ సూత్రం 'విగ్రహారాధన వద్దు సత్యారాధనే చేయాలి' అన్నారు. మరి ఇప్పుడు యమ ధర్మరాజు ఏది చెప్పాడో అదే పత్రి గారు చెప్పారు.

మరి విగ్రహం ఎందుకు గొప్పది కాదు అంటే విగ్రహాన్ని ఒక మానవుడు సృష్టించాడు. ఒక రాయిని తీసుకొచ్చి దాన్ని అందమైన శిల్పంగా తయారు చేశాడు. అంతకుముందు అది రాయి, దాన్ని అలా తయారు చేశాడు, ఆ శిల్పే లేకపోతే రాయి విగ్రహంలా మారదు.

1982 లో నేను వెంకటేశ్వర స్వామి మందిరం నిర్మించాను. అప్పుడు నేను వెంకటేశ్వర స్వామి భక్తుడిని. తెనాలిలో విగ్రహం పురమాయించాను.

ఎంతవరకు అయ్యింది అని చూడడానికి 15, 20 రోజులకు వెళ్ళేవాడిని. మొదట్లో ఓ రాయిని తెచ్చి, ఆ రాయిలో చాలా చెక్కులు తీసారు. తర్వాత వెళ్లి చూసినప్పుడు ఆకారం తయారు చేశారు, మళ్ళీ వెళ్లి చూస్తే దాన్ని ఇంకా సాఫ్ట్ గా చెక్కారు, తర్వాత చూస్తే ఆకురాయితో తర్వాత గరుకుకాగితంతో సాపు చేసారు.

వాళ్ళు ఆ రాయి ఎక్కి ఆ పనిచేస్తూ ఉంటే నాకేమి అనిపించలేదు. కానీ పూర్తి ఆకారం వచ్చేక వాళ్ళు ఆ వెంకటేశ్వర స్వామి మీద ఎక్కి కూర్చుని, కాళ్ళు దాని మీదే పెట్టి చేస్తున్నారు, మరి వెంకటేశ్వర స్వామికి నొప్పి ఉండదా? అని అనిపించింది. అంతలా  కొడుతున్నారేమిటి అని అడిగాను. అంటే నునుపుగా రావాలండి లేకపోతే అందం ఉండదు అన్నారు. మరి తొక్కేస్తున్నారు, మీకు దోషం కాదా ? అంటే కళ్ళు పెట్టేదాకా ఆ విగ్రహం తయారైనట్టు కాదు, అన్ని పూర్తయి పోయాక కళ్ళు పెడతాము అన్నారు.

మేము ఆ కళ్ళు పెట్టిన తర్వాత దాన్ని  పవిత్రంగా చూస్తాం అన్నారు. ఏమో అవుననే అనుకున్నాను, వాళ్ళు చెప్పింది వినాలి కదా?

ఒకసారి విగ్రహం చూస్తున్నప్పుడు ఆ క్రింద ఉన్న భాగంలో నా కాలు తగిలింది. ఎంత బాధ పడ్డానో, ఎంత అపచారం చేశాను, నేను ఆయన్ని కాలుతో తన్నడమా?  అని తర్వాత ఓ 15 రోజులు ప్రాయశ్చితం చేసుకున్నాను.

ఇవన్ని ఎవరికీ తెలియవు అనుకోండి. తర్వాత దాన్ని ఓ వెహికిల్లో లోడ్ చేసి భీమవరం తీసుకొచ్చారు. అక్కడ పూజారులు ప్రతిష్ట చేసారు.  30, 40 మంది కలిసి దాన్ని తాళ్ళతో  లేపి లోపలికి తీసుకెళ్లి నిలబెట్టే సరికి చాలా కష్టమైంది. అప్పుడు పూజలు చేసి ఏదో యంత్రం వేసామన్నారు.  నవధాన్యాలు, బంగారాలు, వెండి, తర్వాత పాదరసం వేస్తేనే దాని పవర్ ఎక్కువ ఉంటుంది అని అలాగే చేశారు, విగ్రహానికి వెండి తొడుగులు చేయించాను.

పత్రి గారు విగ్రహారాధన ఎందుకు వద్దన్నారు అన్నది నాకు ప్రాక్టికల్‌గా అవగాహన ఉంది. విగ్రహము అంటే ఒక రాయితో మానవుడే తయారు చేశాడు, అంటే మానవుడు సృష్టించింది విగ్రహం.

కానీ ఆలోచించండి! **"మానవుడు సృష్టించిన విగ్రహం గొప్పదా? మానవుడిని సృష్టించిన ఆ భగవంతుడు గొప్పవాడా? అంటే ఎవరైనా సరే మానవుని సృష్టించిన భగవంతుడే గొప్పవాడు అని చెప్తారు".** ఆ భగవంతుడే అందరిలో ఉన్న ఆత్మ. ఆయన సమస్తాన్ని సృష్టించ గల శక్తి కలవాడు.

యమధర్మరాజు **"ఆ పరమాత్మ కంటే పరం ఏది లేదు, అంతకన్నా మహత్తైనది, మహత్య మైనది ఇంకోటి ఏది లేదు"** అని అన్నాడు. ఆయనే సర్వ శ్రేష్టం, మానవుడు అయననే పొందాలి, మానవునికి అదే పొందదగినది అని యమధర్మరాజు చెప్పాడు. ఆయనను పొందడం అంటే సాక్షాత్కారమే!

ఆయనకు శబ్ద, స్పర్శ, రూప రస, గంధాలు ఇవేమి లేవు. మాట ద్వారా దొరకదు, స్పర్శిద్దాం అంటే వీలుపడదు, గాలికి ఆయన దొరకదు, ఆయనకు రూపం లేదు, రుచి చూద్దామంటే రసం లేదు, వాసన చూద్దాం అంటే ఆ గంధం లేదు, నాశనం ఉందా అంటే అది లేదు. ఆయనకి ఆది, అంతం లేవు, బుద్ధికి కూడా అంతుపట్టదు.

**"అలాంటి ఆత్మను తెలుసుకొని మానవుడు మృత్యు మొహం నుంచి ముక్తుడు అవుచున్నాడు"** అని చెప్పాడు యమధర్మరాజు. ఆయన్ని తెలుసుకుంటే ఇంక నీకు మృత్యువు ఏంటి ? పుట్టుక ఏంటి ? పుట్టుక లేదు, చావు లేదు. అప్పుడు నీకు చచ్చి పుట్టే జీవితం నుంచి, చావు పుట్టుక లేని జీవితం నీకు లభిస్తుంది.

యమధర్మరాజు అంత గొప్పది ఆయన్ని పొందడం, అంటే ఆయన్ని సాక్షాత్కరింప చేసుకోవడం, అనుభూతి చెందడం అన్నారు.. షిరిడి బాబా చెప్పింది యమధర్మరాజు చెప్పింది, పత్రిగారు చెప్పింది, బుద్ధుడు చెప్పింది, కృష్ణుడు చెప్పింది, గొప్ప గొప్ప వాళ్ళు ఏదైతే చెప్పారో ఆ ప్రయత్నమే మనమంతా చేస్తున్నాం.

మహానుభావులు ఊరికే చెప్పరండి, ఏదైతే మనకు లాభమో అదే చెప్తారు. ఎంతో మంది ఉన్నారు కాని అందరి కంటే గొప్పవాడు ఆత్మ సాక్షాత్కార ప్రయత్నం చేసేవాడు. అంటే "శ్వాస మీద ధ్యాస" ఉంచి ధ్యానం చేసేవాడు. ఈ ప్రయత్నం చేయకుండా ఆ పరబ్రహ్మను మానవుడిగా భావించినా, ఓ బొమ్మగా భావించినా, ఇంకా ఈ జ్ఞానేంద్రియాలు ఉపయోగించినా ఆయన్ని పొందలేరు.

ఇదే యమధర్మరాజు నచకేతుడికి చేసిన బోధ.

::17::

# ఆత్మసాక్షాత్కారం మంగలికత్తి మీద నడక

యమధర్మరాజు నచికేతుడికి ఆ పరబ్రహ్మ యొక్క గొప్పతనాన్ని ఆత్మ యొక్క గొప్పతనాన్ని బోధించి చివరికి ఏం చెప్పాడంటే ?

**నచికేతా! ఉత్తిష్టత! జాగ్రత్త! ప్రాప్య వరాన్ నిబోధత !**

**క్షురస్య ధారా నిశితా దురత్యయా దుర్గం పథాః తత్కవయో వదంతి॥**

– కఠోపనిషత్ 1.3.14

"ఈ మార్గం పదునైన మంగళి కత్తి అంచు మీద నడక వంటిది." కాబట్టి ఉత్తిష్టత అంటే మేలుకో! లే అన్నారు.

"జాగ్రత ప్రాప్య వరాన్ బోధత" అంటే శ్రేష్టులైన గురువుల దరిచేరి ఆత్మ తత్వాన్ని తెలుసుకో అని అన్నారు యమధర్మరాజు.

ఇక్కడ ఆయన ఏం చెప్పారంటే? **"ఈ ఆత్మను పొందే మార్గం అంటే పరబ్రహ్మను పొందే మార్గం, ఆత్మ సాక్షాత్కారం పొందే మార్గం, అంత తేలికేం కాదు, అది ఎంతో కష్టమైనది అంటే అన్నికంటే పదునైన మంగలి కత్తి మీద నడక లాంటిది అన్నారు".**

నువ్వు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కాలు కోసుకు పోతుంది. అంత కష్టతరం ఈ మార్గం. అందుచేత జాగ్రత్తగా ఉండాలి. అందుచేత శ్రేష్టులైన గురువులను చేరి ఈ ఆత్మ తత్వాన్ని తెలుసుకో అన్నారు.

ఎవరైయితే సత్యాన్ని బోధించగలరో, సత్య మార్గాన్ని బోధిస్తారో, సరైన నియమాలు చెప్పగలుగుతారో అలాంటి సద్గురువుల్ని చేరి ఈ ఆత్మ తత్వాన్ని తెలుసుకో అని యమధర్మరాజు చెప్పడం జరిగింది.

మనకు అటువంటి గురువుగారు పత్రి గారు దొరికారు. ఆయన "శ్వాస మీద ధ్యాస" సత్య మార్గాన్ని ఇచ్చారు.

ఆయన ఇంకా ఇందులో దారి తప్పకుండా వుండటానికి కొన్ని

నియమాలు, ఆహార నియమాలు పాటించమని చెప్పారు.

ఆయన ఆత్మను పొందే, ఆ జ్ఞాన మార్గం మనకి ఇచ్చారు. ఎన్నో పుస్తకాలు వ్రాశారు, అవన్నీ చదవమన్నారు. ఆయన ఎన్నో సందేశాలు ఇచ్చారు, వాటిని వినమన్నారు. వాటితో పాటు ఆత్మ సేవలు చేయమన్నారు. ఇవన్నీ ఆత్మ తత్వాన్ని తెలుసుకోవడానికి, ఆత్మకు దగ్గర కావడానికి, ఆ ఆత్మజ్ఞానం పొందడానికి ఆత్మ సాక్షాత్కారం పొందడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు.

అందుకే శ్రేష్టులైన గురువులని పట్టుకోమన్నాడు యమధర్మరాజు. అందుచేత ఎవరిని పడితే వారిని పట్టుకుంటే సత్య మార్గం బోధించరు, పైగా అసత్య మార్గం బోధిస్తారు. "శ్వాస మీద ధ్యాస" చెప్పరు, గైడింగ్ చెప్తూ ఉంటారు.

కానీ కొంతమంది ఎంత చేసినా నేను ఆ సాక్షాత్కారం పొందలేక పోతున్నాను అంటారు. కానీ ఒకవేళ సాధించలేక పోయినా శ్రీకృష్ణ భగవానుడు ఏమి చెప్పాడంటే?

**"చనిపోయిన తర్వాత పుణ్య లోకాలకు చేరుకొని, ఆ భోగం అనుభవించి, మరు జన్మలో శ్రీమంతుల గృహంలో కానీ, గొప్ప యోగుల గృహంలో కానీ జన్మించి, తదనంతర సాధన పూర్తి చేసుకుని మోక్షాన్ని పొందుతారు, ఆత్మ సాక్షాత్కారాన్ని పొందగలుగుతారు అని చెప్పడం జరిగింది".**

అంటే ఇప్పుడు మీరు చేసింది ఏమి వృధా కాదు. ఎన్నో సమస్యలు ఉండొచ్చు, ఆర్థిక ఇబ్బందులు ఉండొచ్చు, కుటుంబంలో ఇబ్బందులు ఉండొచ్చు కానీ అవి ఈ జన్మకే. కానీ మరుజన్మలో అనుకూలమైన భార్య, అనుకూలమైన భర్త, అనుకూలమైన వాతావరణం, అలాంటి కుటుంబం మీకు లభిస్తుంది, అదే శ్రీకృష్ణుల వారు చెప్పారు.

అందుచేత నిరుత్సాహ పడక్కర్లేదు. ఒకవేళ మీరు చేసే సాధన తీవ్రంగా ఉండి ఆహార నియమాలన్నీ పాటిస్తూ పత్రిగారు చెప్పినవన్నీ ఆచరిస్తూ ఉంటే ఈ జన్మలోనే పొందొచ్చు కూడా!

కానీ ఏదో అవరోధాల వల్ల మధ్య మధ్యలో కొంచెం బ్రేక్ వస్తూ

ఉంటుంది, అది సహజం. అందుకే యమధర్మరాజు ఏమని చెప్పాడంటే శ్రేష్టులైన గురువులను దరి చేరి  ఆ ఆత్మ తత్వాన్ని తెలుసుకో, ఎవరైతే ఆత్మ తత్వాన్ని, ఆత్మజ్ఞానాన్ని బోధిస్తారో వారిని పట్టుకో, నీకు వాళ్ళు సరైన మార్గాన్ని బోధిస్తారు, సరైన దారిలో నడిపిస్తారు అని చెప్పి చెప్పడం జరిగింది.

భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ ఏం చెప్పారంటే

**శ్లో॥ మత్కర్మకృన్మత్పరమో మద్భక్త స్సంగవర్జితః ।**
**నిర్వైర స్సర్వభూతేషు య స్స మా మేతి పాండవః ॥ (భ.గీ.11-55)**

తా:- ఎవరైతే అన్ని కర్మలనూ నా కొరకే చేస్తారో, నా పైనే ఆధారపడతారో, మరియు నా పట్ల భక్తితో ఉంటారో, మమకారాసక్తులు లేకుండా ఉంటారో, సర్వ భూతముల పట్ల విరోధభావము లేకుండా ఉంటారో, అటువంటి భక్తులు తప్పకుండా నన్నే చేరుకుంటారు. అని కృష్ణుడు అర్జునుడితో చెప్పాడు.

ఎవడు నా కొరకే కర్మలు చేస్తాడో నా అంటే ఇక్కడ ఆత్మ అని తెలుసుకోవాలి. ఎందుకంటే? కృష్ణుడు అంటే విగ్రహం కాదు ఆత్మ. అందుచేత ఆత్మ కొరకే కర్మలు చెయ్యాలి. ఆత్మ సంబంధమైన కార్యాలనే చెయ్యాలి.

అంతే కాదు నన్నే అంటే ఆత్మను పొందదగినదిగా నమ్ముతారో నా యందే అంటే ఆత్మ యందే భక్తి కలిగి ఉంటారో సమస్త దృశ్య పదార్థాల పట్ల ఆసక్తిని వదిలి వేస్తారో!  సమస్త ప్రాణుల పట్ల ద్వేషము లేక ఉంటారో! అట్టివారు నన్ను పొందుతారు అని శ్రీకృష్ణ భగవానుడు చెప్పడం జరిగింది.

ఈ శ్లోకంలో శ్రీకృష్ణుల వారు ఆత్మ సేవలు చేయమన్నారు,

నేను దేహ సేవలైన హోమియోపతీ హాస్పిటల్ మూసేసాను, తర్వాత మేడం యొక్క ఉచిత ట్రైనింగ్ సెంటర్ మూసేసాను, ఇంకా ఏవో సేవా కార్యక్రమాలు చేసేవాళ్ళం. అన్నీ మూసేసి భీమవరం మూడు రోజులు ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరం పెట్టడం జరిగింది. అలాగే ఈ జ్ఞానాన్ని ఊరూరు తిరిగి అందించడం, ఇటువంటి కార్యక్రమాలకి మా వంతు ఆర్థిక సాయం

చేయడంలాంటివి చేస్తున్నాం.

ఎవడు నా కొరకై కర్మలు చేస్తాడో అంటే ఆత్మ సంబంధమైన సేవలే చెయ్యాలి. నన్నే అంటే ఆత్మను పొందదగినదిగా నమ్ముతాడో! అంటే ధనం పొందడం కాదు, బంధువులు పొందడం కాదు, పిల్లలను పొందడం కాదు, ఆత్మని పొందాలి. చాలామంది పిల్లలు పుడితే చాలు నా జన్మ ధన్య మైంది అనుకుంటారు. అవి కాదు కావలసింది, ఆత్మ యొక్క గొప్పతనం తెలుసు కోవాలి, ఇంక వేటికీ ప్రయారిటీ ఇవ్వకూడదు.

కానీ మానవులు ఏవేవో పొందాలని అనుకుంటారు. కానీ ఆత్మను పొందాలని ఎవ్వడు అనుకోడు. నా యందే భక్తి కలిగి వుంటాడు అంటే దేనిని ఇష్టపడడు ఆత్మనే ఇష్టపడతాడు అన్నారు.

వాడి భక్తి అంతా ఆత్మ మీదే! సామాన్యులకి విగ్రహం మీద భక్తి వుంటుంది. కానీ ధ్యానంలో వచ్చిన వారికి ఆత్మ మీద భక్తి వుంటుంది. వారు సమస్త దృశ్య పదార్థాల పట్ల ఆసక్తిని వదిలి వేస్తారు. దీన్నే “విషయ విరక్తి” అంటారు.

అంతేకాదు సమస్త ప్రాణుల పట్ల ద్వేషం లేకుండా వుండాలి. అంటే ప్రతి జీవిని ప్రేమించాలి, దేన్ని ద్వేషించకూడదు, దేన్ని చంపకూడదు, దేన్ని హింసించకూడదు, దేన్ని బాధించకూడదు, అదే పత్రి గారు చెప్పారు.

అట్టివాడు నన్ను అంటే ఆత్మను పొందుచున్నాడు. అంటే ఆత్మ సాక్షాత్కారం పొందుతున్నాడు. అంటే ఆత్మానుభవం పొందుతున్నాడు అని శ్రీకృష్ణ భగవానుడు చెప్పడం జరిగిందండి.

నచికేతుడు ఈ విధంగా యమధర్మరాజు చేత ఆత్మ తత్వ బోధను గ్రహించిన వాడై బ్రహ్మ స్వరూపాన్ని పొంది యమలోకం నుండి తిరుగు ప్రయాణం చేసి తన తండ్రిని చేరుకున్నాడు.

ఇది కఠోపనిషత్తులో నచికేతుని యొక్క వృత్తాంతం.




## తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే

a) Whatsapp group లో మీకు పంపబడుతున్న Youtube లింక్ మీద నొక్కినప్పుడు Tatavarthy Veera Raghava Rao ఛానెల్ open అవుతుంది. Open అవ్వగానే subscribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే www.tst.org.in/videos/ ఓపెన్ అయిన తరువాత I లో Tatavarthy Veera Raghava Rao పేరు మీద నొక్కండి. II & III లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ Open అవుతాయి. Open అవ్వగానే subcribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

a) ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

Zoom I.D. :2413823868, Password : RAO

b) పై కార్యక్రమము 6.30 to 7.30 a.m. వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

c) ఎవరైతే TVR & TRL Whatsapp గ్రూపులో వుంటారో వారికి Zoom Link & You Tube Links మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా save చేసుకోవాలి.

d) తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే www.tst.org.in Open చేసిన తర్వాత Join in Whatsapp group లింక్ మీద నొక్కండి.

## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

website address : www.tst.org.in

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు Google Maps Location తెలుసుకోవచ్చు.

b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు PDF రూపంలో కలవు. వాటిని ఉచితంగా Download చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

c) తటవర్తి దంపతుల సందేశాలు Concept వారీగా YouTube Play lists రూపంలో ఇవ్వడం జరిగింది.

d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ధ్యాన యజ్ఞంలో రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**



# Tatavarthy Raghavarao Sir
# Books in English

| | | |
|---|---|---|
| 1. | Life Science (Part-I) | Rs.120 |
| 2. | Why is Guiding Not Meditation ? | Rs.100 |
| 3. | Which is the right meditation ? | Rs.100 |
| 4. | Die before death! | Rs.120 |
| 5. | The Law of Karma | Rs.100 |
| 6. | What is Meditation? | Rs.80 |
| 7. | True Path | Rs.80 |
| 8. | Why soul-knowledge | Rs.70 |
| 9. | What comes after death ? | Rs.70 |
| 10. | How to improve Financial Status ? | Rs.60 |
| 11. | Wisdom is attained only through Meditation | Rs.60 |
| 12. | What is Intention? | Rs.50 |
| 13. | Why is this life? | Rs.50 |
| 14. | Vegetarian Food Is Human Food | Rs.50 |
| 15. | Meditation for the Development of Students | Rs.40 |
| 16. | Non violence and vegetarianism | Rs.40 |



# श्री तटवर्ती वीर राघवराव के हिन्दी किताब

1. आत्म शास्त्र ।........................................ Rs.200/-
2. ध्यान विद्या ।........................................ Rs.160/-
3. भगवद् गीता का सार ।........................................ Rs.160/-
4. सत्य मार्ग ।........................................ Rs.160/-
5. मरने से पहले मरना है।........................................ Rs.130/-
6. गाईडिंग ध्यान क्यों नहीं ?........................................ Rs.120/-
7. भगवान कौन है।........................................ Rs.120/-
8. कर्म सिद्धांत ।........................................ Rs.120/-
9. विज्ञान का अर्थ - निहितार्थ ।........................................ Rs.120/-
10. ब्रह्म ज्ञान ।........................................ Rs.100/-
11. यह जीवन क्यों है ?........................................ Rs.100/-
12. मेहर बाबा का संदेश ।........................................ Rs.100/-
13. कौन सा ध्यान सही है ?........................................ Rs.100/-
14. मरने के बाद, साथ में आने वाले विषयों ।........................................Rs.80/-
15. भगवत के दृश्यों का अर्थ ।........................................Rs.80/-
16. आत्म हंतक कौन होता है ।........................................Rs.70/-
17. स्त्री जन्मों में सीखने वाले विषयों, पुरुष जन्मों में सीखने वाले विषयों।. Rs.70/-
18. दुख निवारण का मार्ग........................................Rs.75/-
19. उत्तम पुरूष........................................Rs.60/-
20. आर्थिक स्थिति बढाना है तो ?........................................Rs.60/-
21. निर्वाण मार्ग........................................Rs.60/-
22. सत्य........................................Rs.50/-
23. क्या हम इस लोक के वासी हैं या परलोक के वासी हैं ? ......... Rs.50/-
24. गुरू को पहचानना कैसे ?........................................Rs.50/-
25. विद्यार्थियों के विकास के लिए ध्यान विद्या ........................................Rs.50/-
26. अलौकिक शक्तियाँ........................................Rs.50/-
27. शाकाहार ही मानव का आहार है!........................................Rs.50/-
28. ब्रह्मं क्या है ?........................................Rs.50/-
29. संकल्प अर्थात ?........................................Rs.40/-

**For Books Contact : TATAVARTHY VEERA RAGHAVARAO**
**BHIMAVARAM-534201. CELL: 9490171853, 9440309812**

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం -రూ.160/-
9) మరణించకముందే మరణించాలి - రూ.130/-
10) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
11) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
12) గీతాసందేశం - రూ.120/-
13) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం? - రూ.100/-
19) కోరికల వల్ల నష్టాలు - రూ.100/-
20) శంకరాచార్యుల వారి జ్ఞాన సందేశాలు- రూ.100
21) కఠోపనిషత్తు - రూ.90/-
22) ఉపమాన జ్ఞాన సందేశాలు-రూ.90/-
23) కర్మ సిద్ధాంతం - రూ.80/-
24) ధ్యానమంటే ? - రూ.80/-
25) త్రివిధాలు - రూ.80/-
26) ఉత్తమ పురుషుడు - రూ.80/-
27) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
28) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
29) జ్ఞాన జ్యోతి - రూ.70/-
30) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
31) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
32) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
33) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
34) బుద్ధుని సందేశాలు - రూ.70/-
35) భూతదయే దైవత్వం - రూ.70/-
36) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
37) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
38) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
39) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
40) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
41) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
42) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
43) అతీంద్రియ శక్తులు - రూ.60/-
44) ఆలోచించండి - రూ.60/-
45) నిర్వాణ మార్గం - రూ.60/-
46) ధ్యానులకు సూచనలు - రూ.60/-
47) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
48) సంకల్పమంటే? - రూ.50/-
49) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
50) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
51) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
52) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
53) బ్రహ్మం అంటే? -రూ.40/-
54) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
55) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
56) మహాత్ముల సందేశాలు - రూ.40/-
57) సత్యం - రూ.40/-
58) చక్రాలు - రూ.40/-
59) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
60) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
61) మౌన ధ్యానం - రూ.40/-
62) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
63) శాకాహారమే మానవాహారం - రూ.15/-
64) అహింస మరియు శాఖాహారం- రూ.15/-

పుస్తకముల కొరకు : తటవర్తి వీర రాఘవరావు, తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



**యమధర్మరాజు నచికేతుడుతో...**

- "లోకంలో శ్రేయస్సు, ప్రేయస్సు అనే రెండు మార్గాలు ఉన్నాయి, ప్రేయస్సు అనేది ప్రపంచానికి సంబంధించింది, శ్రేయస్సు అనేది ఆ సృష్టికర్త పర బ్రహ్మకు సంబంధించింది. అని చెప్తూ ప్రేయస్సు అంటే సృష్టింపబడిన దానికి సంబంధించినది, శ్రేయస్సు అంటే సృష్టి చేసిన వాడికి సంబంధించినది అని చెప్పాడు".
- "ఆ "బ్రహ్మం" హేతువాదానికి అందదు, ఎలాంటి కవులు చెప్పినా ఏం చెప్పినా అంత తేలికేం కాదు. ఆత్మ నిగూఢం అంటే చాలా రహస్యమైంది. చాలామంది ఆత్మ తత్వాన్ని గూర్చి వినడానికి నోచుకోరు, అంటే వారికి ఆ భగవంతుని గురించి, ఆ పరబ్రహ్మ గురించి తెలుసుకోనే అర్హత లేదు అని చెప్పాడు".
- " 'ఓ నచికేతా' నా వంటి వానిచే ఉపదేశింపబడిన ఈ ఆత్మ తత్వంలో సంశయం లేదు అని చెప్పాడు. ఎల్లప్పుడూ ధ్యానం చేసేటటువంటి ధీరుడు, శబ్ద, స్పర్శాది విషయాల నుండి ఇంద్రియాలను మరల్చి ఆ పరమాత్మను తెలుసుకోవాలనే తపన వున్నవాడు, శబ్ద స్పర్శాది సుఖాలు, భోగాలు, కోరికలు అన్నిటి నుంచి మనసును మరల్చేవాడు, ఆ విషయాల పట్ల విరక్తి కలిగి వుండే వారికి మాత్రమే సాధ్యమవుతుంది. అలాంటి వారికి వాటి మీద మమకారం ఉండదు. ఎంతసేపు తన మనసుని ఆత్మ వైపే ఉంచుతాడు"
- "నేను చెప్పబోయే ఆత్మ తత్వాన్ని విన్నటువంటి వాడు ఆచరిస్తే సూక్ష్మాతి సూక్ష్మమైన ఆత్మను పొంది ఆనందిస్తాడు".

రూ.90/-

\- బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు